ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
సోమవారం 06, అక్టోబర్ 2025 16 పేజీలు






# ఆధార్ సేవలకు కొత్త చార్జీలు

**ప్రతి కేంద్రంలో ఛార్జీల వివరాలు స్పష్టంగా ప్రదర్శించాలి**

**కలెక్టర్ జితేష్ వి పాటిల్**

16వ పేజీలో...



**పార్టీని నాశనం చేస్తున్న "మెచ్చా..రేగా" ల నియంతృత్వం**

**ప్రతీ నియోజకవర్గంలో తొత్తులతో క్షుద్ర రాజకీయాలు**

**అధిష్ఠానం పట్టించుకోకుంటే తీవ్ర పరిణామాలు**

**ప్రజాభిప్రాయం మేరకు స్థానిక ఎన్నికల్లో నిర్ణయాలు**

**తూర్పారబట్టిన మాజీ ఎంఎల్ఏ "తాటి"**


**అంతకుముందే పార్టీలో ప్రకంపనలు**

**కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు**

# పేట బీఆర్ఎస్‌లో అసమ్మతి జ్వాలలు

ప్రభాతవార్త, అశ్వారావుపేట : మాజీ ఎంఎల్ఏ తాటి వెంకటేశ్వర్లు మళ్ళీ తనదైన శైలిలో చెలరేగిపో యారు. ఆదివారం అశ్వారావుపేటలో ప్రెస్‌మీట్ పెట్టిమరీ.., రేగా కాంతారావు, మెచ్చా నాగేశ్వరరావు లది నియంతృత్వ పోకడలంటూ దుమ్మెత్తిపోశారు. వీళ్ళిద్దరూ కలిసి బిఆర్ఎస్ పార్టీని సర్వనాశనం చేస్తున్నారని చెరిగిపారేశారు. ఆయన ఆరోపణల పూర్తిపాఠం ఈవిధంగా ఉన్నది. "ఎన్ని కలు పూర్తయి ఏళ్ళు గడుస్తున్నా., ఓపక్క అధికార కాంగ్రెస్ మీద ప్రజల్లో ఏహ్యభావం ఏర్పడుతున్నా దీన్ని అవకాశంగా తీసుకుని బిఆర్ఎస్ పార్టీకి తిరిగి పూర్వ వైభవం తేవడం సంగతి అటుంచి..ఈ ఇద్దరి నిర్వా కం కారణంగా ఉన్న కాస్త పరపతి కూడా మంటకలిసి పోతున్నది. జిల్లా ఇంచార్జిగా రేగా కాంతారావు, పేట నియోజకవర్గ నాయకునిగా మెచ్చా నాగేశ్వరరావుల వ్యవహార శైలి పార్టీకి వెన్నుపోటు పొడి చేలా ఉన్నది. జిల్లా లోని ప్రతీ అసెంబ్లీ నియోజ కవర్గం లోనూ పార్టీ క్యాడ ర్ దూరమైపోతున్నది. అన్ని మండలాల్లోనూ ఇదే దుస్థితి.

ఓ పక్కన స్థానిక ఎన్నికలు మంచుకొస్తుంటే.,సమిష్టి విజయాలు సాధించాల్సి ఉండగా.,నిలువునా నిప్పు పెడుతున్నారు. ఈవిషయాలను పార్టీ ఓడిన నాటినుంచీ అధిష్ఠానం దృష్టికి తెస్తున్నా, లొసుగుల్ని ఎత్తి చూపుతున్నా ఎందుకనో పట్టించుకోవడం లేదు. అయినా తాను ఇప్పటికీ ఎప్పటికీ బిఆర్ఎస్ తోనే కలిసి నడుస్తా. పత్రికాముఖంగా తన బాధను ఈరోజు వెల్లడిస్తున్నా. ఇదే ఇబ్బందుల్లో పార్టీ శ్రేణులంతా ఉన్నాయి. వాళ్ళు బయటపడటం లేదు.,నేను మాత్రం ఈవిధంగా సమస్యను




2వ పేజీలో...




2 లో..

# స్థానిక లబ్ధి కోసమే బీజేపీ.. బొనాంజా

**సి.పి.ఐ నారాయణ**

**జి.ఎస్.టి.పేరుతో 15 లక్షల కోట్ల దోపిడి**

**డిజిటల్ మాయాజాలం పెరుగుతోంది-**

**ప్రజల్లో ప్రజాస్వామిక భావజాలం బలంగా ఉంది**

ప్రభాతవార్త, ఖమ్మం, అక్టోబర్ 5: దేశంలో రాబోయే రాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో ప్రజల లబ్ధికోసమే బీజేపీ ఎన్నికల బొనాంజా" ప్రకటనలు ఇస్తోందని సి.పి.ఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ కె. నారాయణ తీవ్ర విమర్శలు గుప్పించారు.ఖమ్మం సరిగమ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన సి.పి.ఐ రాష్ట్ర సమితి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా

# ఆయిల్‌ఫెడ్ అవినీతిపై విచారణ జరిపించాలి

**ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమం ఉధృతం**

**ఆఫ్‌టైప్ మొక్కల సంక్షోభానికి బాధ్యులెవరు**

**రాష్ట్ర సదస్సులో రైతు నేత జూలకంటి రంగారెడ్డి**



ప్రభాతవార్త/ఖమ్మం
తెలంగాణా ఆయిల్‌ఫెడ్‌లో విచ్చలవిడిగా పేట్రేగిపోతున్న అక్రమాలపై తక్షణం ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని

2 లో..



## పేట "బిఆర్ఎస్‌లో" అసమ్మతి జ్వాలలు

(మొదటి పేజీ తరువాయి..)

వెలుగులోకి తేకపోతే పార్టీకి నష్టం చేసినవాడినవుతాను. అందుకనే నిర్మొహ మాటంగాపై ఇద్దరు నాయకుల ఒంటెద్దుపోకడలను ఈ రూపంగా అధిష్ఠానం దృష్టికి తెస్తున్నా. సరి చేయాల్సిన బాధ్యత పూర్తిగా వారిదే. లేకపోతే మాత్రం ఇదే పార్టీకి విధేయుడిగానే కొనసాగుతూ., రానున్న లోకల్‌బాడీ లో ప్రజాభిప్రాయం మేరకు ప్రత్యేక "ప్యానల్" నడపడానికి కూడా వెనుకాడేది లేదు". ఇదీ తాటి వెంకటేశ్వర్లు మాట్లాడిన మాటలు.

### దీనికి ముందే "పేట" లో ప్రకంపనలు

తాటి తిరుగుబాటు వ్యవహారం అలా ఉంటే., ఈ పర్యవసానానికి ముందే అశ్వారావుపేట బిఆర్ఎస్‌లో పులిమీద పుట్రలా అంతర్గత మనస్పర్థలు చెలరేగి ఏకంగా పార్టీ కొప్పుకే నిప్పంటుకుంది. ఎంతో కాలంగా " పార్టీ మండలాధ్యక్ష పదవి ఎంపిక అంశంలో" లోపల్లోపల కాగుతున్న సెగ మొన్న దసరా పండుగనాడు వీధికెక్కింది. ఈ పదవిని మండలంలోని గ్రామీణ ప్రాంతానికి చెందిన ఓ లీడర్‌కి కట్టబెట్టాలని మెచ్చా ఉబలాటపడుతున్నట్లు, అది తమకు సమ్మతం కాదంటూ పట్టణానికి చెందిన మెజారిటీ క్యాడర్ వ్యతిరేకిస్తున్నట్లు చాలారోజులుగా ప్రచారం సాగుతున్నది. ఈ క్రమంలో మండల సమావేశాన్ని అదే దసరా రోజు వినాయకపురంలో పెట్టుకున్నారు. దీనికి సంబంధించిన సమస్త సన్నాహాలనూ పై పంక్తిలో ఉదహరించిన "మెజారిటీ క్యాడర్" చేపట్టింది. ఐతే చివరి నిముషంలో ఈ వేదికని వినాయకపురం నుంచి ఆసుపాక గ్రామానికి మార్చిపారేశారు. దీంతో అంతర్గత కుమ్ములాటలు కాస్తా పదిమందికీ తెలిసిపోయాయి. తాము ఎంతో శ్రమపడి సమావేశాన్ని ఏర్పాటుచేస్తే కనీస సమాచారం లేకుండా దీన్ని మరోచోటికి ఎలా మారుస్తారని, ఇందుకు నిరసనగా తాము బాయ్‌కాట్ చేస్తామని ఆ "మెజారిటీ క్యాడర్" సున్నితంగా హెచ్చరించినప్పటికీ, మెచ్చా నాగేశ్వరరావు యదావిధిగా ఆ సమావేశానికి హాజరయ్యారు. ఐతే కనీసం తమ మనోభావాల్ని గౌరవించలేదని, తమ నిరసన తెలిసీ సముదాయించలేదని, అందరినీ సమన్వయపరచే కనీస ప్రయత్నం చేయలేదని వారు మనస్తాపం చెందారు. పైగా "మీరు వస్తే రండి లేకపోతే పొండి" అంటూ ఓ కీలక నాయకుడు చాలా కించపరిచేలా మాట్లాడాడని కొందరు సీనియర్ బిఆర్ఎస్ నాయకులు ప్రభాతవార్త వద్ద వాపోయారు. ఈ తాజా కుమ్ములాటలతో పార్టీ భ్రష్ఠుపట్టిపోయే పరిస్థితులు ముంచుకొస్తు న్నాయి. పైగా ఈ పర్యవసానం మీద అధిష్ఠా నానికి ఫిర్యాదు చేయడానికి సిద్ధమయ్యారు. నియోజకవర్గ ఇంచార్జి మార్పుకోసం కూడా పట్టుబట్టే దాకా వ్యవహారం అదుపుతప్పింది. ఒపక్క తాటి దుమారం., మరో పక్క గోరుచుట్టుపై రోకలిపోటులా ఆధిపత్య పోరు. దరిమిలా కాంగ్రెస్ నెత్తిన పాలు పోసినవాళ్ళవుతున్నారు. ఈ మాట ఎందుకనాల్సి వస్తున్నదంటే., సహజంగానే అధికార పార్టీకి ఏదోరూపంలో ప్రజలనుంచి వ్యతిరేకతలుంటాయి. పైగా స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ దాదాపు మొదలైపోయింది. ఏ స్థానానికి ఏ అబ్యర్థి కాంగ్రెస్‌కి ధీటయినవారో, ఎక్కడ ఎలా గెలవాలో, వ్యతిరేకతని ఎలా అనుకూలంగా మలుచుకోవాలో., ఇలాంటి వ్యూహాల్లో మునిగితేలాల్సిన సమయంలో ఇలా వీళ్లల్లో వీళ్లే కొట్టుకుంటుంటే., అధికార కాంగ్రెస్ ఇంచక్కా సంబరాలే చేసుకుంటుంది మరి. రెట్టించిన ఉత్సాహంతో ఎంఎల్ఎ జారె ఆదినారాయణ నేతృత్వంలో అధికార పార్టీ మండలాల వారీగా అబ్యర్థుల ఎంపికల్లో మునిగి తేలుతున్నది. సీనియర్ నాయకులు జూపల్లి రమేష్ ఈరోజునే అమెరికానుంచి విదేశీ పర్యటన ముగించుకుని తిరిగి వస్తున్నారు.

## బక్కారెడ్డి అంత్యక్రియల్లో పాడే మోసిన ఎమ్మెల్యే పాడి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:** అనారోగ్యానికి గురై కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మాజీ జడ్పీటిసి సభ్యులు పడిదం బక్కారెడ్డి (78) శనివారం మృతి చెందగా అంత్యక్రియలు ఆయన స్వగ్రామం హుజురాబాద్ మండలం కందుగుల గ్రామంలో ఆదివారం జరిగాయి. ఈ సందర్భంగా హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి బక్కారెడ్డి పాడేమోసి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఆయన మృతదేహానికి ఆదివారం మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి. లక్ష్మి కాంతారావు, మాజీ ఎంపిపి వి. సరోజినీ దేవి, హుజురాబాద్ నియోజకవర్గం వి. ప్రణవ్ బాబు, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, మండల అధ్యక్షులు డాక్టర్ ఐలయ్య, నీటి సంఘం మాజీ అధ్యక్షులు చొల్లేటి కిషన్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు ఎడవెల్లి కొండల్ రెడ్డి, మాజీ జడ్పీటిసి సభ్యురాలు కంకణాల విజయ రెడ్డి, న్యాయవాది భగవాన్ రెడ్డి, ఇరుమల్ల సురేందర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, బెల్లి రాజయ్య, విజయేందర్ రెడ్డి, నూరుల్లా, ఉప్పు శ్రీనివాస్ పటేల్, వీరసేనా రెడ్డి, రాముల కుమార్, తూర్పాటి రాజు, పొరెడ్డి కిషన్ రెడ్డి, జనార్దన్ రెడ్డి లతో పాటు వివిధ పార్టీల నాయకులు, కుటుంబ సభ్యులు ఆయన మృతదేహం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులు అర్పించారు. భార్య ప్రభావతి రెడ్డి, ఆయన కుమారుల, కుమార్తెలతో ఆయనతో తమకు గల అనుబంధాన్ని పలువురు గుర్తు చేసుకున్నారు. అంతిమ యాత్ర గ్రామ వీధుల గుండా వెళ్తున్నప్పుడు గ్రామ ప్రజలు ఆయనకు కన్నీటి వీడ్కోలు పలికారు.

## దావత్ ఇద్దామా... వద్దా..!?

**- కోడ్ అమలులోకి వచ్చినా డైలమాలోనే ఆశావహులు**

**- రిజర్వేషన్ కలిసొచ్చినా పార్టీపట్ల సందేహాలు..!**


**రఘునాథపల్లి, అక్టోబరు 5 ప్రభాతవార్త :** ఏమే.. ఎల్లన్న ఎట్లన్న రిజర్వేషన్ నీదిక్కే అచ్చే..... ఇంకేమున్నదే గెల్సుడుకూడా నువ్వే గెలుస్తవ్.... సప్పుడుకకా మనోళ్లందరికీ దావతిచ్చెయ్యే.. అని దగ్గరోళ్లు అడుగుతుంటే ఆశావహులు మాత్రం ఎటూ చెప్పలే కపోతున్నారు.. ఇప్పటికే రిజర్వేషన్లు ఖరారైనా, ఎన్నికలకోడ్ అమలులోకి వచ్చినా.. ఇంకా డైలామాలోనే ఉన్నారు. ఈనెల 8న హైకోర్టు ఇచ్చేతీర్పు ఎట్లుంటదో, ఈ ఎన్నికలు కొనసాగుతాయా.. లేక వాయిదా వేస్తారా..? అన్న కోణంలో ఆశావహులు ఆలోచిస్తున్నారు. రిజర్వేషన్ కలిసొచ్చినా.. పార్టీ తననే నిలబెడుతుందా.. లేక ఇంకొకరికి సీటిస్తుందా..? అన్న సందేహంతో ఉన్నవాళ్లూ దావత్‌లకు ఇంకా పచ్చజెండా ఊపడం లేదు. సర్పంచ్ ఎంపీటీసో.. ఏదైతేమున్నది.. ముందైతే అందరినీ తనవైపు తిప్పుకుందాం.. అనుకునే ఆశావహులు మాత్రమే దావత్‌ల ఏర్పాట్లు చేసుకుంటున్నారు. 8న ఏం తేలుతుందో!రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేష న్లు ఖరారు చేసింది. షెడ్యూల్ కూడా ప్రకటించింది. ఎన్నికల నోటిఫికేషన్ను మాత్రం ఈనెల 9న ఇవ్వనున్నట్లు పేర్కొంది. ఇందుకు బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అంశం హైకోర్టులో పెండింగ్లో ఉండటం, దీనిపై ఈనెల 8న తీర్పు వెలువడనుండమే కారణం. తీర్పు ఎలాఉంటుందో.. ఏం వస్తుందో.. తెలియదు. బీసీ రిజర్వేషన్లకు తామంతా మద్దతిస్తున్నామని చెబుతున్న ప్రతిపక్షాలు రాజ్యాంగ విరుద్ధంగా రిజర్వేషన్ల ప్రక్రియ తేలకుండా ఎలా ఎన్నికలకు వెళ్తారు...? లాంటి ప్రశ్నలూ వేస్తున్నాయి. అవికూడా ఆశావహులను గందరగోళంలో పెడుతున్నాయి. ఇవిఅడగడమా... ఆగుదమా...!?హైకోర్టు తీర్పు వచ్చే దాకా ఆగడమా.. లేక ఇప్పటి నుంచే తమ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయాలంటూ పార్టీలను అడగడ మా.. అనే అంశాన్నీ ఆశావహులు తేల్చుకోలేక పోతున్నారు. రిజర్వేషన్ అనుకూలంగా వచ్చిన చోట ఇప్పటికే ఈసారి తమకే ఛాన్స్ అంటూ చాలామంది ప్రచారం చేసుకుంటున్నారు. తమ బలగం పెంచుకునేందుకు, అన్నివర్గాల మద్దతు దక్కించుకు నేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఇందులో భాగంగానే రఘూనాథపల్లి మండలంలో చాలాచోట్ల దావత్లకూ ప్లాన్ చేసి పెట్టుకున్నారు. కానీ.. ఎక్కడో ఒకచోట కోర్టు తీర్పు ఎలావస్తుందో.. ఇదే రిజర్వేషన్ ఉంటుందో, ఉండదో.. లేక ఎన్నికలే వాయిదా పడతాయేమో.. అన్న అనుమానాలు ఆశావహులను ఇబ్బంది పెడుతున్నాయి.దావత్ ఐతే ఇచ్చేద్దాం...జెడ్పీటీసీ, సర్పంచ్, ఎంపీటీసీ స్థానాల కోసం పోటీ పడాలనుకునే ఆశావహులకు రిజర్వేషన్ల ఖరారు నుంచే తమ మద్దతుదారుల ఒత్తిడి పెరుగుతోంది. అన్నా.. ఈసారి ఊళ్ల మనమే చూసుకోవాల్నె.. అంటూ మద్దతు దారులు వెంటపడుతున్న దాఖలాలు కనిపిస్తున్నాయి. ఇలాంటి సందర్భాల్లో రాక రాక.. ఎన్నికల రిజర్వేషన్ ప్రకటన అచ్చే.. ఇగ ఊళ్ల ఆగుతరా.. పెద్దరికానికన్నా దావతియ్యవడతది అంటూ చాలామంది నేతలు, నాయకులు, ఆశావహులు దావత్‌కు సిద్ధమవుతున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు కార్యకర్తలు సైనికుని వలే పని చేయాలి

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం**

**వేములవాడ, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు కార్యకర్తలు సైనికుని వలే పని చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వేములవాడలో ఎస్ఆర్ఆర్ గ్రాండ్‌లో వేములవాడ అర్బన్, రూరల్ మండలాల స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, పలు సూచనలను దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి బడుగు, బలహీన వర్గాలకు ఎన్నికల్లో పెద్దపీట వేసేలా బిసి రిజర్వేషన్లు కల్పించారని, తద్వారా అనేక మంది బలహీన వర్గాలకు చెందిన వారికి అవకాశాలు వస్తున్నాయన్నారు. రాష్ట్రంలో గల 30 సంవత్సరాలుగా ఎస్సీ, ఎస్టీలు ఎదురు చూసిన వర్గీకరణ అమలు చేశారని తెలిపారు. కష్టపడ్డ ప్రతి ఒక్కరికి తప్పకుండా న్యాయం చేస్తామని అన్నారు. కార్యకర్తలు నాయకులు చెప్పే సూచనలు, సలహాలు స్వీకరిస్తూ ముందుకు పోతామన్నారు. ఈ ఎన్నికల్లో అవకాశం రాని వారు ప్రస్తుతం అవకాశం వచ్చిన అభ్యర్థుల గెలుపునకు దోహదం చేయాలన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న రాద్ధాంతం, వారు దిగజారి మాట్లాడే మాటలు పట్టించుకోకుండా ముందుకు పోవాలన్నారు. పార్టీ కోసం కష్ట పడి పని చేసిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని తెలిపారు.



## జిల్లాకమిటీకి దరఖాస్తు సమర్పించిన కాంగ్రెస్‌నాయకులు

**జనగామ టౌన్, అక్టోబరు 5 ప్రభాతవార్త :** జనగామ మండలంలోని పెంబర్తి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వివిధ స్థానాల్లో పోటీ కోసం జిల్లా కమిటీకి దరఖాస్తులు సమర్పించారు. వారు ఆదేశిస్తే స్థానిక ఎన్నికల్లో పోటీ చేసి అభివృద్ధికి పట్టం కడతామని, గెలుపే లక్ష్యంగా పోటీ చేసి కార్యకర్తల మద్దతు, ప్రజల దీవెనలతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. పెంబర్తి గ్రామ ఎంపీటీసీ స్థానానికి దరఖాస్తులు సమర్పించిన వారిలో జిల్లా నాయకులు గోదల వంశీధర్ రెడ్డి, వారి సతీమణి రమాదేవి, అలాగే రేపాల కోటేశ్వర రావు సతీమణి భార్గవి, సంకటి యాదగిరి జనగామ జడ్పీటీసీ స్థానానికి పోటీకి అవకాశం ఇవ్వాలని జిల్లా కమిటీకి దరఖాస్తులు సమర్పించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బంద్రు సిద్దులు, జిల్లా ప్రధాన కార్యదర్శి గొలుసుల దుర్గేష్, అంబాల పెద్ద సంపత్, చిన్న సంపత్, బండ ప్రభాకర్, ఆత్మకూరి స్వామి, సంకటి రామ్ చంద్రం, బస్వరాజు మల్లేష్, దొమ్మాట నరేష్, డి.రామ్, కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**తరిగొప్పుల, అక్టోబరు 5 ప్రభాతవార్త :** తరిగొప్పుల మండలం లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలుర పాఠశాలలో 2003-04 పదవ తరగతికి చెందిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు 22 సంవత్సరాల తర్వాత కలుసుకొని క్రితం చదువుకున్న స్మృతులను నెమరు వేసుకున్నారు. ఆనాటి గురువులను సాధారంగా వేదికపైకి ఆహ్వానించి పూజించారు. అనంతరం ఉపాధ్యాయులను పూలదండలతో, శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను ఒకరికొకరు అందజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, శ్రీనివాస్, వెంకయ్య, అఫ్జల్, గ్రేస్ అమ్మ, సబితా, మమత, అరుణ శ్రీ, వినోలియా, కల్పన, ఆంజనేయ చారి, బిక్షపతి, వేణుగోపాల్, సత్యనారాయణ, పూర్వ విద్యార్థులు సంపత్, రాజు, ప్రశాంత్, మహేందర్, తిరుపతి, సతీష్, కుమార్, రమేష్, వేణు, కార్తీక్, రాజు, రవి, శ్రీనివాస్, మధుకర్, ప్రశాంత్, భవాని, మమత, స్వాతి, స్వప్న, రమ్య, అనిత, సునిత,రమా, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో ఈతకు దిగి యువకుని మృతి

.మధిర అక్టోబర్ 5 ప్రభాతవార్త



స్నేహితులతో కలిసి ఆనందంగా గడిపేందుకు మధిరకు వచ్చి ఈత కోసం చెరువులో దిగి యువకుడు మృత్యువాత పడిన సంఘటన ఆదివారం జరిగింది. మధిర మండల శివారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరిహద్దు గ్రామం తునికిపాడు కు చెందిన విలారపు వంశి (19)అనే యువకుడు తన స్నేహితులతో కలిసి మధిర పట్టణానికి వచ్చాడు. మధిర పెద్ద చెరువు వద్దకు వచ్చిన వీరు చెరువులో ఈత కొట్టేందుకని నీటిలో దిగారు. మృతునితో పాటు దిగిన మరో ముగ్గురు యువకులు గట్టుకు చేరుకోగా మృతుడు నీటిలో మునిగి పోయినట్లు గుర్తించారు. వెంటనే ఇతన్ని స్థానికుల సహాయంతో గట్టుకు తీసుకువచ్చి ప్రథమ చికిత్స అందించే ప్రయత్నం చేసినప్పటికీ యువకుడు మృతి చెందినట్లు గుర్తించారు. సమాచారం తెలుసుకున్న పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి మృతదేహాన్ని మధిర ప్రభుత్వ సివిల్ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ సిఐ దోమల రమేష్ తెలిపారు.

## అక్రమ ఇసుక రవాణా దారులపై కేసు నమోదు.

కల్లూరు, అక్టోబర్ 05, ప్రభాతవార్త



కల్లూరు లోని అక్రమఇసుక రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై హరిత తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం.. సమాచారం మేరకు ఆదివారం ఉదయం ఆంధ్రప్రదేశ్ నుండి ఎటువంటి అనుమతి లేకుండా ఇసుకలోడుతో వచ్చిన లారీని సీజ్ చేసి డ్రైవర్ కొప్పుల దేవరాజు, పెనుబల్లిమండలం కుప్పనగుంట్ల గ్రామం, లారీ ఓనర్ జయేందర్ రెడ్డి మిర్యాలగూడెం మండలం సూర్యపేట జిల్లా తను అదుపులోని తీసుకొని విచారించగా ఆంధ్రాకి సరిహద్దులో ఉన్న తెలంగాణలోని కల్లూరులో అమ్మితే అధిక ధర వస్తుందని చెప్పడంతో ఇక్కడకు ఇసుకను తీసుకువచ్చినట్లు డ్రైవర్ చెప్పడంతో అతనిపై , ఓనర్ పై కేసు నమోదు చేసి ఇసుకను సీజ్ చేసినట్లు తెలిపారు. లారీని సీజ్ చేసి డ్రైవర్ మహమ్మద్ మున్నా పై, ముజ ఫర్పూర్ బీహార్ రాష్ట్రం క్లీనర్ పై ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన జయేందర్ రెడ్డి లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అక్రమ రవాణాకు పాల్పడితే ఎలాంటి వారినైనా వదిలేది లేదని పేర్కొన్నారు.

## చేపలవేటకు వెళ్లి యువకుడు మృతి

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 05 :

మండలంలోని పేరంటాల చెరువులో చేపల వేటకువెళ్లి ఓ యువకుడు మృతిచెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మణుగూరు మండలం పగిడేరు గ్రామానికి చెందిన బి.చరణ్(30) అనే యువకుడు శనివారం రాత్రి సాంబాయిగూడెం వద్దగల పేరంటాల చెరువులో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతిచెందాడు. మృతుని భార్య ఫిర్యాదుమేరకు ఆదివారం కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మణుగూరు సీఐ పాటి నాగబాబు తెలిపారు.

## విజేందర్ మరణం సిపిఐ కి తీరని లోటు

భూపాలపల్లి, అక్టోబర్ 05, ప్రభాతవార్త

ఇటీవలే గుండెపోటుతో అకాల మరణం చెందిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మదిగాని విజయేందర్ అకాల మరణం సిపిఐ పార్టీ కి తీరని లోటని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ కొనియాడారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూరు నగర్ వెయ్యి క్వార్టర్స్ లో మధు గాని విజేందర్ కుటుంబాన్ని సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పరామర్శించారు. ముందుగా విజేందర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విజేందర్ అకాల మరణం పార్టీకి తీరని లోటని, గణపురం మండల కార్యదర్శిగా జిల్లా సమితి సభ్యునిగా సింగరేణి కార్మిక నాయకునిగా పార్టీకి అనేక సేవలందించిన విజేందర్ మరణం తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన పోరాడే నాయకుడు విజేందర్ అకాల మరణం బాధాకరం అని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట నాయకులు ఎల్ శంకర్, నూకల చంద్రమోళి తాళ్ల పోషం, నేరెళ్ల జోసఫ్, గణగల జోగేష్, ఎండి జాఫర్,పల్లె కృష్ణ , యాకుబ్ పాషా, ఎండి సాబీర్, గోనెల తిరుపతి, తదితరులు ఉన్నారు.

## పిడుగుపాటుతో దుక్కిటెద్దు మృతి..

మహాముత్తారం, అక్టోబర్ 5, ప్రభాతవార్త

మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామంలో ఆదివారం ఉరుముల మెరుపులతో కురిసిన భారీ వర్షానికి బోర్లగూడెం గ్రామానికి చెందిన జంగపెల్లి వెంకట రాజయ్యకు చెందిన దుక్కి టెద్దు మేతకోసం వెళ్లగా పిడుగు పడి మృతి చెందింది. ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఓటు వాగుపై బ్రిడ్జి నిర్మించాలని మల్లవరం రైతుల నిరసన





తల్లాడ, అక్టోబర్ 05, ప్రభాతవార్త

మండల పరిధిలోని మల్లవరంకు చెందిన రైతులు తమ పొలాలకు వెళ్ళే ఓటు వాగుపై బ్రిడ్జి నిర్మించాలని, లేని పక్షంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు వేయమని ఆదివారం వాగు వద్ద నిరసన చేపట్టారు. ఎన్నో ఏళ్ళుగా తమ పొలాలకు వెళ్ళాలంటే పడరాని పాట్లు పడుతున్నామని, ఎన్నికల ముందు నాయకులు హామీలు ఇస్తున్నా కార్యరూపం దాల్చడం లేదని గతంలో మంత్రులకు, అధికారులకు కూడా వాగుపై బ్రిడ్జి నిర్మించాలని వినతి పత్రాలు అందించినా ప్రయోజనం లేకుండా పోయిందని వాపోయారు. ఇటీవల జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ వాగు ప్రదేశాన్ని పరిశీలించారని గుర్తు చేశారు. అయితే వాగు నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు ప్రతిపాదనలు పంపడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఇప్పటికైనా వాగుపై బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి తమకు ఇబ్బందులకు కలగకుండా చూడాలని రైతులు విజ్ఞప్తి చేశారు.

## కుర్నవల్లిలో పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



తల్లాడ, అక్టోబర్ 05, ప్రభాతవార్త

మండల పరిధిలోని కుర్నవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1983-84 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థినీ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 41 ఏళ్ళ తరువాత కలుసుకున్న ఆరు పదుల వయస్సులో ఉన్న వారు ఆశ్చర్యానికి లోనవుతూ ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకుంటూ గత స్మృతులు స్మరించుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా అలనాటి గురువులు యన్నం శ్రీనివాసరెడ్డితో పాటు పలువురు గురువులను సన్మానించారు.

## నేరాలు-దారుణాలు

## పత్తి చేలో పాము కాటుతో కూలీ రైతు దుర్మరణం

ముదిగొండ, ప్రభాతవార్త అక్టోబర్ 5 :



పమ్మి గ్రామానికి చెందిన మహిళా కూలీ రైతు జలాది రాధ (35) పాము కాటుకు బలై మృతిచెందిన ఘటన ఆదివారం ఉదయం చోటుచేసుకుంది.సమాచారం ప్రకారం !! ఉదయం సుమారు 7 గంటల సమయంలో రాధ పత్తి చేలో పత్తి వేరు పనులు చేస్తుండగా రక్తపింజర పాము కాటు వేసింది. వెంటనే ఆమె సహచర కూలీలు గమనించి, అపస్మారక స్థితిలో ఉన్న రాధను హుటాహుటిన నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే మార్గమధ్యంలోనే ఆమె ప్రాణాలు కోల్పోయింది.మరణించిన రాధకు ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. గ్రామంలో ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది.

## పంచాయితీ ఎన్నికల్లో ఒంటిరిగానే పోటి

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి కేతినేని హరీష్



తల్లాడ, అక్టోబర్ 05, ప్రభాతవార్త

గ్రామపంచాయితీ ఎన్నికల్లో ఏపార్టీతో పొత్తు లేకుండా స్వతంత్రంగానే పోటీ చేయాలని నిర్ణయించినట్లు టిడిపి రాష్ట్ర కార్యదర్శి కేతినేని హరీష్ తెలిపారు. ఆదివారం రాత్రి కేతినేని థియేటర్ ఆవరణలో మండల టిడిపి అధ్యక్షుడు సరికొండ శ్రీనివాసరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ పార్టీతో పొత్తు లేకుండా టిడిపి నుండి బరిలో నిలిచి సత్తా చాటాలని కోరారు. ఈ మేరకు పార్టీ నుండే బరిలో నిలవాలని తీర్మానం కూడా చేశారు. ఈ కార్యక్రమంలో దూపాటి భద్రరాజు, దుగ్గినేని వెంకటేశ్వర్లు, నున్నా రామారావు, గొడ్ల వెంకటరత్నం, మొక్కా కృష్ణార్జున్, నారపోగు ప్రసాద్, నాసగోని సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ మేజర్ పంచాయితీ సర్పంచ్ బరిలో వ్యాపారి భాషా..?

తల్లాడ, అక్టోబర్ 05, ప్రభాతవార్త

తల్లాడ మేజర్ పంచాయితీకి సర్పంచ్ అభ్యర్దిగా ప్రముఖ వ్యాపారి షేక్ భాషా బరిలో నిలిచేందుకు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. సాధారణ కుటుంబం నుండి పారిశ్రామిక వేత్తగా, మద్యం వ్యాపారిగా గుర్తింపు పొందిన భాషా ఉన్నట్టుండి తల్లాడ పంచాయితీ బీసీకు కేటాయించడంతో ఆయన దృష్టి రాజకీయాల వైపు మళ్ళించి, ప్రత్యర్థులకు అంచనాలను తలకిందులు చేస్తూ వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారనే ప్రచారం జరుగుతోంది. మైనార్టి వర్గానికి చెందిన భాష వివాద రహితుడిగా, అందరితఓ సమన్వయంగా ఉంటూ సేవాభావం కలిగిన వ్యక్తిగా గుర్తింపు పొందడంతో పాటు ఆయన ఎక్కువ కమ్మ, రెడ్డి సామాజిక వర్గాలతోనే కలసి వ్యాపారాలు చేస్తుంటారు. నాలుగున్నర దశాబ్దాల క్రితం సాధారణ కుటుంబంతో తల్లాడకు వలస వచ్చి చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ తల్లో నాలుకలా ఉన్న భాషా ఒక్కసారే రాజకీయాల వైపు రావటం చర్చనీయాంశంగా మారింది. ఆర్థిక, అంగబలం, వివిధ రాజకీయ ప్రముఖులతో సత్సంబంధాలు కలిగి శత్రు పక్షం





లేకుండా వ్యాపారంలో రాటు తేలిన భాషా ఇటీవల ప్రభుత్వం గ్రామపంచాయితీలకు, ఎంపిటిసిలకు రిజర్వేషన్లు కల్పించిన నాటి నుండి వ్యూహాత్మకంగా అడుగులు ముందుకు వేస్తున్నారు. తల్లాడ మేజర్ పంచాయితీలో వార్డు సభ్యుడిగా గెలవాలంటేనే లక్షల్లో ఖర్చు చేయాల్సి ఉండగా, పంచాయితీ గెలవాలంటే ఎంత డబ్బు అవసరముంటుందో విశ్లేషించుకోవచ్చు. తల్లాడ మేజర్ పంచాయితీ 1952లో ఆవిర్భవించగా, మొన్నటి వరకు పదముగ్గురు సర్పంచ్‌లు పనిచేయగా, అందులో ఆరుగురు రెడ్డి సామాజిక వర్గం వారు, ఇద్దరు కమ్మ, ఇద్దరు ఆర్యవైశ్యులు, ఒకరు కరణం, గౌడ, మాదిగ సామాజిక వర్గంవారు సర్పంచ్‌గా పనిచేయగా మైనార్టిలు ఇంత వరకు నామినేషన్ కూడా వేయలేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

భాషా ఇటీవల స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్‌ను స్థానిక నాయకులతో వెళ్ళి తల్లాడ సర్పంచ్‌గా అవకాశమివ్వాలని కోరినట్లు తెలిసింది. ఆయనకు గతంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కూడా సత్సంబంధాలు కలిగి ఉన్నారనే ప్రచారం జరుగుతోంది.

గత పది రోజుల నుండి భాషా తల్లాడ పంచాయితీపై పట్టు సాధించాలంటే ఏ విధంగా ముందుకెళ్ళాలో నాయకులతో చర్చిస్తున్నట్లు తెలిసింది. మద్యం వ్యాపారంలో దిట్టఅయిన భాష ఇదే రిజర్వేషన్‌లో కొనసాగితే నామినేషన్ రోజే తమ సత్తా చాటి ప్రత్యర్థులకు సవాలు విసిరేందుకు సిద్ధమవు తున్నట్లు తెలిసింది.

భాషా సోదరులు కూడా భాషాకు తెలియకుండానే ఎన్నికల్లో సత్తా చాటడం కోసం వారు కూడా తమ వ్యాపార వర్గాలతో సమాలోచనలు జరుపుతున్నట్లు తెలిసింది. తల్లాడ మేజర్ పంచాయితీలో కాంగ్రెస్‌కు పటిష్ఠమైన ఓటు బ్యాంక్ కూడా ఉంది. ఏది ఏమైనా తల్లాడ బిసి అభ్యర్థిగా భాషా బరిలో ఉన్నట్లైతే ప్రత్యర్థులకు సవాల్‌గా మారుతుందనడంలో ఏ మాత్రం సందేహం లేదు.

# ఆలోచించారు ఆచరణలో పెట్టారు

## - ప్రధాన రహదారిపై గుంతలను పూడ్చారు..

## ఆదర్శంగా నిలిచారు..

## - యువకులను ప్రశంసించిన గ్రామస్తులు





**బూర్గంపహాడ్, అక్టోబర్ 6, ప్రభాతవార్త:**
దసరా పండగ సందర్భంగా సొంత గ్రామాని కి వచ్చిన యువకులు గ్రామంలోని ప్రధాన రహదారులు గుంతల మయంగా కనపడడంతో వాటిని పూడ్చాలని ఆలోచించారు ఆచరణలో పెట్టారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోరంపల్లి బంజర గ్రామానికి చెందిన యువకులు బెంగళూరు, హైదరాబాద్ ,చెన్నై నగరాలలో ఉద్యోగం చేస్తూ కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. దసరా పండుగ సందర్భంగా ఇంటికి వచ్చిన వారు స్నేహితులతో కలిసి సరదాగా గడిపారు గ్రామంలోని ప్రధాన రహదారి గుంతలమయంగా మారి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని తెలుసుకొని వారే స్వంతంగా ఖర్చు పెట్టుకుని స్వయంగా ఆదివారం వెడ్ మిక్స్ ట్రాక్టర్ ద్వారా తరలించి మొరంపల్లి బంజర ప్రధాన రహదారి నుంచి బూర్గంపహాడ్ వరకు ప్రధాన రహదారిపై ఉన్న గుంతలను పూడ్చారు. ఈ యువకులు చేసిన మంచి పనిని గ్రామస్తులందరూ అభినందించారు . అధికారులు రాజకీయ నాయకులు చేయలేని పనిని వారు చేసి చూపించడంతో అందరి కి ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మూల నరేందర్ రెడ్డి, కామిరెడ్డి కార్తీక్ రెడ్డి, బొబ్బల శ్రీనివాస్ రెడ్డి, గుంటకల్లు వివేక్, అరిపినేని సాయి నరేంద్ర, మేడం వెంకట్రామిరెడ్డి గుజ్జు రాజమహేందర్ రెడ్డి ,కామిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ద్వారంపూడి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# భద్రాద్రిలో సేవా స్ఫూర్తికి కొత్త అర్థం

## - డాక్టర్ దంపతుల దాతృత్వం

## - అభయాంజనేయ ఆలయానికి విలువైన విరాళం

**భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :**



ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రాచలం బ్రిడ్జి సెంటర్‌లోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం సౌందర్యాన్ని మరింత వెలుగులు నింపుతూ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్, ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డా. జీవివి సుదర్శన్ రావు ముందడుగు వేశారు. ఆయన స్వయంగా ఆలయ ప్రహరీ గోడ, ముఖద్వారం, అలాగే పూజా సామాగ్రి దుకాణాన్ని నిర్మించి, తన సతీమణి ప్రముఖ గైనకాలజిస్ట్ డా. జయభారతి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం భక్తి పూర్వకంగా ప్రారంభించారు. ఈ సందర్భంలో ఆలయ ఈఓ ఎన్. శేషయ్య ద్వారా ఈ నిర్మాణాలను అభయాంజనేయ స్వామి వారికి సమర్పించారు. కార్యక్రమంలో కంచర్ల గోపన్న సేవా సమితి ఫౌండర్ ఛైర్మన్ దగ్గుపాటి విజయగోపాల్, ఆలయ అర్చకులు శేషబట్టార్ రవికిరణాచార్యులు, భమిడిపాటి ప్రసాద శాస్త్రి ఆలయ సిబ్బంది ధరణీ, ప్రగడ విజయలక్ష్మి శ్రీనివాసు, చలపతి తదితరులు పాల్గొన్నారు. భక్తులందరూ డాక్టర్ దంపతుల సేవా దృక్పథాన్ని ప్రశంసిస్తూ, "దైవ సేవే మానవ సేవ" అని అభినందించారు.



# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పీ చైర్మన్ ఆదివాసీలకే ఇవ్వాలి

**భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త:**



భద్రాచలం పట్నంలో ఈరోజు ముఖ్య కార్యకర్తల సమావేశం గౌరీ నాగేశ్వరరావు అధ్యక్షులు అధ్యక్షులు జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెంగితిబిళీ జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ 5 వ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనేతర రిజర్వేషన్ అమలు చేయొద్దని, 5వ షెడ్యూల్ ప్రాంతంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలు కూడా గిరిజనులకి రిజర్వేషన్ కేటాయించాలని, ఏజెన్సీ బయట ఉన్న ప్రాంతంలో మిగిలిన క్యాటగిరీలకు కేటాయించుకోవాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (గితిబిళీ) జిల్లా కార్యదర్శి ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన గిరిజనేతర రిజర్వేషన్ లో 5 వ షెడ్యూల్ ప్రాంతం లో మినహాయించాలని, షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనేతరులకు అవకాశం ఇచ్చే రోటేషన్ పద్ధతిని ఆపాలని ఆయన అన్నారు. మిగిలిన జిల్లాల కంటే అధిక గిరిజన జనాభా కలిగిన జిల్లాలో జిల్లా పరిషత్ స్థానాలకు శీగి రిజర్వేషన్ ఉండేలా చూడాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆలోచించాలని డిమాండ్ చేస్తున్నాం. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ హక్కుల పరిరక్షణ, చట్టాల పరిరక్షణ చేయాలనీ కోరుతున్నాం ఉన్నారు. ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన జిల్లా పరిషత్ రిజర్వేషన్ లో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది గుర్తు చేశారు. ఆదివాసీలు అధికంగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్, కుంరం భీం, మహబూబాబాద్ జిల్లాలో జనరల్ స్థానాలుగా ప్రకటించడం, పూర్తి స్థాయిలో ఏజెన్సీ మరియు ఆదివాసీలు ఉన్న మండలాలలో జడ్పిటిసి ఎంపిటిసి స్థానాలను జనరల్ మరియు ఇతర వారికి రిజర్వ్ చేస్తూ ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించడం వల్ల భారత రాజ్యాంగం 5 వ షెడ్యూల్ హక్కులకు భిన్నంగా, పిసా చట్టాలను నిరుగార్చేలా ఇవి ఉన్నాయి ఆయన సూటిగా ప్రశ్నించారు. కావున 5 వ షెడ్యూల్ ప్రాంతం జిల్లాల్లో జడ్పి చైర్మన్, అలాగే జడ్పీటీసీ స్థానాలను శీగి రిజర్వేషన్ ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఉత్తర్వులు సరి చేయాలనీ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నాం. 5 వ షెడ్యూల్ హక్కులను హరించేలా ప్రభుత్వ విధానము అక్కడ నివసిస్తున్న స్థానిక ఆదివాసీ ప్రజల అవకాశాలను దూరం చేసేలా ఉన్న ఈ నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్నవారు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు మడివి రమేష్,సోయం జోగారావు,పాయం నరసింహారావు, కుంజా శ్రీను, సతీష్, సోడెం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

# భద్రాచలంలో మూడవ లైన్స్ క్లబ్ ఏర్పాటు

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త:** లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం శ్రీ రామ నూతన క్లబ్ ఆదివారం నాడు ఆవిర్భవించింది. ఆదివారం నాడు తెలంగాణ టూరిజం హోటల్ లో లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన సభ్యులు భద్రాచలం ప్రాంతంలో లైనిజం పెంచి తద్వారా ప్రజలకు సేవ చేసేందుకు మరో క్లబ్ ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకతను గురించి చర్చించి నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ భద్రాచలం శ్రీరామ అధ్యక్షులుగా చల్లగుండ్ల నాగేశ్వరరావు కార్యదర్శిగా భూక్య రంజిత్ కోశాధికారిగా జి భరత్ లను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. నూతన లైన్స్ క్లబ్ ప్రమాణ స్వీకారం అక్టోబర్ 11వ తేదీన గవర్నర్ సమక్షంలో ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం శ్రీ రామ అధ్యక్ష కార్యదర్శులను కోశాధికారిని ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్ కురిచేటి శ్రీనివాసరావు, కార్యదర్శి సిద్ధారెడ్డి, మాజీ అధ్యక్షులు చావా లక్ష్మీ నారాయణ, హరిచంద్ర నాయక్, సోమశేఖర్, బాల నర్సారెడ్డి, గాదె మాధవరెడ్డి, బి వెంకటరెడ్డి, తో పాటు లైన్స్ సభ్యులు బిల్లి పెల్లి రంగారెడ్డి, కంభంపాటి సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పరకాల వీధుల్లో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

*పరకాల అక్టోబర్ 5 (ప్రభాత వార్త)*



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శత వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పరకాలలో భారీ ర్యాలీ జరిగింది. శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల ప్రాంగణం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో దాదాపు 300 మంది సంఘ్ సభ్యులు పాల్గొన్నారు. పురపాలక పరిధిలోని ప్రధాన వీధుల గుండా క్రమశిక్షణతో ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పరకాల ఖండ సంఘచాలక్, కార్యవాహలు సాదు సర్వేశం,కొడకండ్ల శ్రీకాంత్ మాట్లాడుతూ 100 సంవత్సరాల కింద ప్రారంభించిన ఆర్ఎస్ఎస్ దేశవ్యాప్తంగా వ్యక్తి నిర్మాణమే లక్ష్యంగా పని చేస్తూ ఎంతో మంది యువకులను దేశ భక్తులుగా తయారు చేసిందన్నారు. 100 సంవత్సరాల ప్రయాణంలో ఆర్ఎస్ఎస్ ఎన్నో ఒడిదుడుకులు, నిషేధాలను ఎదుర్కొందన్నారు. దేశంలో ఎక్కడ ఏదైనా ప్రకృతి, విపత్తులు సంభవించినా ఆర్ఎస్ఎస్ నిస్వార్థంగా సేవలు అందిస్తుందని తెలిపారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, వివిధ రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు. దేశాభివృద్ధి కోసం హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. సామాజిక సమరసత, కుటుంబ జీవన విలువలు, స్వఆధారిత జీవనం, పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా ప్రచారక్ చెదురు వెల్లి విష్ణుజీ, విభాగ్ కార్యవాహ గద్దెరమేష్ జీ, సంఘ కార్యకర్తలు రమేష్, మహేందర్ ,మహేష్ ప్రవీణ్ ,శ్రీనివాస్, సుధాకర్ ,రవి, కుమార్, ఓంకార, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ తొత్తులకు అవకాశం కల్పించొద్దు

## న్యూ డేమోక్రసి డిమాండ్

*గంగారం అక్టోబర్ 05 ప్రభాతవార్త.*

స్థానిక సంస్థల ఎన్నికల్లో న్యూ డెమోక్రసీ పార్టీని ఓడించడానికి తోడేళ్ల మందలు వస్తున్నాయి. అని ఇక్కడి ఆదివాసి ప్రజల జీవన విధానం తెలియని వాళ్లు ఇక్కడికి వచ్చి ఆదివాసులపై ఏం సాధిస్తారని ఆదివారం ఎర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో న్యూడెమోక్రసీపార్టీ నాయకులు పుల్లన్న ధ్వజమెత్తారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇట్లాంటి దుష్టశక్తులకు దుర్మార్గులకు కార్పొరేట్ తొత్తులకు గంగారం మండలం ప్రజానికం ఎప్పుడు అవకాశం కల్పించకుండా ఉండాలని న్యూ డెమోక్రసీ. పార్టీ నిత్యం ప్రజల కోసం ప్రజా సమస్యల కోసం రక్తం ధారబోస్తున్న నక్సలైట్ పార్టీగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఈ ప్రాంతంలో కామ్రేడ్ ఎల్లన్న కామ్రేడ్ ఆదివాసి ముద్దుబిడ్డ కామ్రేడ్ గణేష్ కామ్రేడ్ మురళి బుర్కా పెద్ద వెంకట గొగ్గల లక్ష్మన్న. శేషయ్య పడిదల శ్రీను. మాదారపు సోమయ్య. ఈసం జనార్ధన్. అంజన్న. అలెం కాంతారావు జనగం నారాయణ. రాఘవయ్య తదితరులు ఎంతో మంది ఆదివాసి నాయకులుగా ఈ ప్రాంతంలో ప్రజలకు నాయకత్వం వహించి తన ప్రాణాలను తృణప్రాణంగా అర్పించిన చరిత్ర సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీకి ఉంది. గంగారం మండలంలో ప్రతి గ్రామానికి ఒక చరిత్ర ఉంది. ప్రతి గడపకు పోరాట స్ఫూర్తి ఉద్యమ చరిత్ర . పోరాటాల పురిటి గడ్డలో మరో చరిత్ర తిరిగి సృష్టించాలని ప్రజలకు ప్రజాస్వామ్య వాదులకు ఉద్యమాలను కోరుకునే విద్యార్థి యువకులకు మహిళా మణులను వచ్చే స్థానిక ఎన్నికల్లో కార్పొరేట్ తొత్తులకు బుద్ధిచెప్పాలని ఆయన పిలుపునిచ్చారు

## సిఈఆర్ క్లబ్లో బెల్ట్ గ్రేడ్ నిర్వహించడం

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 5 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం తైక్వాండో అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సి ఈ ఆర్ క్లబ్ నందు ఉదయం బెల్ట్ గ్రేడ్ నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా 20 మంది చిన్నారులు బెల్ట్ టెస్టులో పాల్గొని ఉత్తీర్ణత సాధించారు. కొత్తగూడెంలో మునుపెన్నడు లేని విధంగా తైక్వాండో క్రీడ మరింత ముందుకు వెళుతున్నందుకు జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎండి మక్బుల్ హుస్సేన్, కోచ్ ఎల్ రమేష్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. సీనియర్ తైక్వాండో కోచస్ మల్లేశ్వరరావు ఎస్కే యాకుబ్ పాషా, ఆర్ రమేష్ ఆర్గనైజ్ సెక్రెటరీ టి రవి కిరణ్ లు పాల్గొన్నారు.




త్వరలో రాబోయే ఎస్ జి ఎఫ్ తైక్వాండో స్టేట్ సెలక్షన్‌లో తామ స్టూడెంట్స్ అంతా పాల్గొంటారని తెలియజేశారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## ఉమ్మడి జిల్లా బాక్సింగ్ జట్టు ఎంపికలు..

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 5 ప్రభాతవార్త:**





జిల్లా అండర్ 14 బాయ్స్, అండర్ 17 బాయ్స్ మరియు గర్ల్స్ బాక్సింగ్ జట్టు ఎంపిక ఆదివారం కొత్తగూడెం సి.ఈ.ఆర్ క్లబ్ లోని నిఖత్ జరీనా బాక్సింగ్ రింగ్ నందు ఉమ్మడి ఖమ్మం జిల్లా బాక్సింగ్ జట్టు ఎంపికలు జరిగినవి. ఈ పోటీల్లో పతకాలు సాధించిన వారు అండర్ 14 బాయ్స్ 34 36కేజీ ల విభాగంలో ఆర్. గణేష్, 3638కేజీ ల విభాగంలో కే.ధనుష్, 2830కేజీ ల విభాగంలో టి. మణికంఠ, 3840 కేజీ ల విభాగం లో పార్థు, 4244 కేజీ ల విభాగంలో వీ.తనుష్ తేజేష్,4648 కేజీ ల విభాగంలో అబ్దుల్ హసన్, 4850కేజీ ల విభాగంలో వీ. సాయి కిరణ్.అండర్ 17 బాయ్స్ 5457 కేజీ ల విభాగంలో కే. అరుణ్ కృష్ణ, 4648 కేజీ ల విభాగంలో షేక్ అరహాన్ ఆలీ, 5254 కేజీ ల విభాగంలో వీ.భార్గవ్ తేజా, 5760 కేజీ ల విభాగంలో సయ్యద్ అబ్దుల్ మాలిక్..అండర్ 17 గర్ల్స్ 4648 కేజీల విభాగం లో టి.హాసిని, 5254 కేజీల విభాగంలో బి.రూప, 5457 కేజీ ల విభాగంలో కే. హారిక, 5760 కేజీ ల విభాగంలో బి.జాహ్నవి, 6063 కేజీ ల విభాగంలో పి.ఖ్యాతి భువన శ్రీ, 6366 కేజీ ల విభాగం లో కే.సానియా అర్హత సాధించారు వీరు అందరూ కూడా రాష్ట్ర స్థాయిలో జరగబోవు బాక్సింగ్ పోటీల్లో పాల్గొనున్నట్లు నిర్వాహకులు తెలిపారు..ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్కూల్ గేమ్స్ సెక్రటరీ నరేష్ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాక్సింగ్ సెక్రటరీ మట్టపర్తి రమేష్, జేమ్స్, దీపక్ , బాక్సింగ్ కోచ్ మట్టపర్తి మానస, శ్రీనివాస్ పాల్గొన్నారు..

## పిడుగుపాటు క్షతగాత్రులకు ఎమ్మెల్యే రాందాస్ పరామ మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఆదేశం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 5:**



మండల పరిధిలోని రాంపురం గ్రామానికి చెందిన పిడుగుపాటు క్షతగాత్రులు కొర్రా ఝాన్సీ, కొర్రా కవిత, కొర్రా సంతోష్ లను వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ఆదివారం పరామర్శించారు. నిన్న సాయంత్రం ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురవడంతో అడవి సమీపంలోని పొలం పనులకు వెళ్లిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు పిడుగుపాటు బారినపడి తీవ్ర గాయాల పాలయ్యారు. భారీ వర్షంతో పాటు అదే సమయంలో గండిరేవు వాగుకు వరద ఉధృతి పెరిగింది. గాయపడిన వారిని ఈ వాగును దాటించాల్సి రావడంతో గ్రామస్తులు ట్రాక్టర్ సహాయంతో శ్రమించారు. గాయపడిన ముగ్గురిని చికిత్స కోసం కొత్తగూడెంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చారు. నిరుపేద గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షుడు అల్లాడి నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంగీలాల్, ఉపాధ్యక్షుడు లచ్చు నాయక్, విగ్నేష్ నాయక్ పలువురు ఉన్నారు.

## స్థానిక ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలి

### - మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 5:**

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు పార్టీ శ్రేణులను కోరారు. ఆదివారం పొన్నెకంటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పార్టీ నిరంతరం పోరాడుతుందని అన్నారు. మండలంలోని జడ్పిటిసి స్థానంతో పాటు, ఎంపీటీసీ స్థానాలకు కూడా సిపిఐ పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తారని



తెలిపారు. ఎన్నికల్లో సిపిఐ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని అన్నారు. కలిసొచ్చే పార్టీలతో పొత్తుల అవగాహనతో ముందుకు వెళ్లే అంశం కూడా పరిశీలనలో ఉందన్నారు. ఈ సమావేశంలో నాయకులు మధు, వెంకటేశ్వర్లు, గుండెపిన్ని మధు, యాస రోశయ్య, వల్లమల సామేలు, ముత్యాలు, గుడిమెట్ల సీతయ్య, తూము కోటయ్య, చిమట ముత్తయ్య, కంపసాటి నాగేశ్వరరావు, కొండా వీరయ్య, బరగడ రమేష్, పాలెపు ప్రభాకర్, చీమకుర్తి సంతోష్, పత్తిపాటి మహేష్, కొండల్, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల సేవలో మాజీ జిల్లా అధ్యక్షులు చారుగుళ్ల

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 5:**

గత 25 ఏళ్లకు పైగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్, ఆర్యవైశ్య సంఘం ద్వారా సేవా కార్యక్రమాలను మాజీ జిల్లా అధ్యక్షుడు చారుగుళ్ల శ్రీనివాస్ ముందుండి నడిపిస్తున్నారు. జిల్లా అధ్యక్షునిగా పనిచేసిన సమయంలో ఇచ్చిన మాట ప్రకారం పేదలకు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తుండటం హర్షణీయం. మండల పరిధిలోని గుండెపుడి గ్రామానికి చెందిన మునగాల సాయి కిరణ్ కు ప్రతి నెల రూ1000 చొప్పున వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ తాజా మాజీ అధ్యక్షులు మరియు టీం ద్వారా ప్రతి నెల ఆర్థిక సాయం అందజేస్తున్నారు. ఈ సేవా కార్యక్రమంలో భాగంగా 33వ నెల పెన్షన్ కింద రూ 1000లను వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సంయుక్త కార్యదర్శి చంద్రమౌళి గుప్త చేతుల మీదుగా తెలంగాణా రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘం ఉపాధ్యక్షులు మహంకాళి గోపాలకృష్ణ, రాష్ట్ర పొలిటికల్ కో చైర్మన్ వందనపు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు ఉడతా



వేణుగోపాలరావు సమక్షంలో ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రమౌళి గుప్త మాట్లాడుతూ పదవిలో ఉన్నా, లేకపోయినా క్రమం తప్పకుండా ప్రతినెల పెన్షన్ ఇవ్వటంతో పాటు పలు స్వచ్ఛంద సంస్థల ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించడం భావితరాలకు స్ఫూర్తిదాయకం అని చారుగుళ్ల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గం మాజీ చైర్మన్, కో చైర్మన్ ఉడతా నరేష్ కుమార్, సముద్రాల అనిల్ కుమార్, జూలూరుపాడు మండల ఆర్యవైశ్య సీనియర్ నాయకులు పెండ్యాల కృష్ణమూర్తి, కంచర్ల రామారావు, పెండ్యాల నరేష్ , వేముల నాగేశ్వరరావు, కొదుమూరి కరుణాకర్, అనుమల్ల శ్రీనివాసరావు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## ఘనంగా నృత్య ప్రదర్శన...

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 5 ప్రభాతవార్త:** సాంప్రదాయ కళలు అంతరించిపోతున్న ఈ రోజులలో. దుర్గాసాయి నృత్యనికేతన్ ను కొత్తగూడెం లో స్థాపించి కొన్ని వేల మంది చిన్నారులకు శాస్త్రీయ నృత్యమైన కూచిపూడిని బోధిస్తూ , వారిని వివిధ రంగంలో స్థిరపడుటకు మార్గదర్శిగా నిలుస్తూన్న శ్రీమతి డాక్టర్ మధుర పంతుల సీతాలక్ష్మి ప్రసాద్ శిష్యులు శ్రీరాముల శ్రీనిజ మరియు రాగుల మనీషా ఎన్నో సంవత్సరాలు కఠినమైన కూచిపూడి నృత్యాన్ని ఆశాంతం నేర్చుకొని , ప్రేక్షకులు మరియు పుర ప్రముఖుల ముందు నేడు రంగప్రవేశం చేశారు. .,ఈ రోజు నుంచి వారు సొంతంగా కార్యక్రమాలు, ప్రోగ్రామ్స్ చేసుకోవడం కానీ ఇంకా డాన్స్ స్కూల్స్ పెట్టి పిల్లలకి నేర్పించడం కానీ చేసుకొనుటకు అర్హత సాధించారు ఈరోజు కొత్తగూడెం క్లబ్ లో వారి నృత్య ప్రదర్శన దాదాపు రెండు గంటలు ప్రేక్షకులకు కనువిందు చేసారు. ఈ కార్యక్రమం కి ముఖ్యం అతిదులుగా సినీ నటి అరుణ భిక్షు, శ్రీహరి రామ మూర్తి విశాఖపట్నం. కొత్తగూడెం క్లబ్ సెక్రటరీ పూర్ణ చందర్రావు



## అనంతారం గ్రామంలో కాంగ్రెస్ నేతలు ఆర్థిక సాయం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 5:** మండల పరిధిలోని అనంతారం గ్రామంలో గత పది రోజుల క్రితం నిరుపేద కుటుంబానికి చెందిన పూనెం రాధమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్సా రమేష్, ఉసికల వెంకటేశ్వర్లు, మలకం



వీరభద్రం ఆదివారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కల్తి హనుమంతు, పూనెం పెద్ద నరసింహారావు, పూనెం చిన్న నరసింహారావు, కుంజ సతీష్, పూనెం రాములు, ఈసం పాపారావు, చిట్టి బాబు, పూనెం రాంబాబు, ముత్తారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుడి మృతి బాధాకరం

పాల్వంచ రూరల్, అక్టోబర్ 5 ప్రభాతవార్త:

మండలంలోని నాగారం పంచాయతీ పరిధి భోజ్యా తండా గ్రామస్తుడు నునావత్ రాంబాబు టీచర్ గా తోగ్గూడెం గ్రామ పంచాయతీ లో విధులు నిర్వహిస్తున్నారు. కొంతకాలంగా అనారోగ్యం తో బాధ పడుతూ మృతి చెందారు. రాంబాబు కుటుంబానికి గ్రీన్ ఎర్త్ సొసైటీ వ్యవస్థాపకులు రమేష్ రాథోడ్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారితో వున్నా అనుబంధాని గుర్తుచేసుకున్నారు వారి సోదరులు నునావత్ శంకర్, బిక్షంమరియు కుటుంబ సభ్యులకు దైర్యంగా ఉండాలని, అలాగే రాంబాబు గారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు,, ఈ కార్యక్రమం లో తేజావత్



శోభన్, రాంబాబు, సేవాలాల్ సేన బానోత్ భరత్ , నునవత్ రవి తదితరులు పాల్గోన్నారు,




# దావత్ ఇద్దామా... వద్దా..!?

**- కోడ్ అమలులోకి వచ్చినా డైలమాలోనే ఆశావహులు**

**- రిజర్వేషన్ కలిసొచ్చినా పార్టీపట్ల సందేహాలు..!**

*రఘునాథపల్లి, అక్టోబరు 5 ప్రభాతవార్త :*

ఏమే.. ఎల్లన్న ఎట్లన్న రిజర్వేషన్ నీదిక్కే అచ్చే..... ఇంకేమున్నదే గెల్సుడుకూడా నువ్వే గెలుస్తవ్.... సప్పుడుకకా మనోళ్లందరికీ దావతిచ్చెయ్యే.. అని దగ్గరోళ్ల అడుగుతుంటే ఆశావహులు మాత్రం ఎటూ చెప్పలే కపోతున్నారు.. ఇప్పటికే రిజర్వేషన్లు ఖరారైనా, ఎన్నికలకోడ్ అమలులోకి వచ్చినా.. ఇంకా డైలామాలోనే ఉన్నారు. ఈనెల 8న హైకోర్టు ఇచ్చేతీర్పు ఎట్లుంటదో, ఈ ఎన్నికలు కొనసాగుతాయా.. లేక వాయిదా వేస్తారా..? అన్న కోణంలో ఆశావహులు ఆలోచిస్తున్నారు. రిజర్వేషన్ కలిసొచ్చినా.. పార్టీ తననే నిలబెడుతుందా.. లేక ఇంకొకరికి సీటిస్తుందా..? అన్న సందేహంతో ఉన్నవాళ్లూ దావత్‌లకు ఇంకా పచ్చజెండా ఊపడం లేదు. సర్పంచ్ ఎంపీటీసో.. ఏదైతేమున్నది.. ముందైతే అందరినీ తనవైపు తిప్పుకుందాం.. అనుకునే ఆశావహులు మాత్రమే దావత్‌ల ఏర్పాట్లు చేసుకుంటున్నారు. 8న ఏం తేలుతుందో!రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేష న్లు ఖరారు చేసింది. షెడ్యూల్ కూడా ప్రకటించింది. ఎన్నికల నోటిఫికేషన్ను మాత్రం ఈనెల 9న ఇవ్వనున్నట్లు పేర్కొంది. ఇందుకు బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అంశం హైకోర్టులో పెండింగ్లో ఉండటం, దీనిపై ఈనెల 8న తీర్పు వెలువడనుండమే కారణం. తీర్పు ఎలాఉంటుందో.. ఏం వస్తుందో.. తెలియదు. బీసీ రిజర్వేషన్లకు తామంతా మద్దతిస్తున్నామని చెబుతున్న ప్రతిపక్షాలు రాజ్యాంగ విరుద్ధంగా రిజర్వేషన్ల ప్రక్రియ తేలకుండా ఎలా ఎన్నికలకు వెళ్తారు...? లాంటి ప్రశ్నలూ వేస్తున్నాయి. అవికూడా ఆశావహులను గందరగోళంలో పెడుతు న్నాయి. ఇవిఅడగడమా... ఆగుదమా...!?హైకోర్టు తీర్పు వచ్చే దాకా ఆగడమా.. లేక ఇప్పటి నుంచే తమ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయాలంటూ పార్టీలను అడగడ మా.. అనే అంశాన్నీ ఆశావహులు తేల్చుకోలేక పోతున్నారు. రిజర్వేషన్ అనుకూలంగా వచ్చిన చోట ఇప్పటికే ఈసారి తమకే ఛాన్స్ అంటూ చాలామంది ప్రచారం చేసుకుంటున్నారు. తమ బలగం పెంచుకునేందుకు, అన్నివర్గాల మద్దతు దక్కించుకు నేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఇందులో భాగంగానే రఘునాథపల్లి మండలంలో చాలాచోట్ల దావత్లకూ ప్లాన్ చేసి పెట్టుకున్నారు. కానీ.. ఎక్కడో ఒకచోట కోర్టు తీర్పు ఎలావస్తుందో.. ఇదే రిజర్వేషన్ ఉంటుందో, ఉండదో.. లేక ఎన్నికలే వాయిదా పడతాయేమో.. అన్న అనుమానాలు ఆశావహులను ఇబ్బంది పెడుతున్నాయి. దావత్ ఐతే ఇచ్చేద్దాం...జెడ్పీటీసీ, సర్పంచ్, ఎంపీటీసీ స్థానాల కోసం పోటీ పడాలనుకునే ఆశావహులకు రిజర్వేషన్ల ఖరారు నుంచే తమ మద్దతుదారుల ఒత్తిడి పెరుగుతోంది. అన్నా.. ఈసారి ఊళ్ల మనమే చూసుకోవాల్నే.. అంటూ మద్దతు దారులు వెంటపడుతున్న దాఖలాలు కనిపిస్తున్నాయి. ఇలాంటి సందర్భాల్లో రాక రాక.. ఎన్నికల రిజర్వేషన్ ప్రకటన అచ్చే.. ఇగ ఊళ్ల ఆగుతరా.. పెద్దరికానికన్నా దావతియ్యవడతది అంటూ చాలామంది నేతలు, నాయకులు, ఆశావహులు దావత్‌కు సిద్ధమవుతున్నారు.

## జిల్లాకమిటీకి దరఖాస్తు సమర్పించిన కాంగ్రెస్‌నాయకులు

*జనగామ టౌన్, అక్టోబరు 5 ప్రభాతవార్త :*

జనగామ మండలంలోని పెంబర్తి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వివిధ స్థానాల్లో పోటీ కోసం జిల్లా కమిటీకి దరఖాస్తులు సమర్పించారు. వారు ఆదేశిస్తే స్థానిక ఎన్నికల్లో పోటీ చేసి అభివృద్ధికి పట్టం కడతామని, గెలుపే లక్ష్యంగా పోటీ చేసి కార్యకర్తల మద్దతు, ప్రజల దీవెనలతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. పెంబర్తి గ్రామ ఎంపీటీసీ స్థానానికి దరఖాస్తులు సమర్పించిన వారిలో జిల్లా నాయకులు గోదల వంశీధర్ రెడ్డి, వారి సతీమణి రమాదేవి, అలాగే రేపాల కోటేశ్వర రావు సతీమణి భార్గవి, సంకటి యాదగిరి జనగామ జడ్పీటీసీ స్థానానికి పోటీకి అవకాశం ఇవ్వాలని జిల్లా కమిటీకి దరఖాస్తులు సమర్పించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బంద్రు సిద్దులు, జిల్లా ప్రధాన కార్యదర్శి గొలుసుల దుర్గేష్, అంబాల పెద్ద సంపత్, చిన్న సంపత్, బండ ప్రభాకర్, ఆత్మకూరి స్వామి, సంకటి రామ్ చంద్రం, బస్వరాజు మల్లేష్, దొమ్మాట నరేష్, డి.రామ్, కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*తరిగొప్పుల, అక్టోబరు 5 ప్రభాతవార్త :*

తరిగొప్పుల మండలంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలుర పాఠశాలలో 2003-04 పదవ తరగతికి చెందిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వవిద్యార్థులు 22సంవత్సరాల తర్వాత కలుసుకొని క్రితం చదువుకున్న స్మృతులను నెమరు వేసుకున్నారు. ఆనాటి గురువులను సాధారంగా వేదికపైకి ఆహ్వానించి పూజించారు. అనంతరం ఉపాధ్యాయులను పూలదండలతో, శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను ఒకరికొకరు అందజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, శ్రీనివాస్, వెంకయ్య, అఫ్జల్, గ్రేస్ అమ్మ, సబితా, మమత, అరుణ శ్రీ, వినోలియా, కల్పన, ఆంజనేయ చారి, బిక్షపతి, వేణుగోపాల్, సత్యనారాయణ, పూర్వ విద్యార్థులు సంపత్, రాజు, ప్రశాంత్, మహేందర్, తిరుపతి, సతీష్, కుమార్, రమేష్, వేణు, కార్తీక్, రాజు, రవి, శ్రీనివాస్, మధుకర్, ప్రశాంత్, భవాని, మమత, స్వాతి, స్వప్న, రమ్య, అనిత, సునిత,రమా, రేణుక తదితరులు పాల్గొన్నారు.



## పాత పాల్వంచలో ఘనంగా అమ్మవారి నిమజ్జన ఊరేగింపు

**- పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

పాల్వంచ టౌన్, అక్టోబర్ 5 ప్రభాతవార్త:



శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పాత పాల్వంచ గడియ కట్టలో మైసమ్మ తల్లి దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అమ్మవారిని నిమజ్జనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం పాత పాల్వంచలోని వీధులలో అమ్మవారిని ఊరేగించారు. ఆలయ పూజారి పురాణం పవన్ శాస్త్రి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించిన అనంతరం ఊరేగింపుగా నిమర్జనానికి భద్రాచలం తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఉత్సవాలు ఘనంగా నిర్వహించిన కమిటీ సభ్యులు అభినందనీయులుకొత్వాల పాత పాల్వంచ గడియ కట్టలోని మైసమ్మ తల్లి ప్రాంగణంలో శ్రీదేవి శరన్నవరాత్రి పూజలు ఘనంగా నిర్వహించారని దీనికి కమిటీ సభ్యులు అభినందనీయులని కొత్వాల అన్నారు. ఈ సందర్భంగా కొత్వాల వారిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు మసనం శరత్, వంగా రమేష్,కోసూరి కిరణ్ కుమార్,రౌతు మల్లేష్, కరుకుల సతీష్, మణికంఠ, పాశం నాసరయ్య , ముత్యాల కోటేశ్వరరావు, లక్ష్మణ్, బర్ల అన్వేష్, లింగయ్య, శంకర్ రెడ్డి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు

పాల్వంచ రూరల్, అక్టోబర్ 5 ప్రభాతవార్త:



మండలంలోని కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలిసిన శ్రీ కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి అమ్మవారిని ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు ఆలయ ప్రాంగణమంతా పక్షులతో కీటకటలాడిపోయింది దేవీ నవరాత్రులు ముగిసిన సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



## సిపిఎం నాయకుడు నాగేశ్వరరావుని పరామర్శించిన తమ్మినేని

- త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష..

బోనకల్, ప్రభాతవార్త:

మండల పరిధిలోని రామాపురం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు గుడిపూడి నాగేశ్వరరావు ను సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ,మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం ఆదివారం పరామర్శించారు గత కొంతకాలం నుంచి గుడిపూడి నాగేశ్వరావు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న సంగతి తెలిసిందే దీంతో సమాచారం తెలుసుకున్న తమ్మినేని వీరభద్రం ఆదివారం నాగేశ్వరావు స్వగృహానికి వచ్చి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు పరామర్శించిన వారిలో సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు,



మండల కార్యదర్శి కిలారు సురేష్, కేవీపీఎస్ మండల అధ్యక్షులు గార్లపాటి రమేష్, మండల కమిటీ సభ్యులు గుడిపూడి వెంకటేశ్వర్రావు ,కొమ్మినేని నాగేశ్వరరావు, మాజీ సర్పంచులు ఎర్రపల్లి రామారావు, కొండ నాగేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ మామిళ్ళ వెంకటేశ్వరరావు నాయకులు గార్లపాటి శరభయ్య, మేకల నారాయణ, కొండా శ్రీనివాసరావు, ఎర్రపల్లి సత్యనారాయణ,మేకల ఉప్పలయ మహిళ నాయకురాలు ఎర్రపల్లి లక్ష్మి, కొండ నాగమ్మ తదితరులు ప్రమర్శించారు.




## ప్రకాశరావు ఆశయాలను కొనసాగిస్తాం

- బత్తినేని వైద్య సేవలు సద్వినియోగించుకోండి
- సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు

బోనకల్, ప్రభాతవార్త :



సిపిఐ సీనియర్ నాయకులు, అమరజీవి తూము ప్రకాశరావు ఆశయాలను కొనసాగిస్తామని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. మండల కేంద్రంలో ప్రతి నెల మొదటి ఆదివారం బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం నిర్వహించే బిపి, షుగర్, కంటి ప్రత్యేక క్యాంపు ఆదివారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ పేదలకు,దళితులకు అస్తి దక్కాలన్న ఉద్దేశ్యంతో రాయన్నపేట, కలకోట గ్రామాలలో భూమి, ఇళ్లు, ఇళ్ల స్థలాలు పంచిపెట్టిన ఘనత ప్రకాశరావుకే దక్కిందన్నారు. ప్రజల కోసం పాటు పడేవారికి ప్రజలకు ఎన్నటికీ మరిచిపోరు అనడానికి ప్రకాశరావు జీవితమే అందుకు నిదర్శనమన్నారు. ప్రకాశరావు ఈ ప్రాంత ప్రజల అభ్యున్నతికి కోసం పోరాడి తన సర్వస్వాన్ని సైతం త్యాగం చేశారని అన్నారు. తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సదృద్దేశ్యంతో బిపి, షుగర్, కంటి ప్రత్యేక క్యాంపును రూపొందించి ఐదేళ్లుగా మండల ప్రజలకు వైద్య సేవలు అందిస్తుందని అన్నారు. ప్రకాశరావు తనయుడు, తనయురాలు, మనవళ్లు, అలుళ్లు నేటికి ఆయన ఆశయాలను సాధనకోసం కృషి చేయడం గొప్ప విషయమని అన్నారు. క్యాంపులో ఆయా గ్రామాల నుంచి బిపి, షుగర్, కంటి సంబంధిత వ్యాధులతో బాధపడే వారు కేవలం రూ.100లకే నెలకు సరిపడ నాణ్యమైన మందులు పొందుతున్నారన్నారు. బిపి, షుగర్ పేషంట్లకు ఈ ప్రత్యేక క్యాంపు వరంగా మారిందని, బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ క్యాంపులో వెద్యులు ప్రశంస 100 మంది పేషంట్లకు వైద్యసేవలందించగా, క్యాంపు సహాయకులు మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్యాంపు సహాయకులు యంగల గిరి, గ్రామీణ వైద్యులు కాకాటి కరుణాకర్, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## తెల్లాకుల వెంకట నరసమ్మకు నివాళులర్పించిన నున్నా

బోనకల్, ప్రభాతవార్త :

సిపిఎం మధిర డివిజన్ కమిటీ సభ్యులు తెల్లాకుల శ్రీనివాసరావు మాతృమూర్తి వెంకట నరసమ్మ ఇటీవల మరణించగా సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆదివారం బోనకల్లోని వారి ఇంటికి వెళ్లి వెంకట నరసమ్మకు నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నున్న



నాగేశ్వరరావు వెంట పార్టీ డివిజన్ కార్యదర్శి గోపాలరావు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన మంత్రి పొంగులేటి

**మధిర అక్టోబర్ 5 ప్రభాతవార్త:** రాష్ట్ర రెవెన్యూ సమాచార గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం మధిర మండలంలో పర్యటించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రైవేట్ కార్యక్రమాలకు హాజరయ్యారు. తొలుత మండల పరిధిలోని ఆత్కూరు గ్రామంలో మంత్రి అనుచరుడు కంభంపాటి సురేష్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు. అనంతరం ఇల్లూరు గ్రామానికి చేరుకుని రెండు రోజుల క్రితం వివాహం జరిగిన గ్రామ మాజీ సర్పంచ్ కోట రామారావు కుమారుడు కోడలును ఆశీర్వదించారు. అక్కడినుండి మర్లపాడు గ్రామానికి చేరుకొని ఇటీవల మృతి చెంది వేమిరెడ్డి లక్ష్మారెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. సైదెల్లిపురం గ్రామంలో అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న నెల్లూరు పెద్ద పుల్లయ్య ను పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులతో తన అనుచరులతో గ్రామస్తులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి



చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రచారం చేయడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే బాధ్యత ప్రభుత్వం చేపడుతుందన్న విషయాన్ని ప్రచారంలో విరధానంగా చేయాలని సూచించారు. ఆయన పర్యటించిన గ్రామాలలో గ్రామస్తులు పలువురు ఆయనను కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు డా.కోట రాంబాబు, డి సి బి డైరెక్టర్ ఐలూరు వెంకటేశ్వర్రెడ్డి, సిద్దినేనిగూడెం సొసైటీ చైర్మన్ కటికల సీతారామరెడ్డి, మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు కిషోర్ , దేవిశెట్టి రంగారావు యన్నం కోటేశ్వరరావు, అమరవాది సత్యనారాయణ రెడ్డి, వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, బాలు పాల్గొన్నారు.

# ఏండ్లు గడుస్తున్నా నిర్మాణం పూర్తి ఎప్పుడు ?

## సుందరగిరిలో తాండవం ఆడుతున్న నిరక్ష్యం

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడిమండలం లోని సుందరగిరి గ్రామం లో గత కొన్నేండ్లు గా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (హెల్త్ సబ్ సెంటర్) నిర్మాణం కొనసాగుతూ ఉన్నది. కాంట్రాక్టర్ నిరక్ష్యం గా నిర్మాణం పూర్తి కావడం లేదని తెలుస్తోంది. కనీసం నిరక్ష్యం కారణం కూడా అడిగే వారు గ్రామం లో లేకపోవడం బాధాకారం. హెల్త్ సబ్ సెంటర్ స్వంత భవనం లేకపోవడం వెరసి గ్రామాల్లో ఇండ్లను అద్దె తీసుకొని ఆరోగ్య కేంద్రాన్ని నడుపుతున్నామని ఏ ఎన్ ఎం అంటున్నారు. కనీసం ఇప్పటికైనా అధికారులు ఇన్ని ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణం వెంటనే పూర్తి చెయ్యాలని సుందరగిరి గ్రామస్థులు కోరుతున్నారు. ఒకవేళ నిర్మాణం మరింత జాప్యం జరిగితే, సకాలంలో నిర్మాణం పూర్తి చేయకపోతే కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు ప్రభాత వార్త ద్వారా గ్రామస్థులు తెలుపుతున్నారు. గ్రామ స్పెషల్ ఆఫీసర్ ప్రత్యేక దృష్టి సారించి హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ జాప్యానికి గల కారణాలు తెలిసికొని మరొక కొత్త కాంట్రాక్టర్ కు అయినా పనులు అప్పగించాలని గ్రామస్థులు కోరుతున్నారు .గ్రామపం చాయతీ నూతన భవన నిర్మాణం కూడా నీలి నీడలు కమ్ముకున్నాయి. సంవత్స రాల నుండి నిర్మాణం స్లాబ్ వరకు మాత్రమే పూర్తి చేశారు. నిర్మాణ ప్రారంభం నుండి ఇప్పటి వరకు ఇద్దరు సర్పంచ్ లు మారారు కానీ భవన నిర్మాణం మాత్రం పూర్తి కాకపోగా గ్రామస్థులను వెక్కిరిస్తున్న దృశ్యం పలువురిని ప్రశ్నిస్తున్నది ఇంకెప్పుడు నిర్మాణం పూర్తి అని.



## పజావాణి కార్యక్రమం రద్దు

కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:

కరీంనగర్ కలెక్టరేట్ లో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో ఆదివారం తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో,సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు తెలియజేశారు. ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమం ఉండదని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామని ఆ ప్రకటనలో కలెక్టర్ వెల్లడించారు.

## రాజన్నను దర్శించుకున్న జిల్లా ఎస్పీ మహేష్ బిగితే

వేములవాడ, ప్రభాతవార్త:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని ఆదివారం జిల్లా ఎస్పీ మహేష్ బిగితే దర్శించుకున్నారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం స్వామివారి కల్యాణ మండపంలో అర్చకులు ఆశీర్వచనం చేసి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పట్టణ పోలీసు అధికారులున్నారు.

## డిజిపిని కలిసిన వెలిచాల రాజేందర్ రావు

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి,ఇంటలిజెన్స్ అడిషనల్ డీజీ విజయ్ కుమార్ లను హైదరాబాద్ లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు మర్యాద పూర్వకంగా కలిసినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కొత్తగా బాధ్యతలు స్వీకరించిన డిజిపి,ఇంటిలిజెన్స్ అడిషనల్ డీజీలకు,రాజేందర్ రావు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా డిజిపితో పలు అంశాలపై చర్చించినట్లు పేర్కొన్నారు.. పోలీస్ శాఖలో చేపట్టిన విప్లవాత్మక కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తున్నా యని తెలిపారు. రాబోయే రోజుల్లో నూతన డీజీపీ సారథ్యంలో పోలీస్ శాఖ అత్యుత్తమైన సేవలందిస్తూ మరింతగా ప్రజల అభిమానాన్ని చురగొనాలని ఆకాంక్షి ంచారు. శాంతిభద్రతల పరిరక్షణలో అహర్నిశలు కృషి చేస్తున్న పోలీస్ శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు ఆ ప్రకటనలో

# అమ్మ దీవెనలతో...



- కోరిన కోర్కెలు తీరుస్తున్న కనకదుర్గ
- అమ్మవారి సేవ చేసిన యువకులకు ఉద్యోగాలు
- కొలువులకు సెలవు పెట్టి మరి అమ్మ సేవలో...
- ఘనంగా ముగిసిన దేవీ నవరాత్రి ఉత్సవాలు
- ప్రత్యేక పూజలు అందుకుంటున్న బాబు క్యాంపు అమ్మవారు

కొత్తగూడెం అక్టోబర్ 5 ప్రభాతవార్త:

"అమ్మ... తల్లి.... ఆపదలో ఉన్నాం కరుణించమ్మ... మీ దయ మాపై ఉంచమ్మ... మమ్మల్ని మా కుటుంబాన్ని మా పాడిపంటలు అన్నిటిని ఆశీర్వదించమ్మా... నీ చల్లని చూపు మాపై చూపమ్మా... నీ దయ ఉంటే అన్నింట మాకు విజయం వరిస్తుంది..." అంటూ నమ్మి అమ్మ వారిని కొలిచిన ప్రతి ఒక్కరి కోరికలు తీర్చే కల్పతరువుగా బాబు క్యాంప్ శ్రీ కనకదుర్గ అమ్మవారు నిలుస్తున్నారు ప్రత్యేకంగా దసరా దేవి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని నియమిస్తులతో కొలిచి తమ మనసులో ఏ కోరిక అయితే కోరుకుంటారో అది కచ్చితంగా నెరవేరుతోందని స్థానికులు చర్చించుకుంటున్నారు అదే నిజమైపోయింది అమ్మవారి సేవలో ఉన్న పలువురు యువకులు ఉద్యోగాలు సాధించడం వారు అనుకున్న స్థానాల్లో స్థిరపడడం అంత అమ్మవారి చల్లని చూపు కారణమే అంటూ మరింత భక్తిశ్రద్ధలతో ఆ తల్లిని కొలుస్తున్నారు జిల్లా కేంద్రం సమీపంలోని బాబు క్యాంప్ లో ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయ విశిష్టత ఇది దేవీ నవరాత్రి ఉత్సవాలు ముగించుకొని ఆలయంలో ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని అదేవిధంగా అమ్మవారి పట్టు వస్త్రాల వేలం పాట మహోత్సవాన్ని విజయవంతంగా పాలకమండలి సభ్యులు నిర్వహించుకున్నారు.

## - అమ్మవారి దయతో అంతా శుభమే..

బాబు క్యాంప్ లో ఉన్న కనకదుర్గ అమ్మవారి ఎంతో విశిష్టత కలిగిన వారు సింగరేణి మాజీ కార్మికులు వివిధ రంగాల్లో ఉద్యోగాలు చేస్తున్నవారు ఇలా అందరూ అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసి తరిస్తున్నారు ప్రతి ఒక్కరూ అమ్మవారిని కొలుస్తున్నారు అయితే కొన్ని సంవత్సరాల నుండి నియమనిష్టలతో అమ్మవారికి సేవ చేసుకుంటూ స్థానిక యువకుడు సింగరేణిలో జాబ్ కొట్టాడు అదేవిధంగా మరో యువకుడు అమ్మవారికి సేవ చేసుకుంటూ ఉద్యోగం సంపాదించుకున్నాడు వీరితో పాటు ఇంకొక యువకుడు సైతం కేటీపీఎస్ లోనే ఉద్యోగం సాధించాడు ఇంకో యువకుడు గద్వాల్ థర్మల్ పవర్ స్టేషన్లో మరొకరు టీచర్గా ఇంకొకరు ఎలక్ట్రిషన్ గా ఇలా పలు రంగాల్లో యువకులు ఉద్యోగాలు సాధించి అమ్మవారి దయ తమపై ఉండడంతోనే ఇదంతా జరిగిందంటూ ఈ నవరాత్రి ఉత్సవాల్లో 15 రోజుల పాటు సెలవులు పెట్టుకొని మరి విజయవంతంగా వేడుకలు నిర్వహించుకున్నారు అమ్మవారి దయ ఉండటం వల్లనే ఇదంతా జరిగిందంటే ప్రతి ఒక్కరు చర్చించుకుంటున్నారు ఇంత మహిమ కలిగిన అమ్మవారిని ఊరువాడ అంతా ప్రత్యేకంగా కొలుస్తున్నారు.

## - మర్రి చెట్టు కింద ఉద్భవించిన అమ్మవారు

బాబు క్యాంపులో మర్రి చెట్టు కింద అమ్మవారూ ఉద్భవించారు అప్పుడు ఆ మర్రి చెట్టు కింద చిన్న గద్దెను ఏర్పాటు చేసి అమ్మవారిని కొలువు దీర్చారు. అప్పటినుండి అమ్మవారు కోరిన కోర్కెలు తీర్చే కల్పతరువుగా మారారు అమ్మవారి మహిమలు శక్తులు తెలిసిన వారంతా అమ్మవారిని నిష్ట నియమాలతో పూజించడంతో వారికి ఉద్యోగ ఉపాధి వ్యాపార రంగాల్లో మంచి అభివృద్ధి కలగడంతో అందరూ సహకారంతో అమ్మవారి ఆలయాన్ని అభివృద్ధి చేశారు. మరి చెట్టు కింద ఉన్న అమ్మవారికి ఆలయం నిర్మించడం దానితోపాటు మంటపం నిరూపించడం ఇలా ఉద్యోగుల సహాయ సహకారాలతో అమ్మవారి ఆలయం మరింత అభివృద్ధి చెందుతుంది.



## - ఆలయంలో మహా అన్నదానం



బాబు క్యాంప్ శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో దేవి నవరాత్రులు ముగిసిన సందర్భంగా ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఆలయ నిర్వాహకులు కమిటీ సభ్యులు అందరూ కలిసి ఏర్పాటు చేసిన ఈ మహా అన్నదాన కార్యక్రమంలో వందలాదిమంది భక్తజనులు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు.

## - కొలువుకు సెలవు పెట్టి సేవ చేస్తున్న: ఐ.శ్రీనివాస్



నేను సింగరేణి లో ఉద్యోగం చేస్తున్నాను అమ్మవారి దయతో నాకు ఉద్యోగం వచ్చింది 15 రోజులపాటు దేవి నవరాత్రుల సందర్భంగా సెలవు పెట్టాను ప్రతిరోజు అమ్మవారి సేవలో తరిస్తూ కార్యక్రమం విజయవంతానికి నా వంతు కృషి చేశాను.

## - అమ్మవారికి సేవ చేయడం ఆనందాన్నిస్తుంది: కుంచె సత్యనారాయణ



ఎంతో మహిమ కలిగిన అమ్మవారికి సేవ చేయడం నాకు ఆనందాన్నిస్తోంది. ఎలాంటి ఇబ్బందులు బాధలు ఉన్న అమ్మవారిని తనివి తీర దర్శించుకుని పూజ చేస్తే అంతా తీరిపోతుంది. ఈ అమ్మవారు ఎంతో మహిమగల అమ్మవారు.



## - అమ్మవారి దయతో అంతా విజయమే: దుర్గారావు మాజీ సింగరేణి కార్మికుడు



బాబు క్యాంప్ అమ్మవారి దయ ఉంటే అంతా విజయమే జరుగుతుంది. అది నేను ప్రత్యేకంగా అనుభవించాను మనసులో ఏది అనుకొని అమ్మవారికి పూజలు చేస్తాము అది కచ్చితంగా జరిగి తీరుతుంది అంతటి మహిమలు కలిగిన ఈ అమ్మవారికి పూజ చేయడం నా పూర్వ జన్మ సుకృతం లా భావిస్తున్నాను.

## - సంతోషంగా ఉంది: చందర్ రావు



ఎంతో మహిమలు కలిగిన కనకదుర్గ అమ్మవారి కి సేవలు చేయడం చాలా సంతోషంగా ఉంది ఇప్పటివరకు ఎంతోమంది అమ్మవారి దయతో మంచి స్థానాల్లో స్థిరపడ్డారు ఎంతో ధన చరిత్ర కలిగిన అమ్మవారి ఆలయాన్ని అందరి సహకారంతో దినదిన అభివృద్ధి చేస్తున్నారు.

## - ఈ అమ్మవారూ ఎంతో ప్రసిద్ధి చెందినవారు: పుష్పరాజ్, బిజినెస్



ఎక్కడైనా సరే అమ్మ వాళ్ళని భవాని మాత కొలుస్తారు కానీ కొత్తగూడెంలో ప్రత్యేకంగా అమ్మ వారిని ఏనుగుపై ఊరేగిస్తారు. అందుకే అమ్మవారిని జై భేతాలి కె అని కొలవడం . ఈ అమ్మవారి దయతో అనేక మంది ఉద్యోగాలు సాధించారు మరి కొంత మంది విదేశాల్లో మంచి హోదాలో ఉన్నారు.

## - గద్వాల్ పవర్ స్టేషన్ లో జాబ్ వచ్చింది: సాక లక్ష్మణ్ కుమార్



నేను గత కొన్ని వేలుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్నాను అమ్మవారు కోరిన కోరికలు తీరుస్తున్నారని తెలిసి ఉద్యోగ బీటల్లో ఉన్న నేను అమ్మవారికి డిస్టర్బ్ నియమంతో పూజలు చేశాను ఇటీవల నాకు గద్వాల్ థర్మల్ పవర్ స్టేషన్ లో ఉద్యోగం వచ్చింది చాలా సంతోషంగా ఉంది అదేవిధంగా అనే యువకుడు సైతం కేటీపీఎస్ లో జాబ్ సాధించాడు.

## - సింగరేణిలో ఉద్యోగం వచ్చింది: శివకుమార్



కొన్ని సంవత్సరాల నుండి అమ్మవారికి సేవ చేసుకుంటున్నాను నేను ఎంతో కష్టపడి సింగరేణిలో జాబ్ కొట్టాలని ప్రయత్నిస్తున్న సమయంలో అమ్మవారి గురించి తెలుసుకున్నాను అమ్మవారి దయతో ప్రస్తుతం సింగరేణిలో ఉద్యోగం సాధించాను. అదేవిధంగా కేడీవీఎన్ ప్రసాద్ కేటీపీఎస్‌లో ఉద్యోగం వచ్చింది. కల్లూరి శివకుమార్ అనే యువకుడు టీచర్గా గోపి అనే ఒకడు సింగరేణిలో ఎలక్ట్రికల్ విభాగంలో ఉద్యోగం సాధించారు ఇదంతా అమ్మవారి చల్లని దీవెన వల్లనే జరిగింది. గుడి పూజారిగా విజయ్ ఉన్నారు.

అమ్మవారు పాలకమండలి సభ్యులు, సుబ్బారావు, పొలమూరి శీను, ఎ.శ్రీనివాస్, ఈశ్వర్, రఘు( రెడ్డి) పి. సురేష్, సురేష్, సుబ్రహ్మణ్యం, సాగర్, మురళి, తడ, సతీష్, రవి తదితరులు ఉన్నారు.





# స్థానిక ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరాలి..

- మోదీ పథకాలను ప్రజలకు చేరవేయండి..
- బూత్ స్థాయి నుండి విజయ యాత్ర ప్రారంభించాలి..
- జిల్లాలో అన్ని స్థానాల నుంచి బిజెపి పోటీ చేస్తుంది..
- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు



**ఖమ్మం అక్టోబర్ 05, ప్రభాతవార్త:**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ తన బలాన్ని నిరూపించి, ప్రతి గ్రామంలో కాషాయ జెండా ఎగరేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం ఖమ్మం జిల్లా బీజేపీ కార్యాలయంలో మండల, జిల్లా నాయకులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు.˝కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం ప్రతి కార్యకర్త బాధ్యత. గ్రామాల అభివృద్ధి కేంద్ర నిధులతోనే సాధ్యమవుతోందని,ఆ నిధుల విలువను ప్రజలకు తెలియజేయాలని సూచించారు.˝రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బీజేపీ జెండా ఎగరేయడం లక్ష్యంగా ప్రతి కార్యకర్త ముందుకు సాగాలని, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉందని,గ్రామీణ ప్రజలకు అందిస్తున్న పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేయాలన్నారు.˝వచ్చే ఎన్నికల్లో వార్డు సభ్యుల నుండి జిల్లా పరిషత్ చైర్మన్ వరకు బీజేపీ ఆధిపత్యం సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇవి రమేష్ బీజేపీ నేతలు గంట్యాల విద్యాసాగర్, వక్కలంక సుబ్రహ్మణ్యం, సన్నీ ఉదయ ప్రతాప్, మందడపు సుబ్బారావు, నున్న రవికుమార్ , పుల్లారావు యాదవ్, డాక్టర్ శీలం పాపారావు, నంబూరి రామలింగేశ్వరరావు, వీరెల్లి రాజేష్, వేల్పుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




# అనాద మృతదేహానికి అన్నం అంత్యక్రియలు

**ఖమ్మం అర్బన్ అక్టోబర్ 5 (ప్రభాతవార్త):**



అనాద మృతదేహానికి అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అన్న శ్రీనివాసరావు అంత్యక్రియలు నిర్వహించారు.ఇటీవల గత ఐదు రోజుల క్రితం ఖమ్మం రూరల్ పోలీస్ పరిధిలో బైపాస్ రోడ్ లో గుర్తు తెలియని వృద్ధుడు గుర్తుతెలియని వాహన ప్రమాదంలో మృతి చెందగా మృతదేహాన్ని పోలీసు వారు మార్చరీలో భద్రపరిచారు. మృతదేహం కొరకు ఎవరూ రానందున అనాథ మృతదేహం గా భావించిన పోలీస్ మృతదేహాన్ని దహన సంస్కారం చేయమని అన్నం ఫౌండేషన్ కి లిఖితపూర్వకంగా ఇవ్వగా పోలీసులు మార్చురి సిబ్బంది సమక్షంలో మృతదేహాన్ని మార్చలేనుండి స్వాధీనం చేసుకొని నగరంలోని బల్లేపల్లి వైకుంఠధామానికి తరలించి దహన సంస్కారం చేసిన అన్నం ఫౌండేషన్ ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య విద్యార్థి దేశ స్థాయిలో అవార్డును స్వీకరించడం అభినందనీయం

- శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్




**ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 5, ప్రభాతవార్త:**

ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో శనివారం జరిగిన ఖికౌశల్ దీక్షాంత్ సమారోహ్ఖి కార్యక్రమంలో శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగ విద్యార్థిని తాళ్లూరి పల్లవి కి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా అవార్డును ప్రదానం చేశారు.ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన అభినందన సభలో కళాశాల చైర్మెన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ ..పల్లవి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ విభాగంలో ఆల్ ఇండియా ట్రేడ్ టాపర్ గా ఎంపికై ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును అందుకుందని, దేశవ్యాప్తంగా నైపుణ్యాభివృద్ధి ఉపాధి అవకాశాల పెంపుదల కోసం ప్రధానమంత్రి ప్రారంభించిన కార్యక్రమంలో భాగంగా ఈ అవార్డులు ప్రదానం జరిగింద అని అన్నారు .శ్రీ చైతన్య విద్యార్థి దేశ స్థాయిలో అవార్డును స్వీకరించడం మా కళాశాలకు గర్వకారణంగా ఉంది అని, ఈ అవార్డు రావడం కళాశాల లోని మిగతా విద్యార్థులకు స్ఫూర్తి నిచ్చే అంశం అని అన్నారు. ఈ సందర్భంగా పల్లవి తల్లితండ్రులకు అభినందనలు తెలిపారు.కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. సాయిగీతిక మాట్లాడుతూ పల్లవి సాధించిన ఈ అవార్డు ఆమె కృషి కళాశాల అకాడెమిక్ ఎక్సలెన్సు ప్రతీక అని అన్నారు. కళాశాల డైరెక్టర్ శ్రీ విద్య మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో, కొత్త సాంకేతికతలను నేర్చుకుంటూ ముందుకు సాగితే అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ దాటగలరు అని దీనికి నిదర్శనం పల్లవి అని,శ్రీ చైతన్య ప్రతిష్ఠను దేశ స్థాయికి తీసుకెళ్ళింది అనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. లక్ష్మీ నారాయణ, అకాడమిక్ డీన్ డాక్టర్ వి సుదర్శన్, ట్రెనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, పాలిటెక్నిక్ ఇన్చార్జి సిహెచ్ కృష్ణ ప్రసాద్, ఏ. జీ. మ్ బ్రహ్మం వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ చిరంజీవి, డాక్టర్ ప్రణతి, డాక్టర్ జ్యోతి, శ్రీ కుమార్ పాల్గొన్నారు.

# సత్తుపల్లి మండలంలో 36,160 మంది ఓటర్లు

- మహిళా ఓటర్ల సంఖ్య 18,735 ఆదిక్యం...




**సత్తుపల్లి అక్టోబర్ 5 ప్రభాతవార్త :**

స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకటించడంతో అధికారులు ఎన్నికల ఏర్పాట్లు పై అప్రమత్తమయ్యారు. సత్తుపల్లి మండలంలో 36,160 మంది ఓటర్లుగాను ఇందులో పురుషులు 17,424, మంది కాగా మహిళా ఓటర్లు 18,735 మంది ఉన్నారు. పురుషులకన్నా మహిళ ఓటర్లుఅధికంగా ఉన్నట్లు అధికారులు లెక్కల ప్రకారం గా తెలిసింది. మండలంలో 21 గ్రామపంచాయతీలకు గాను పంచాయతీల వారీగా ఓటర్ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బెతుపల్లి గ్రామపంచాయతీలో2344 మంది ఓటర్లలో పురుషులు 1147మంది, మహిళలు 1197 మంది, బుగ్గపాడు లో 2001 మందికి గాను పురుషులు 955, మహిళలు 1046 మంది, చెరుకుపల్లిలో 1016 కి గాను పురుషులు 496, మహిళలు 519 మంది, గంగారం లో 3532 ఓటర్ల గాను పురుషులు1701, మహిళలు 1831 ఓటర్లు, గౌరు గూడెంలో 821 ఓటర్లకు పురుషులు392, మహిళలు 429 ఓటర్లు, కాకర్లపల్లి లో 3579 ఓటర్ల గాను పురుషులు 1724, మహిళా ఓటర్లు 1855, కిష్టాపురం 1612 ఓటర్ల గాను పురుషులు 800, మహిళా ఓటర్లు 812, కిష్టారం 2971 ఓటర్లకుగాను పురుషులు1452, మహిళా ఓటర్లు1519, కొత్తూరు 1094 ఓటర్ల గాను, పురుషులు 506, మహిళా ఓటర్లు 588, నారాయణపురం 1255 ఓటర్ల గాను, పురుషులు 597, మహిళా ఓటర్లు 658, పాకల గూడెం 920 ఓటర్లు గాను పురుషులు449, మహిళా ఓటర్లు 479, రామ గోవిందాపురం 777 ఓటర్ల గాను పురుషులు 376, మహిళా ఓటర్లు 401, రామానగరం 1651 ఓటర్ల గాను పురుషులు 807, మహిళా ఓటర్లు844, రేజర్ల 3141 ఓటర్ల గాను పురుషులు 1487, మహిళా ఓటర్లు 1654, సదాశివుని పాలెం లో 1326 ఓటర్ల గాను పురుషులు 643, మహిళా ఓటర్లు 683, సిద్ధారంలో 1431 ఓటర్ల గాను, పురుషులు 689, మహిళా ఓటర్లు 742, తాళ్లమడ 754 ఓటర్లకుగాను పురుషులు374, మహిళా ఓటర్లు380, తుంబూరులో 2219 ఓటర్ల గాను పురుషులు 1061, మహిళా ఓటర్లు 1158, రుద్రాక్ష పల్లె లో 2428 ఓటర్ల గాను పురుషులు 1164, మహిళా ఓటర్లు1264, రేగళ్లపాడులో 467 ఓటర్ల గాను, పురుషులు 216, మహిళా ఓటర్లు 251, యాతాల కుంటలో 821 ఓటర్లకు గాను, పురుషులు 388, మహిళా ఓటర్లు 433, మంది ఉండగా ,మండలంలో కాకర్లపల్లిపంచాయతీలోఅత్యధిక ఓటర్లు3579కాగా, అతి తక్కువ ఓటర్లుఉన్న పంచాయితీ రేగళ్లపాడు 467 మందిఉన్నారు.

## - ఎంపీటీసీ ఓటర్లు వివరాలు..

సత్తుపల్లి మండలంలో జడ్పిటిసి, ఎంపిటిసి ల సెగ్మెంట్లు వారీగా ఓటర్లు ఈ విధంగా ఉన్నాయి. మండలంలో మొత్తం 13 ఎంపీటీసీ సెగ్మెంట్లు ఉండగా అత్యధికంగా కాకర్లపల్లి ఎంపీటీసీ లో 3579 మంది ఓటర్లు ఉండగా, అతి స్వల్పంగా రామానగరం ఎంపీటీసీ సెగ్మెంట్లో 1651 మంది ఓటర్లు ఉన్నారు. సెగ్మెంట్లు వారీగా ఉన్న ఓటర్ల వివరాలు, చెరుకుపల్లి సెగ్మెంట్లో 2304 ఓటర్ల గాను పురుషులు 1100, మహిళా ఓటర్లు 1203, కిష్టారం సెగ్మెంట్లో 2971 ఓటర్ల గాను పురుషులు 1452, మహిళా ఓటర్లు 1519, కాకర్లపల్లి సెగ్మెంట్లు 3579 ఓటర్లకు గాను, పురుషులు 1724, మహిళా ఓటర్లు 1855, రుద్రాక్ష పల్లి సెగ్మెంట్లో 2428,ఓటర్లకుగ్గానుపురుషులు1164, మహిళా ఓటర్లు 1264, బొగ్గపాడు సెగ్మెంట్లో 2001 ఓటర్లు గాను పురుషులు955, మహిళలు 1046, రేజర్ల సెగ్మెంట్లో 4235 ఓటర్లకు గాను పురుషులు 1993, మహిళలు 2242, రామ గోవిందాపురం సెగ్మెంట్లు 1697 ఓటర్లకు కాను పురుషులు 825, మహిళలు 872, కిష్టాపురం సెగ్మెంట్లో 2867 ఓటర్లకు గాను పురుషులు 1397, మహిళలు 1470, సిద్ధారం సెగ్మెంట్లో 3578 ఓటర్ల గాను పురుషులు 1724, మహిళలు 1854, బేతుపల్లి సెగ్మెంట్లో 3098 ఓటర్ల గాను పురుషులు 1521, మహిళలు 1585, గంగారం సెగ్మెంట్లో 3532 ఓటర్ల గాను పురుషులు 1701, మహిళలు 1831, తుంబూరు సెగ్మెంట్లో 2219 ఓటర్ల గాను పురుషులు 1061, మహిళలు 1158, రామానగరం సెగ్మెంట్లో 1651 ఓటర్లు గాను పురుషులు 807, మహిళలు 844 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు ప్రకటించారు.

# మిషన్ భగీరథ పైపు లీకు దెబ్బతిన్న వరి పొలం...

- లబోదిబో అంటున్న రైతు..

**సత్తుపల్లి అక్టోబర్ 5 ప్రభాతవార్త:**



ఆరుకాలం చెమటోర్చి వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయానికి మిషన్ భగీరథ పైపునీరు ద్వారా వరి పంటను ముంచిన తీరు పట్ల రైతు లబోదిబోమంటున్నాడు. బేతుపల్లిగ్రామానికి చెందిన చెన్ను చంద్రయ్య అనే రైతుకు చెందిన సుమారు ఆరెకరం వరి పొలం చేతికొచ్చిన సమయంలో ఆదివారం జెవిఆర్ పార్కుసమీపంలో ఉన్న మిషన్ భగీరథ పైపు లీకై అట్టి నీరు సమీపంలోని వరి పొలంలోకి వేగంగా వెళ్లడంతో వరి నేలవాలి నీట మునిగిందని ఇట్టి పంట నీట మునగటం వల్ల దాదాపు 30 వేల రూపాయల పంటకు నష్టం వాటిల్లిందనిరైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైపులైను మరమ్మత్తుల పేరుతో నీటిని సంబంధిత శాఖ వారు పూర్తిగా తొలగించాల్సి రావడంతోఅట్టి నీరు వరి పొలంలోకి చేరి కోత దశకు వచ్చిన వరి పంట పూర్తిగా నష్టం జరిగిందని రైతు చంద్రయ్య ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. అధికారుల నిరక్ష్యం వల్ల చేతికొచ్చిన వరి పంట నీటిపాలైందని తమకు జరిగిన నష్టాన్ని న్యాయం చేయాలని రైతు కోరుతున్నాడు. ఈ విషయం పై మిషన్ భగీరథ డి ఈఅభిషేక్ను వివరణ అడగ్గా జేవిఆర్ పార్కు సమీపంలో ఉన్న పైపులైన్ లీక్ అవ్వటం వల్ల దాన్ని రిపేరు చేయటానికి పైపులో ఉన్న బురద నీరుని వదిలామని అట్టి నీరు పొలంలోకి వెళ్లిందని సోమవారం సంబంధిత జేఈని పంపి పరిశీలిస్తామని ఆదివారం ప్రభాతవార్తకు చెప్పారు.

## ఆర్మీ యువకుడికి ఘన సన్మానం

పినపాక, ప్రభాతవార్త, అక్టోబర్ 5:

మండల పరిధిలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన పొనగంటి వినయ్ ఆర్మీ ఉద్యోగానికి ఎంపికై విధులు నిర్వహిస్తున్నాడు. దసరా పండుగ సందర్భంగా తమ స్వగ్రామానికి రావడంతో గ్రామ యూత్ ఆధ్వర్యంలో ఆర్మీ ఉద్యోగిని ఆదివారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.గ్రామాల్లోని యువకులు ప్రభుత్వ పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబర్చి ఉద్యోగాలకు ఎంపిక కావడం హర్షనీయమని గ్రామస్తులు పొనగంటి వినయ్ ను అభినందించారు.యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ లక్ష్య సాధనకు కృషి చేయాలని వినయ్ యువతకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కొప్పుల లక్ష్మణ్,కొప్పుల రామనాథం,



మాటూరి నరసింహారావు, పొనగంటి రాంపండు, యర్రాళ్ల నాగరాజు, తోట కృష్ణ, ప్రభాకర్, చిరు, కృష్ణ బాబు, తోట ప్రవీణ్, రాజు పాల్గొన్నారు.




## శ్రీ భవానీమాతకు ప్రత్యేక పూజలు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 05 ః



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కొండాపురం సీఎస్‌పీ సమీపంలోని శ్రీభవానీమాత అమ్మవారికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దసరా ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా అమ్మవారికి పంచామృత అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఈ(సివిల్) ప్రవీణ్, జె.నవీన్‌కుమార్,



ఆంగోత్ మంగీలాల్, కుంటా రవికుమార్, గోవిందుల నాగేశ్వరరావు, గురుమూర్తి, శ్రీను, సాంబశివరావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కోల్‌డస్ట్ నివారణకు చర్యలు తీసుకోవాలి

**- మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 05 ః



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ–2 లక్కీక్రషర్ వద్ద కోల్‌డస్ట్ నివారణకోసం చర్యలు తీసుకోవాలని ఏరియా టీబీజీకేఎస్ వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు కోరారు. ఆయన ఆదివారం స్థానిక టీబీజీకేఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మణుగూరు ఏరియా పీకేఓసీ–2 లక్కీక్రషర్ నుంచి భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంటు (బీటీపీఎస్)కు కోల్‌సరఫరా చేసే కాంట్రాక్టర్, బొగ్గులోడింగ్ చేసే లక్కీక్రషర్ యాజమాన్యంవారు డస్ట్‌నివారణ కోసం ప్రత్యేకంగా వాటర్‌స్ప్రింక్లింగ్‌లు ఏర్పాటుచేయాలని, ఇందుకు ఏరియా అధికారులు ప్రత్యేకచర్యలు చేపట్టాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా కార్మికుల ఆరోగ్యంపట్ల నిర్లక్ష్యం వహిస్తున్నవారిపై యాజమాన్యం చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా సెకండ్, నైట్ షిఫ్ట్‌ల్లో డస్ట్ తీవ్రత ఎక్కువగా ఉంటుందని, అక్కడ పనిచేసే కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇప్పటికే అనేకమార్లు ఫిర్యాదుచేసినా పట్టించుకోవట్లేదన్నారు. ఇప్పటికైనా ఏరియా అధికారులు డస్ట్‌నివారణ కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## కమ్యూనిస్టులకు భవిష్యత్తు లేదు కాదు..

**- కమ్యూనిస్టులు లేకపోతే దేశ భవిష్యత్తు ప్రమాదకరం..**

**- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం**

బోనకల్, ప్రభాతవార్త :



దేశంలో కమ్యూనిస్టులకు భవిష్యత్తు లేదని కొంతమంది అంటున్నారని కానీ కమ్యూనిస్టులు లేకపోతే దేశ భవిష్యత్తు ప్రమాదకరములో పడుతుందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం ఆందోళన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ మాదినేని నారాయణ ద్వితీయ కుమారుడు, రిటైర్డ్ జడ్జి మాదినేని రాధాకృష్ణ దశదినకర్మ ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి తమ్మినేని వీరభద్రం, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నవతెలంగాణ మాజీ మేనేజర్ మన్నేపల్లి సుబ్బారావు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు, మాదినేని రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, జిల్లా సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, చింతలచెరువు కోటేశ్వరరావు, మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, మాజీ ఎంపీపీ తుళ్లూరు రమేష్ సిపిఎం మండల కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సునీత, గుడ్డురి ఉమ, పసుపులేటి నరేష్, కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు, మాజీ జెడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఐలు రాష్ట్ర నాయకులు ఏడునూతల శ్రీనివాసరావు బేబీ మూన్ విద్యాసంస్థల అధినేత కేసా వీరన్న, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడు కొమ్మినేని నాగేశ్వరరావు సిపిఎం నాయకులు గుడిపూడి వెంకటేశ్వర్లు, గుగులోత్ నరేష్, లక్ష్మీపురం మాజీ ఎంపీటీసీ కిలారు వెంకటేశ్వరరావు, లక్ష్మీపురం సొసైటీ అధ్యక్షులు మాదినేని వీరభద్రరావు తదితరులు రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో తమ్మినేని వీరభద్రం, పోతినేని సుదర్శన్ రావు, నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ మాదినేని రాధాకృష్ణ మాదినేని నారాయణ కుటుంబంలో పుట్టటం రాధాకృష్ణకు అదృష్టం అన్నారు. మాదినేని నారాయణ కుటుంబం నీతివంతమైన, విలువలకు కట్టుబడిన ఓ మంచి రాజకీయ కుటుంబం అన్నారు. పుట్టటం, చనిపోవడం ముఖ్యం కాదు, మధ్యలో జీవితం ఉందన్నారు. ఆ జీవితంలో మనం ఏ విధంగా జీవించామో అదే ముఖ్యమన్నారు. రాధాకృష్ణ తన జీవితాంతం సమాజంలో కీలక పాత్ర పోషించే జడ్జి వత్తిని సమర్థవంతంగా నిర్వహించారన్నారు. ప్రస్తుతం జరుగుతున్న రాజకీయాలు డబ్బు, పదవుల చుట్టూ తిరుగుతున్నాయన్నారు. ఇవి రాజకీయాలలో ఆందోళన కలిగించే అంశాలు అన్నారు. కమ్యూనిస్టు పార్టీలో కొనసాగటం సాధారణమైన విషయం కాదన్నారు. కమ్యూనిస్టు పార్టీలో అనుకున్నట్లు పదవులు, డబ్బులు రావు అన్నారు. కమ్యూనిస్టు పార్టీలో ఇవన్నీ ఆశించి పనిచేసే వారు తక్కువ, ఆశయాల కోసం పనిచేసే వాళ్లు ఎక్కువగా ఉంటారన్నారు. కమ్యూనిస్టు పార్టీలలో పదవులు అనేది ఓ చిన్న భాగం మాత్రమే అన్నారు. అటువంటి కుటుంబమే మాదినేని నారాయణ కుటుంబం అన్నారు. మాదినేని నారాయణ తన కుటుంబాన్ని మొత్తం సిపిఎం పార్టీలోనే నీతివంతమైన కుటుంబం గా తయారు చేశారన్నారు. కమ్యూనిస్టులు తాత్కాలికంగా బలంగా లేకపోవచ్చు, కానీ భవిష్యత్తు మాత్రం కమ్యూనిస్టులదేనని ఇది చరిత్ర చెబుతున్న నిజమన్నారు. డబ్బు, పదవుల కోసం జీవించటం కాదు సమానత్వం కోసం, ప్రజల కోసం జీవించాలన్నారు. ఆ విధంగా రాధాకృష్ణ జీవించారన్నారు. గతంలో ప్రతి కుటుంబం తన కుమారుడు, కుమార్తె ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ లో పని చేయాలని ఆశించే వారన్నారు. కానీ నేడు ఆ పరిస్థితి రాజకీయాలలో లేవు అన్నారు. ఇవే రాజకీయాలను ఆందోళనకు గురి చేస్తున్నాయన్నారు. ప్రజలకు సక్రమమైన మార్గాన్ని చూపించేది కమ్యూనిస్టులు మాత్రమేనన్నారు. అటువంటి కమ్యూనిస్టులను కొంతమంది హేళనగా మాట్లాడుతున్నారని భవిష్యత్తు వారికి ధీటుగా సమాధానం చెప్పే రోజు తొందర్లోనే వస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో మాదినేని రాధాకృష్ణ తండ్రి మాదినేని నారాయణ సోదరులు మాదినేని వీరభద్రరావు, మాదినేని రామచంద్రరావు, మాదినేని ప్రసాద్, మాదినేని రవి, పొన్నం జయమ్మ, కుమారుడు వంశీ, కోడలు స్నేహ, కుమార్తె కోక ప్రియాంక, అల్లుడు వెంకటేశ్వరరావు, కుటుంబ సభ్యులు, బంధువులు, ఆ గ్రామ సిపిఎం నాయకులు వల్లంకొండ సురేష్, నల్లమోతు నాగేశ్వరరావు, నల్లమోతు వాణి, తమ్మారపు లక్ష్మణ్, కళ్యాణపు శ్రీనివాసరావు, కొమ్ము శ్రీనివాసరావు, కోట కాటయ్య, మాజీ సర్పంచ్ కొమ్ము కమలమ్మ, కెవిపిఎస్ మండల కార్యదర్శి నోముల పుల్లయ్య, రాధాకృష్ణ మిత్రులు, వివిధ గ్రామాల నుంచి సిపిఎం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 05 ః



మణుగూరు లయన్స్‌క్లబ్ వారి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని హమాలీల కార్యాలయం నందు మెంటల్‌హెల్త్ అండ్‌వెల్‌బీయింగ్ కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించారు. ఈ నెల 12వరకు ఈ అంశంపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు క్లబ్‌అధ్యక్షులు షేక్ మీరాహుస్సేన్ తెలిపారు. అనంతరం హమాలీలకు ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జడ్‌సీ జోన్‌చైర్‌పర్సన్ ముత్తంశెట్టి నాగేశ్వరరావు, సెక్రెటరీ శ్రీనివాసరావు, సురేష్, అడబాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఉత్తమ గురువు అవార్డు గ్రహీత మోలాలి

కల్లూరు, అక్టోబర్ 05, ప్రభాతవార్త



కల్లూరు మండల పరిధిలోని పేరువంచ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మోలాలికి ఉత్తమ గురు అవార్డును జి.ఎస్.పి ఎడ్యుకేషన్ ట్రస్ట్ అధ్యక్షులు గంగవరపు మల్లేశం సభ్యులు విద్యారంగా ప్రతినిధులు అవార్డును అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా కరీంనగర్ లో అందించారు .ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ సమాజ స్ఫూర్తిగా మారిన గురువు ఉపాధ్యాయునిగా మంచి పేరు తెచ్చుకున్న గురువు పాఠశాలకు మౌలిక వసతులు కల్పించేందుకు ప్రముఖులతో విరాళాలను సమకూర్చి పాఠశాల అభివృద్ధికి పాటుపడుతూ, క్రమశిక్షణతో విద్య బోధన, పలు రంగాలలో విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ కల్పిస్తూ సమాజం పట్ల అవగాహన కల్పించుట తదితర అంశాలపై గ్రామీణ అవగాహన కల్పించడం చైతన్యవంతరం చేయడం లాంటి కార్యక్రమాలలో ముందుండడంతో ఈ అవార్డును అందించడం జరిగిందని పేర్కొన్నారు. దీంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోలాలిని మండలంలోని ప్రజాప్రతినిధులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు మండల విద్యాశాఖ అధికారి నివేదిత ఉపాధ్యాయ సంఘాలు వారిని హర్షిస్తూ అభినందించారు.

## నేడు కాంగ్రెస్‌పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 05 ః



నేడు పినపాక నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ముఖ్యకార్యకర్తలు, నాయకుల సమావేశాన్ని మణుగూరులోని గుట్టమల్లారం హనుమాన్ ఫంక్షన్‌హాలు నందు ఉదయం 10.30గంటలకు నిర్వహించనున్నట్లు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన ఆదివారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశానికి పినపాక నియోజకవర్గంలోని అన్నిమండలాల ముఖ్యనాయకులు, కార్యకర్తలు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని, ఈ సమావేశానికి డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య హాజరవుతారని ఆయన తెలిపారు.

# కట్టుబాటు దాటుతున్న గిట్టుబాటు ధరలు..!

- రైతుల వద్ద నుండి తక్కువ ధరకే కొనుగోలు
- అధిక ధరలకు విక్రయిస్తున్న కూరగాయల మార్కెట్ దుకాణదారులు
- కొనుగోలు కేంద్రాలు లేక గోస పడుతున్న రైతులు



**ఇల్లందు రూరల్, అక్టోబర్ 5 ప్రభాతవార్త :**

రైతుల వద్ద నుండి గిట్టుబాటు కే కొనుగోలు చేసిన ధరలు కట్టుబాట్లు దాటుతున్నాయి. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో ఇల్లందు మార్కెట్ కూరగాయల వ్యాపారస్తులకు నేరుగా తీసుకోవచ్చి షాపుల యజమానులు అడిగిన ధరలకే గిట్టుబాటు చేసుకుని విక్రయిస్తూ నష్టాల ఊబిలో కూరుకు పోతున్నారు. ఇదే కాకుండా వ్యాపారస్తులందరూ సిండికేట్ గా ఏర్పడి కూరగాయల మార్కెట్ కు వచ్చే కొనుగోలుదారులకు అధిక ధరలకు కూరగాయలను విక్రయిస్తూ నిలువు దోపిడీకి పాల్పడుతున్నారు. పండించింది రైతులు.. కొనుగోలు చేసేది కస్టమర్లు కానీ లాభం ఎటు చూసినా వ్యాపారస్తులదే కావడం గమనార్హం. రైతులు, కొనుగోలుదారుల ఇద్దరి అవసరాలను అవకాశంగా మార్చుకుంటూ మార్కెట్ వ్యాపారస్తులు డబ్బులు సంపాదిస్తున్నారు. ఏ దుకాణానికి వెళ్లిన సరే మార్కెట్ కమిటీ నిర్ణయించిన ధరలకే వ్యాపారస్తులు విక్రయించడం వలన చేసేదేమీ లేక అవసరమైన మేరకు కూరగాయలను కొనుగోలుదారులు తీసుకొని వెళ్తున్నారు. గతంలో రైతులు పండించిన పంటలను కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లి గిట్టుబాటు ధరలకు విక్రయించే వెసులుబాటు ఉండేది. కానీ నేడు కొనుగోలు కేంద్రాలు ఎక్కడ కూడా కనిపించకపోవడంతో రైతులతో పాటు సామాన్య ప్రజానీకం గోసపడుతున్నారు. చికెన్, మటన్, చేపల ధరలకు పోటీపడుతూ కూరగాయల ధరలు పలుకుతుండడంతో ఇంత ధరలు ఎందుకు పెరిగాయో అర్థం గాక సామాన్యులు విస్మయానికి గురవుతున్నారు. పేదలు మాత్రం కూరగాయలు కొనే పరిస్థితి కనబడడం లేదు. ఐదు రూపాయల తేడా అనుకుంటే పొరపాటే ఏకంగా ఇరవై నుండి ముప్పై రూపాయల వరకు తేడాతో కూరగాయల ధరలు పలుకుతున్నాయి అంటే అతియో శక్తి కాదు. టమాటా కిలో రూ 40 , చిక్కుడుకాయలు కిలో రూ 80, పచ్చిమిర్చి కిలో రూ 80,వంకాయ కిలో రూ 40 , బెండకాయ కిలో రూ 40 , బీరకాయ రూ కిలో 60 ,క్యాప్సికం కిలో రూ 80, క్యాబేజీ పువ్వు కిలో రూ 30 , క్యారెట్ కిలో రూ 80 , ములక్కాడలు ఒకటి 15, నుంచి 20 దాకా పలుకుతుంది. కూరగాయలు కొనాలంటే కొనుగోలుదారులకు చెమటలు పట్టిస్తున్నాయి. కాగా ప్రతి కూరగాయల షాపుల వద్ద కూరగాయల ధరల సూచిక బోర్డును ఏర్పాటు చేయాల్సి ఉండగా ఎవరు కూడా నిబంధనలు పాటించకపోవడం విచారకరం. ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టుగా ఉండడం ప్రజల నుండి పలు విమర్శలకు దారితీస్తుంది. అధికారులు స్పందించి కూరగాయల ధరలను నియంత్రించేలా చర్యలు చేపట్టి సామాన్యులకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రజల విజ్ఞప్తి చేస్తున్నారు.

## దశదిన కర్మకు హాజరైన ఎమ్మెల్యే కోరం



**ఇల్లందు రూరల్, అక్టోబర్ 5 ప్రభాతవార్త :**

దశదినకర్మ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరయ్యారు. ఆదివారం మండల పరిధిలోని మాణిక్యారం గ్రామపంచాయతీ దేశీయ తండా గ్రామంలో బానోత్ ర్నాజా దశదినకర్మ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం మాట్లాడుతూ ర్నాజా కుటుంబానికి అండగా ఉంటానని అధైర్య పడోద్దని భరోసాని ఇచ్చారు. ఏలాంటి సమస్య వచ్చినా తనను సంప్రదించాలని సూచించారు. అనంతరం మృతుడు కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, డీసీ సీ బీ డైరెక్టర్ జనగాం కోటయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆరె ్న కిరణ్, నాయకులు పూనెం సురేందర్, దండ గుల శివ, చెన్నూరి శ్రీను, కిన్నెర నరసయ్య, నెల్లూరు వెంకటేశ్వర్లు, మాగంటి అజయ్, బానోతు రాంబాబు, నాగంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోరం చొరవతో గుంతల మరమ్మతులు



**టేకులపల్లి, అక్టోబర్ 5, ప్రభాతవార్త:**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇల్లందు కొత్తగూడెం ప్రధాన రహదారి గుంతలమయమైన సంగతి తెలిసిందే. వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా దృశ్య స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య చొరవతో గుంతల మరమ్మతు ఆదివారం చేపట్టారు.మండల ప్రజలు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తూ అధ్వానంగా మారిన ఇల్లందు కొత్తగూడెం ప్రధాన రహదారికి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

## దొంగ ఓట్లతో బిజెపి అధికారంలోకి వస్తుంది

**ఓటు చోరీపై రాహుల్ గాంధీ నాయకత్వంలో ఉద్యమం చేపట్టాం**

**సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

దేశ వ్యాప్తంగా సమోదు చేసుకున్న దొంగ ఓట్లతో బిజెపి అధికారంలోకి వస్తుందని, ఇప్పటికైనా కేంద్ర ఎన్నికల సంఘం కళ్లు తెరవాలని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం కరీంనగర్ ఇందిరా చౌక్ వద్ద 64వ డివిజన్ నుండి సంతకాల సేకరణ ప్రారంభించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా స్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాల న్నారు. ఓటు చోరీని అరికట్టడంలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ నెల 17లోపు అన్ని డివిజన్లలో డివిజన్ల అధ్యక్షు దు,ఇంచార్జులు సంతకాల సేకరణ చేపట్టాలన్నారు.రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయ్యేంతవరకు ఇలాంటి కుట్రలను తిప్పి కొడుతామని ఓటు చాలా విలువైనదని బీజేపీ ఓట్ల దొంగతనానికి పాల్పడుతోందని ఆరోపించారు.డివిజన్ బాద్యుడు తిరుపతి ఆధ్వర్యంలో 64 డివిజన్ కు సంబంధించిన పి.పద్మ,కోమలత, మనీషా,ఆరిఫ్,వెన్నెల,సోహెల్ శివాని తదితరులు పత్రాలపై సంతకాలు చేశారని తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి రహ్మత్ హుస్సేన్,కొరివి అరుణ్ కుమార్,వెన్న రాజమల్లయ్య,బోనాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లెందు వార్త

**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**- మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్**

**ఇల్లందు రూరల్, అక్టోబర్ 5 ప్రభాతవార్త :**



బీఆర్ఎస్ గెలుపే లక్ష ్యంగా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఉమ్మడి చలసముద్రం గ్రామ పంచాయతీల ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం చెందిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇచ్చిన గ్యారెంటీలు అమలు కాకపోవడాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన బాకీ కార్డులను పంచి ప్రజలను చైతన్య పరచాలన్నారు. కాంగ్రెస్పై ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని, రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఇల్లందు పట్టణ ,మండల నాయకులు టీఆర్ఎస్ మండల అధ్యక్షులు శీలం రమేష్, ప్రధాన కార్యదర్శి ఖమ్మం పాటి రేణుక, ఉద్యమ నాయకులు దేవిలాల్ నాయక్ , నాయకులు దాస్యం ప్రమోద్, ఘాజీ, బండారి వెంకన్న, బండారి శ్రీనివాస్ బానోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.


## కోతులు వీధి కుక్కలను పట్టించే వారికే మా ఓటు

**టేకులపల్లి, అక్టోబర్ 5, ప్రభాతవార్త:** టేకులపల్లి మండలంలోని పలు గ్రామపంచాయతీలో కోతులు, వీధి కుక్కలు స్వైర విహారం చేస్తు ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తూ తీవ్రంగా విసిగిస్తున్నాయి.మండలంలోని కొన్ని గ్రామపంచాయతీలో అయితే రెండు దశాబ్దాలు పైగా కోతుల బెదద ఉంది,వృద్దులు, పిల్లలు,మహిళలు చేతిలో కర్ర లేనిది బయటకు వెళ్లే పరిస్థితి లేదు.ఇటీవల కోతి,కుక్క దాడులకు గురైన కేసులు ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రిలో అధికమవుతున్నాయి. పిల్లలు ఆరుబయట ఆడుకునే పరిస్థితి లేదు,ఇంటికి తలుపు వేయడం మరిచితే ఇంట్లోకి చొరబడి చేతికిందిన వస్తువులు ఎత్తకపోవడంతో పాటు ఇంటి లోని వస్తువులను చిందరవందర చేస్తున్నాయి. చేతిలో కవర్ కనిపిస్తే దాడులు చేస్తున్నాయి ప్రజలు ఇళ్ల నుంచి బయటికి రావాలంటే భయబ్రాంతులకు గురవుతున్నారు.కోతుల వలన ఇంటి పెరడులో కూరగాయలు, పూల మొక్కలను పెంచే పరిస్థితులు లేవు ఇంటి పరిసరాలు ఉండే నీడనిచ్చే పెద్ద వృక్షాలను సైతం ప్రజలు నరికి వేస్తున్నారు.ఊరికి అనుకోనున్న పంటచేనులో పంటను కూడా నాశనం చేస్తున్నాయి.కూరగాయలు, పండ్ల అమ్ముకునే చిరు వ్యాపారులు,దుకాణదారుల ఇబ్బంది వర్ణనాతీతం.కోతుల నుంచి రక్షణ కోసం గ్రామాల్లో ఇంటి చుట్టూ సోలార్ ఫెన్సింగ్ కూడా వేయిస్తున్నారు అంటే సమస్య ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవాలి.వానరులకు గ్రామాల్లో కుక్కలు తోడయ్యాయి ప్రజలను కరచమే కాక మేకలు,పశువుల పైన దాడి చేస్తున్నాయి.రోడ్లమీద పోయే వాహనాల వెంబటి పరిగెత్తడం,రోడ్లమీద కుక్కలు ఒకదానికి ఒకటి కరుచుకుంటూ ద్విచక్ర వాహనాల టైర్ల కింద పడి వాహనదారులు ప్రమాదాలకు గురికావడం సాధారణం అయిపోయింది.ముఖ్యంగా మాంసం దుకాణాల ముందు ఈ బెడద ఎక్కువగా ఉంది. కోతుల,కుక్కల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న ప్రజలకు మాత్రం శాశ్వత పరిష్కారం లభించడం లేదు అక్కడక్కడ గ్రామపంచాయతీ వారు కోతులను పట్టే కార్యక్రమం చేపట్టిన అది పూర్తిస్థాయిగా జరగడం లేదని ఈసారి జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కోతులు,కుక్కల సమస్య కూడా సామాజిక సమస్యనే గుర్తించి ప్రజలకు రక్షణ కల్పిస్తూ,కోతులు కుక్కలను పట్టించి శాశ్వత విముక్తి కలిగించే వారికే ఓటేయాలని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## కాంగ్రెస్ ఎంపిటిసి, జెడ్పీటిసి అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ

**దమ్మపేట, అక్టోబర్ 5 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సమక్షంలో మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య పాల్గొన్నారు. కాగా త్వరలో జరగనున్న జెడ్పీటిసి, ఎంపిటిసి ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పార్టీ తరఫున పోటీ చేయదలచిన పదవుల కోసం జత చేసిన ఫార్మాట్ల ద్వారా పలువురు ఈ సమావేశంలో దరఖాస్తులు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, టిపిసిసి జనరల్ సెక్రటరీ ధర్మారావు, నియోజకవర్గంలోని ఐదు మండలాల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## మంత్రి తుమ్మలకు పలువురు వినతి

**దమ్మపేట, అక్టోబర్ 5 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఆదివారం దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో కలుసుకొని పలు సమస్యలపై వినతిపత్రాలను అందజేశారు. తుమ్మల నివాసంలో తనను కలవడానికి వచ్చిన మంత్రి తుమ్మల ప్రజల నుండి వినతులు స్వీకరించి సమస్యలను తెలుసుకున్నారు. వారి యొక్క సమస్యలు పరిష్కారం అయ్యేవిధంగా చూస్తానని తుమ్మల హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు చీకటి రామారావు, కాసాని నాగప్రసాద్, మల్లేశ్వరరావు, అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.



## అమలు కాని రిజర్వేషన్లతో ఎన్నికలకు జాప్యం

**కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే బిసి రిజర్వేషన్ చట్టబద్ధత చేయాలి**

**మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి**

**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 5 (ప్రభాతవార్త):** ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న వార్డు మెంబర్, సర్పంచ్, ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలలో అమలుగాని రిజర్వేషన్లను ఆశ చూపి కాంగ్రెస్ స్థానిక ఎన్నికలను జాప్యం చేస్తుందని మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పేర్కొన్నారు. ఆదివారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ రిజర్వేషన్ల ఆశచూపి బీసీల నెత్తిన శఠగోపం పెట్టి హైకోర్టు సుప్రీంకోర్టులో కేసులు పెట్టిస్తూ ఆశావహులను తెలంగాణ ప్రజలను వంచిస్తూ మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం గా ఎట్టి పరిస్థితుల్లో కూడా ఎన్నికలు జరిగే అవకాశం లేదన్నారు. ఎందుకంటే హైకోర్టులో, సుప్రీంకోర్టులో ప్రజావాజ్యాలు కేసులు వేయడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కొంతమంది తోటి కేసులు వేయించి తెలంగాణ ప్రజలను నయవంచన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలు లేకుండా కుట్రబుద్ధితోటి కుతంత్రాల తోటి ఆడుతున్న నాటకం ప్రజలంతా గమనించాలన్నారు. ఈ కుట్ర కుతంత్రాల కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని, నిజంగా కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే బీసీల రిజర్వేషన్ చట్టబద్ధత చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

## జిల్లాకమిటీకి దరఖాస్తు సమర్పించిన కాంగ్రెస్‌నాయకులు

**జనగామ టౌన్, అక్టోబరు 5 (ప్రభాతవార్త):** జనగామ మండలంలోని పెంబర్తి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వివిధ స్థానాల్లో పోటీ కోసం జిల్లా కమిటీకి దరఖాస్తులు సమర్పించారు. వారు ఆదేశిస్తే స్థానిక ఎన్నికల్లో పోటీ చేసి అభివృద్ధికి పట్టం కడతామని, గెలుపే లక్ష్యంగా పోటీ చేసి కార్యకర్తల మద్దతు, ప్రజల దీవెనలతో గెలుస్తామని ధీమా వ్యక్తం



చేశారు. పెంబర్తి గ్రామ ఎంపీటీసీ స్థానానికి దరఖాస్తులు సమర్పించిన వారిలో జిల్లా నాయకులు గోదల వంశీధర్ రెడ్డి, వారి సతీమణి రమాదేవి, అలాగే రేపాల కోటేశ్వర రావు సతీమణి భార్గవి, సంకటి యాదగిరి జనగామ జడ్పీటీసీ స్థానానికి పోటీకి అవకాశం ఇవ్వాలని జిల్లా కమిటీకి దరఖాస్తులు సమర్పించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బండ్రు సిద్దులు, జిల్లా ప్రధాన కార్యదర్శి గొలుసుల దుర్గేష్, అంబాల పెద్ద సంపత్, చిన్న సంపత్, బండ ప్రభాకర్, ఆత్మకూరి స్వామి, సంకటి రామ్ చంద్రం, బస్వరాజు మల్లేష్, దొమ్మాట నరేష్, డి.రామ్, కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో యువకుడి మృతి

**వెంకటాపురం,(ప్రభాత వా**

వెంకటాపురం మండలం పాత్రపురం గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఎన్. నవీన్ (30) అనే యువకుడు ఆదివారం విద్యుత్ షాకు గురై మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. మధ్యాహ్నం సమయంలో ఇంట్లో ఉన్న ఫ్రిజ్ నుండి నీటి బాటిల్ తీసుకునేందుకు ప్రయత్నిస్తు న్నప్పుడు, ఒక్కసారిగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఆయనకు గట్టిగా షాక్ తగిలింది. ఎలుకలు ఫ్రిజ్ వైర్లను కొరకడంతో విద్యుత్ సరఫరా నేరుగా బాడీకి చేరినట్లు ప్రాథమిక సమాచారం. నవీన్ అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు నరేష్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ ఘటనపై వెంకటాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నరేష్ మరణంతో పాత్రపురం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## పేటలో భారీ వర్షం రాకపోకలకు అంతరాయం

**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 5 (ప్రభాతవార్త):** అశ్వారావుపేట మండలంలో ఆదివారం భారీ వర్షం పడిరది. ఒక్కసారిగా ఉరుములు,మెరుపులో గాలివాన బీభత్సం సృష్టించడంతో జనజీవనం స్తంభించిపోయింది. ఈ క్రమంలో మండలంలోని వినాయకపురం!! మామిళ్ళవారిగూడెం గ్రామాల మధ్య రోడ్డుకు అడ్డంగా గాలిప్రభావంతో చెట్టు విరిగిపడ్డాయి. దీంతో ఆ మార్గంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడిరది. వాహనదారులు ప్రత్యామ్నాయంగా ఆసుపాక మీదుగా వెళ్తున్నారు.




## దావత్ ఇద్దామా... వద్దా..!?

**- కోడ్ అమలులోకి వచ్చినా డైలమాలోనే ఆశావహులు**

**- రిజర్వేషన్ కలిసొచ్చినా పార్టీపట్ల సందేహాలు..!**

**రఘునాథపల్లి, అక్టోబరు 5 (ప్రభాతవార్త):** ఏమే.. ఎల్లన్న ఎట్లన్న రిజర్వేషన్ నీదిక్కే అచ్చే..... ఇంకేమున్నదే గెల్సుడుకూడా నువ్వే గెలుస్తవ్.... నువ్వుదుకకా మనోళ్లందరికీ దావతిచ్చెయ్యే.. అని దగ్గరోళ్లు అడుగుతుంటే ఆశావహులు మాత్రం ఎటూ చెప్పలే కపోతున్నారు.. ఇప్పటికే రిజర్వేషన్లు ఖరారైనా, ఎన్నికలకోడ్ అమలులోకి వచ్చినా.. ఇంకా డైలామాలోనే ఉన్నారు. ఈనెల 8న హైకోర్టు ఇచ్చేతీర్పు ఎట్లుంటదో, ఈ ఎన్నికలు కొనసాగుతయా.. లేక వాయిదా వేస్తారా..? అన్న కోణంలో ఆశావహులు ఆలోచిస్తున్నారు. రిజర్వేషన్ కలిసొచ్చినా.. పార్టీ తననే నిలబెడుతుందా.. లేక ఇంకొకరికి సీటిస్తుందా..? అన్న సందేహంతో ఉన్నవాళ్లూ దావత్‌లకు ఇంకా పచ్చజెండా ఊపడం లేదు. సర్పంచ్ ఎంపీటీసీనో.. ఏదైతేమున్నది.. ముందైతే అందరినీ తనవైపు తిప్పుకుందాం.. అనుకునే ఆశావహులు మాత్రమే దావత్‌ల ఏర్పాట్లు చేసుకుంటున్నారు. 8న ఏం తెలుతుందో!రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేష న్ల ఖరారు చేసింది. షెడ్యూల్ కూడా ప్రకటించింది. ఎన్నికల నోటిఫికేషన్ను మాత్రం ఈనెల 9న ఇవ్వనున్నట్లు పేర్కొంది. ఇందుకు బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అంశం హైకోర్టులో పెండింగ్లో ఉండటం, దీనిపై ఈనెల 8న తీర్పు వెలువడనుండమే కారణం. తీర్పు ఎలాఉంటుందో.. ఏం వస్తుందో.. తెలియదు. బీసీ రిజర్వేషన్లకు తామంతా మద్దతిస్తున్నామని చెబుతున్న ప్రతిపక్షాలు రాజ్యాంగ విరుద్ధంగా రిజర్వేషన్ల ప్రక్రియ తేలకుండా ఎలా ఎన్నికలకు వెళ్తారు...? లాంటి ప్రశ్నలూ వేస్తున్నాయి. అవికూడా ఆశావహులను గందరగోళంలో పెడుతు న్నాయి. ఇవిఅడగడమా... ఆగుదమా...!?హైకోర్టు తీర్పు వచ్చే దాకా ఆగడమా.. లేక ఇప్పటి నుంచే తమ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయాలంటూ పార్టీలను అడగడ మా.. అనే అంశాన్నీ ఆశావహులు తేల్చుకోలేక పోతున్నారు. రిజర్వేషన్ అనుకూలంగా వచ్చిన చోట ఇప్పటికే ఈసారి తమకే ఛాన్స్ అంటూ చాలామంది ప్రచారం చేసుకుంటున్నారు. తమ బలగం పెంచుకునేందుకు, అన్నివర్గాల మద్దతు దక్కించుకు నేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఇందులో భాగంగానే రఘునాథపల్లి మండలంలో చాలాచోట్ల దావత్లకూ ప్లాన్ చేసి పెట్టుకున్నారు. కానీ.. ఎక్కడో ఒకచోట కోర్టు తీర్పు ఎలావస్తుందో.. ఇదే రిజర్వేషన్ ఉంటుందో, ఉండదో.. లేక ఎన్నికలే వాయిదా పడతాయేమో.. అన్న అనుమానాలు ఆశావహులను ఇబ్బంది పెడుతున్నాయి.దావత్ ఐతే ఇచ్చేద్దాం...జెడ్పీటీసీ, సర్పంచ్, ఎంపీటీసీ స్థానాల కోసం పోటీ పడాలనుకునే ఆశావహులకు రిజర్వేషన్ల ఖరారు నుంచే తమ మద్దతుదారుల ఒత్తిడి పెరుగుతోంది. అన్నా.. ఈసారి ఊళ్ల మనమే చూసుకోవాల్నే.. అంటూ మద్దతు దారులు వెంటపడుతున్న దాఖలాలు కనిపిస్తున్నాయి. ఇలాంటి సందర్భాల్లో రాక రాక.. ఎన్నికల రిజర్వేషన్ ప్రకటన అచ్చే.. ఇగ ఊళ్ల ఆగుతరా.. పెద్దరికానికన్నా దావతియ్యవడతది అంటూ చాలామంది నేతలు, నాయకులు, ఆశావహులు దావత్‌కు సిద్ధమవుతున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**తరిగొప్పుల, అక్టోబరు 5 (ప్రభాతవార్త):** తరిగొప్పుల మండలంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలుర పాఠశాలలో 2003–04 పదవ తరగతికి చెందిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వవిద్యార్థులు 22సంవత్సరాల తర్వాత కలుసుకొని క్రితం చదువుకున్న స్మృతులను నెమరు వేసుకున్నారు. ఆనాటి గురువులను సాదరంగా వేదికపైకి ఆహ్వానించి పూజించారు. అనంతరం ఉపాధ్యాయులను పూలదండలతో, శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను ఒకరికొకరు అందజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, శ్రీనివాస్, వెంకయ్య, అఫ్జల్, గ్రేస్ అమ్మ, సబితా, మమత, అరుణ శ్రీ, వినోలియా, కల్పన, ఆంజనేయ చారి, బిక్షపతి, వేణుగోపాల్, సత్యనారాయణ, పూర్వ విద్యార్థులు సంపత్, రాజు, ప్రశాంత్, మహేందర్, తిరుపతి, సతీష్, కుమార్, రమేష్, వేణు, కార్తీక్, రాజు, రవి, శ్రీనివాస్, మధుకర్, ప్రశాంత్, భవాని, మమత, స్వాతి, స్వప్న, రమ్య, అనిత, సునిత,రమా, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ఆసక్తికరంగా మారిన స్థానిక సంస్థల ఎన్నికలు

## మారిన రిజర్వేషన్ స్థానాలు ఎన్నికల బరిలో కాంగ్రెస్ పార్టీలోనే తీవ్ర పోటీ ఎమ్మెల్యేకు జడ్పిటిసి సీటు కోసం 11 మంది దరఖాస్తులు

కారేపల్లి అక్టోబర్ 5 ప్రభాతవార్త




స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్డ్ విడుదల చేయడంతో సింగరేణి మండలంలో ప్రధాన రాజకీయ పార్టీలు తమ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు ప్రారంభించారు. తాము పోటీ చేసే స్థానాల ఎంపికపై దృష్టి సారించారు. గ్రామాల్లో ఎన్నికల సందడి దసరా పండుగతో మరింత ఊపందుకున్నది. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా, షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరగవనే అనుమానాలున్నా.. ఊరూరా జోరును పెంచింది. ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్, వార్డుల స్థానాల రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఆశావహులు ఇప్పటినుంచే తాము పోటీ చేస్తున్నామని ఓటర్లను కలిసి ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ఈ సారి స్థానిక సంస్థల ఎన్నికలు అధికార కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్కు ప్రతిష్టాత్మకమే. కాగా కొన్ని పంచాయితీలలో బలంగా ఉన్న స్థానాల్లో సిపిఎం సిపిఐ అభ్యర్థులు పోటీ చేసేందుకు శాఖ సమావేశాలను నిర్వహిస్తున్నారు. సాధారణంగా అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికలు అనుకూలంగా ఉంటాయని భావిస్తుంటారు. అయితే ముఖాముఖీ పోటీలో ఉన్నప్పుడు మాత్రమే ఇలాంటి వాదనలు వర్తిస్తాయి. ఇటీవల కాలంలో జరిగిన రాజకీయ పరిణామాలతో మూడు పార్టీలో పోటాపోటీగా ప్రజల్లోకి వెళుతున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంది. ఈ రెండు పార్టీలకు దీటుగా బీఆర్ఎస్ కూడా ముందు వెళ్తుంది. క్షేత్రస్థాయిలో ఎవరి బలం ఎంత అనేది స్థానిక సంస్థ ఎన్నికల్లో తెలుస్తుంది. క్షేత్ర స్థాయిలో ఉన్న బలాల కోసం ఈ ఎన్నికలను మూడు పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. ప్రధానంగా జడ్పిటిసి ఎన్నికకు సంబంధించి ప్రధాన రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు ఎన్నికల బరిలో దిగేందుకు తమ ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీకి సంబంధించి వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ కు శుక్రవారం 11 మంది అభ్యర్థులు పోటీలో ఉంటామని దరఖాస్తు చేసుకున్నట్టు విశ్వసనీయంగా తెలుస్తుంది. అదేవిధంగా ఎంపీపీ స్థానానికి కూడా అధికార కాంగ్రెస్ పార్టీలోనే తీవ్ర పోటీ నెలకొంది. గతంలో ఉన్న రిజర్వేషన్లు మారిపోవడంతో జనరల్ స్థానాల్లో బరిలోకి దిగేందుకు ప్రముఖ నేతలు సమీపంలోని ఎంపీటీసీల జనరల్ స్థానాల వైపు మొగ్గు చూపుతున్నారు. టిఆర్ఎస్ బిజెపి పార్టీలు మాత్రం ఈనెల 8వ తేదీ వరకు కోర్టు నిర్ణయం ఎలా ఉంటుందో వేచి చూసే ధోరణిలో అభ్యర్థుల ఎంపికను నిర్ధారించలేకపోతున్నాయి..




## మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులుగా గుడ్ల వెంకటేశ్వరరావు



ఏన్కూరు,అక్టోబర్ 05, ప్రభాత వార్త

:ఏన్కూరు మండలం మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులుగా గుడ్ల వెంకటేశ్వరరావు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆదివారం మండల కేంద్రమైన ఏన్కూరులో గుడ్ల వెం కటేశ్వరరావు నివాసం నందు సంఘం గౌరవ అధ్యక్షులు బస్మాంగి నాగేశ్వరరావు అ ధ్యక్షతన ఏనుకూరు మెడికల్ అసోసియేషన్ మండల మహాసభ నిర్వహించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు గుడ్ల వెంకటేశ్వరావు మాట్లాడుతూ..మండలంలో మొత్తం 25 మెడికల్ షాపులు ఉన్నాయని అన్ని షాపులు ప్ర భుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని,ప్రజలకు నాణ్యమైన మందు లు అందించే దానికోసం ప్రతి ఒక్కరు ప్రయత్నం చేయాలని ఆయన కోరారు. ఎక్కు వ డిస్కౌంట్ వస్తుందని నాణ్యతలేని మందులను ప్రజలు కొనుగోలు చేయడం వల్ల ప్రజల ఆరోగ్యాలు దెబ్బతినే అవకాశం ఉందని నాణ్యమైన మందులను కస్టమర్లుల అడిగి తీసుకోవాలని ఆయన అన్నారు.అదేవిధంగా మెడికల్ అసోసియేషన్ మండ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రజలకు ఉపయోగపడే విధంగా మెడికల్ క్యాంపులు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కమిటీ ఏకగ్రీవ ముగా తీర్మానం చేయడం జరిగిందని అన్నారు.ఏన్కూరు, జన్నారం,నాచారం,బుర ద రాఘవాపురం,తిమ్మారావుపేట గ్రామాలకు చెందిన మెడికల్ షాప్ యజమాను లు సమావేశానికి హాజరయ్యారు.గౌరవ అధ్యక్షులుగా బస్మాంగి నాగేశ్వరరావు, ప్ర ధాన కార్యదర్శిగా పాలెపు పాపారావు, కోశాధికారిగా దొడ్డ శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులుగా జవ్వాజి శ్రీనివాసరావు, కోపిల రామారావు, షేక్ హుస్సేనుద్దీన్, షేక్ అ న్వర్, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి.మోహన్,బి.శ్రీనివాసరావు,వంశీకృష్ణ,షేక్ పెంటు సాహెబ్, షేక్ జానీ, తుమ్మలపల్లి మధు, ఉపేంద ర్ తదితరులు పాల్గొన్నారు.

## మాణిక్కమ్మ దశ దిన కర్మకు హాజరైన మంత్రి

ఏన్కూరు,అక్టోబర్ 05, ప్రభాత వార్త



:మండల పరిధిలోని నాచారం గ్రామానికి చెందిన తోట రాధా కృష్ణ తల్లి మాణిక్యమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది.ఆదివారం ఆమె దశ దినకర్మకు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ హాజరై మాణిక్కమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భముగా కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారి కుటుంబ సభ్యులకు ప్ర గాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్,గుత్తా వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వర రావు,మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోతు లచ్చిరాం నాయక్, వైస్ చైర్మన్ మల్కం గంగులు,మాజీ ఎంపీటీసీ మేడా ధర్మారావు, మాజీ ఎంపీపీలు ఆరెం వరలక్ష్మి ,ముక్తి వెంకటేశ్వర్లు,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శోభన్ నాయక్,వైరా మార్కెట్ క మిటీ చైర్మన్ బోళ్ల గంగారావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు స్వర్ణ నరేందర్,టి డిపి మండల అధ్యక్షుడు జాస్తి జనార్ధన్,మాజీ మండల అధ్యక్షుడు కొనకంచి రామ కృష్ణ, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,మండల నాయకులు బానోతు రామారావు,తాళ్లూరి అప్పారావు,ఎంబ్రాతి శ్రీను,ఆరెం రామయ్య,కొప్పుల ప్రభావతి రెడ్డి,వాసిరెడ్డి వెంకటేశ్వర్లు,మాదినేని అశోక్,వేముల రమేష్ బాబు,ఒక్కం తుల నాగార్జున,పమ్మి అశోక్,నవీన్, ఎంబ్రాతి సాయి,పంతగాని నరేష్, నరసింహా రావు,నిమ్మల నాగేశ్వరరావు,నిమ్మల నరేందర్,నాగరాజు,శివ, సేవియా,సురేష్ త దితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయాలి

నెక్కొండ, అక్టోబర్ 5, ప్రభాతవార్త

పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయదటనవ ట్రస్మా వరంగల్ జిల్లా అధ్యక్షులు చల్లా నాగార్జునరెడ్డి ఆదివారం ఒక ప్రకటణ కోరారు. గత మూడు సంవత్సరాల నుండి వరంగల్ ఉమ్మడి జిల్లాలో 32 స్కూల్స్, 3500 మంది విద్యార్థులకు ఎలాంటి స్కాలర్షిప్ మంజూరు చేయకున్నా విద్యార్థినీ విద్యార్థుల విద్యకు ఆటంకం కలగకుండా అనేక రకాల అప్పులు చేస్తూ, బ్యాంకులలో బంగారం తాకట్టు పెట్టి భవన అద్దెలు కట్టుకుంటూ విద్య, వసతి,భోజనము, విద్యార్థిని విద్యార్థులకు అందించడం జరిగిందన్నారు. అంతేకాకుండా బట్టలు, పుస్తకాలు వివిధ స్టేషనరీ సంబంధించినటువంటి, సామాగ్రి అందించడం జరిగిందన్నారు. ఇంతవరకు అనేక ఆర్థిక ఇబ్బందులతో నడిపించడం జరుగుతుందన్నారు. ఈ స్కాలర్షిప్స్ మంజూరు కాకపోవడం వలన ఆర్థిక ఇబ్బందులని భరించలేక ఒకరిద్దరూ కరస్పాండెంట్లు ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని, భవన అద్దెలు చెల్లి చెల్లించకపోవడం వలన భవన యజమానులు పాఠశాలకు తాళాలు వేయటం, ఇలా కొన్ని పాఠశాలలు మూతపడ్డాయన్నారు.ఈ విషయంపై అనేకసార్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి, ఎస్సీ, ఎస్టీ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కి, అనేకసార్లు విన్నవించడం జరిగిందన్నారు.

## కాంగ్రెస్ నాయకురాలికి మాతృ వియోగం

కారేపల్లి అక్టోబర్ 5 ప్రభాతవార్త:



మండల కాంగ్రెస్ నాయకురాలు, సీతారామ హోటల్ యజమాని, అంబేద్కర్ సేన జిల్లా కో కన్వీనర్ పప్పుల నిర్మల మాతృమూర్తి జంగం వెంకటమ్మ ఆదివారం అనారోగ్యంతో పుల్లూరు గ్రామంలో మరణించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు,మల్లెల నాగేశ్వరరావు,గుగులోత్ సంతోష్ లు వెంకటమ్మ భౌతిక కాయానికి పూలతో నివాళులు అర్పించి, పప్పుల నిర్మలను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు

## తండ్రికి, సోదరికి గుడి కట్టించిన తనయుడు

కారేపల్లి అక్టోబర్ 5 ప్రభాతవార్త



గంగారం తండాలో తండ్రి నునావత్ మోతిలాల్, సోదరి డాక్టర్ అశ్విని కి మోతిలాల్ తనయుడు నునవత్ అశోకు గ్రామంలో గుడి కట్టించి, గుడిలో విగ్రహాల ప్రతిష్ట చేశాడు. తల్లి నేజీ తో కలిసి ఆదివారం విగ్రహాలను ఆవిష్కరించారు. గత సంవత్సరంసింగరేణి మండలం గేటు కారేపల్లి గ్రామపంచాయతీ గంగారం తండాకు చెందిన యువ సైంటిస్ట్ నూనావత్ అశ్విని,తండ్రి నూనావత్ మోతిలాల్ లు!! మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం వద్ద సెప్టెంబర్ ఒకటవ తేదీ ఆదివారం ఉదయం ఆకేరు వాగులో గల్లంతయ్యారు. మధ్యాహ్నం వరకు అశ్విని మృతదేహం లభ్యం కాగా, రెండవ తేదీన మోతిలాల్ మృతదేహం లభ్యమైంది. తమ కుటుంబ సభ్యుల జ్ఞాపకాలను మరువలేక మృతి చెందిన మోతిలాల్, అశ్విని పేరు మీద ఆమె సోదరుడు అశోక్ ఈ ఆలయం ఏర్పాటు చేసి, తల్లితో కలిసి విగ్రహాలను ఆవిష్కరించారు. ఆలయం ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## 12 అడుగుల పొడవునా పెరిగిన బెండకాయ మొక్కలు



కామేపల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త :

ఊట్కూరు లెనిన్ నగర్ బీసీ కాలనీ లో మాజీ ఉప సర్పంచ్ షేక్ హుస్సేన్ ఇంటి ఆవరణంలో బెండకా య మొక్కలు 12 అడుగుల పొడవునా పెరిగి చూపర్లను ఆకట్టుకుంటున్నాయి. కూరగాయల పెంపకం కొరకు వేసిన బెం డకాయ విత్తనాలు మొలకెత్తి ఏపుగా సుమారు 12అడుగు వరకు పెరిగి కాలనీ వాసులను,గ్రామస్థులను ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి.అట్టి బెండకాయ మొక్కలను చూసేందుకు స్థానికులు,ముఖ్యంగా మ హిళలు,రైతులు ఆసక్తిని ఎంతగానో కన పరుస్తున్నారు.

## ప్రజా పోరాటాలే ఆయుధంస్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి




కారేపల్లి : అక్టోబర్ 5 ప్రభాతవార్త

ప్రజా పోరాటాలే సీపీఐ(ఎం) ఆయుధమని ప్రజల కోసం పనిచేసిన వారిని గెలిపించుకునే చైతన్యం ప్రజలకు రావాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే నరేంద్ర, కెవిపిఎస్ జిల్లా నాయకులు తలారి దేవప్రకాష్ అన్నారు. కారేపల్లి భాగం రామనర్సయ్య భవన్ లో ఆదివారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ అధికారం ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన నిలబడి వారు సమస్యలు పరిష్కరించే సత్తా సీపీఐ(ఎం) కు ఉందన్నారు. ప్రజా ప్రతినిధులుగా సీపీఐ(ఎం) బలపరిచిన వ్యక్తులతో నీతివంతమైన పాలన, పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. సీపీఐ(ఎం) ప్రాతినిధ్యంతో గతంలో పోడు హక్కులు, అభివృద్ధి పనులు సాధించుకున్నట్లు, సామాన్యులకు రక్షణ ఉన్న విషయం గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కలిసి వచ్చే పార్టీలతో పొత్తు తో ముందుకు పోతామని, పొత్తులు లేకున్నా ఒంటరి పోరాటంతో సత్తా చాటేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని కోరారు. సింగరేణి మండలం లో 8 ఎంపీటీసీలు 16 గ్రామ పంచాయతీలలో పూర్తి బలం ఉందని, దానికి అనుగుణంగా ఎన్నికలలో పోటీకి అభ్యర్థుల ఖరారు చేస్తున్నట్లు తెలిపారు.

## మండలంలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

ఇనుగుర్తి అక్టోబర్ 5 ప్రభావతవార్త

వ్యక్తి నిర్మాణం హిందూ సంఘటన కోసమే ఆర్ఎస్ఎస్ వంద సంవత్సరాలుగా ప్రయత్నిస్తుందని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మహబూబాబాద్ జిల్లా ప్రచారక్ తిర్లాపురం సందీప్ అన్నారు మండలంలోని చిన్న ముప్పారం గ్రామంలో ఆదివారం ఆర్ఎస్ఎస్ శతాబ్ది



ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1925 సెప్టెంబర్ 27 విజయదశమి రోజు మహారాష్ట్రలో డాక్టర్ కేశవ్ బలరాం హెడ్గేవార్ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రారంభించి 100 సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా శతాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నామని హిందుత్వ పరిరక్షణ అఖండ భారత నిర్మాణం వైపు ఆర్ఎస్ఎస్ కార్యక్రమాలు నిర్వహిస్తూ స్వయం సేవకులను తయారు చేస్తూ దేశభక్తులుగా నిర్మాణం చేస్తుందని అంతేకాకుండా ప్రజలకు సేవ చేస్తూ పేదల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు కృషి చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కాలేరు నేతాజీ, జిల్లా నాయకులు భోగ అనిల్,గుండ సునీల్, మండల ప్రధాన కార్యదర్శి కామినేని బాలరాజు,గోనె శ్రీనివాస్, రాజు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి...

తొర్రూరు అక్టోబర్ 05 ప్రభాతవా

స్థానిక సంస్థల ఎన్నికలకు ఏ ఆటంకం లేకుండా సజావుగా ఎన్నికలు జరిపి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సామాజికవేత్త, సాహితీవేత్త దొనికెన కుమారస్వామి డిమాండ్ చేశారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీలకు ఎనలేని మేలు చేసేది మేమేనని గొప్పలు చెప్పుకుంటున్నారని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశం కోర్టు పరిశీలనలో ఉండగా తన ఇష్టారాజ్యంగా రిజర్వేషన్లను నిర్ణయించి ఎలక్షన్ కమీషన్ తో ఎన్నికల షెడ్యూలును ప్రభుత్వం విడుదల చేయించిందన్నారు. రిజర్వేషన్ల కేటాయింపుపై ఎవరూ కోర్టుకు వెళ్ళకపోయినా, ప్రభుత్వమే కేసులు వేయించి ఎన్నికలను ఆపే ప్రయత్నం చేస్తుందని అన్నారు రాష్ట్రంలో తీవ్రంగా నెలకొన్న ప్రభుత్వ వ్యతిరేకత కారణంగా ఫలితాలు తమకు ప్రతికూలంగా ఉంటే ప్రభుత్వ మనుగడకు ముప్పు కలగవచ్చని భావించి ఎన్నికలను నిర్వహించేందుకు ప్రభుత్వం భయపడుతున్నదని దొనికెన ఎద్దేవాచేశారు. ప్రభుత్వం సరియైన నిర్ణయం తీసుకొని వెంటనే ఎన్నికలు నిర్వహించి, స్థానిక సంస్థలను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని వేడుకున్నారు.



## యాదవ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వినోద్.

తొర్రూరు అక్టోబర్ 06 ప్రభాతవా

య్తాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తొర్రూరు పట్టణానికి చెందిన బసన బోయిన వినోద్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు హైదరాబాదులోని జహీరాబాద్ ప్రెస్ క్లబ్ లో ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వినోద్ యాదవ్ మాట్లాడుతూ యాదవుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. తనకు ఈ పదవి అప్పగించడం సంతోషంగా ఉందన్నారు. తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించిన రాష్ట్ర,జిల్లా



# స్థానికంలో నయా జోష్...!

### ముందుకొస్తున్న యువత రిజర్వేషన్ లదే డైలమా !

### పాత పద్ధతియా... కొత్త పద్ధతియా?

### అయోమయంలో ఆశావాహులు

( పరకాల ప్రభాత వార్త )

పల్లె ప్రాంత రాజకీయంలో నయా జోష్ రాజుకుంది. యువతి యువకులు రిజర్వేషన్ ల మేరకు ఎన్నికల బరిలో దిగడానికి సన్నద్ధులవుతున్నారు. ఇప్పటికే పరకాల ప్రాంత గ్రామాలలో యువత తన విజయ రంగం సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. దసరా,దీపావళి పండుగలు స్థానిక ఎన్నికలకు ఆసరాగా అభ్యర్థులు పావులు కదుపుతున్నారు. ఇప్పటికే దసరా పండుగ వేడుకల్లో విందులు చేసుకోవడం గమనార్హం. అలాగే రానున్న దీపావళి పండుగ కూడా అభ్యర్థుల పాలిట వరంగా మారనుంది. పండుగల పూట ఎన్నికల సందడి భలే హడావుడి అన్న చందంగా మారిందని గ్రామస్తులు చెబుతున్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రధాన పార్టీలు ఈ స్థానిక ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా పరిగణలోకి తీసుకుంటున్నాయి. దీనినే ఆయా పార్టీలు జీవన్మరణ సమస్యగా భావిస్తున్నట్లు విషదమవుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఎంతో నిరీక్షణ తరువాత...గ్రామ పంచాయతీ, స్థానిక సంస్థల పాలకవర్గాల పదవీ కాలం రెండేళ్ల కిందటే ముగిసింది. చాలా కాలం నుంచి ఈ ఎన్నికల నోటిఫికేషన్ అభ్యర్థులు ఎదురుచూస్తున్నారు. ఎంతో నిరీక్షణ తరువాత ఎట్టకేలకు షెడ్యూల్ రిలీజ్ కావడంతో అభ్యర్థులంతా అలెర్ట్ అయ్యారు. ఎత్తులకు పైఎత్తులు వేసే విధంగా ఓటర్ దేవుళ్లను, బడా నాయకుల ఆశీర్వాదాలు ఎలా అందుకోవాలనే సమాలోచనలో ఆశావాహులు నిమగ్నమయ్యారు. ఒకపక్క దసరా, దీపావళి పండుగ హడావిడి మరోపక్క ఎన్నికల హడావిడితో గ్రామాల లో గత రెండు మూడు రోజులుగా ప్రత్యేక పరిస్థితులు కనిపిస్తున్నాయి. అయితే స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు కొందరిని నిరాశ పర్చగా.. మరి కొందరికి కొత్త ఆశలు రేకెత్తించాయి.ఆందోళనలో ఆశావహులు...యువత ఉత్సాహంగా ఎన్నికల్లో పోటీ చేస్తామని చెబుతుండడంతో అన్ని పార్టీలలో పెద్ద లీడర్లుగా కొనసాగుతున్న వారు, కొత్తగా పోటీ చేయాలనుకుంటున్న వారు ఆందోళనకు గురవుతున్నారు. సర్పంచ్‌లుగా,ఎంపీటీసీలుగా పోటీ చేసేందుకు అస్త్రాలను సిద్ధం చేసుకుటున్న వారికి ఈసారి ఎన్ని డబ్బులు ఖర్చు చేసినా పోటీ మాత్రం యువకులతో తీవ్రంగా ఉండనున్నట్లు మాత్రం స్పష్టమవుతోంది. యువకుల నుంచి పోటీ తప్పదని స్పష్టం కావడంతో రాజకీయాల్లో కొనసాగుతున్న ఆశావహులు గ్రామాల్లో విందు రాజకీయాలు, ఓదార్పు రాజకీయాలను మొదలుపెట్టారు. మొదలైన ప్రచారం...స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఆశావహులు అప్పుడే ప్రచారం ప్రారంభించారు. తమ సన్నిహితులు, నమ్మకస్తులను కలిసి ఎన్నికల్లో పోటీ చేయాలన్న ఆకాంక్షను వెలిబుచ్చుతున్నారు. తనకే మద్దతు ఇవ్వాలని అభ్యర్థిస్తున్నారు. మరోవైపు, గ్రామంలో సేవా కార్యక్రమాలు సైతం ప్రారంభించారు. ఎవరైనా చనిపోతే లేకపోతే అనారోగ్యంతో బాధ పడుతుంతే వాళ్ల ఇళ్లకు వెళ్లి పరామర్శించడం, ఆర్థికంగా ఎంతో కొంత సహాయం చేయడం చేస్తున్నారు. ఏ సమస్య వచ్చినా అక్కడ వాలిపోయి హడావుడి చేస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ రావడంతో పల్లెల్లో ఫ్లెక్సీల కోలాహాలం కూడా పెరిగిపోయింది. ఎక్కడ చూసినా ఆశావాహుల ఫోటోలతో కూడిన ఫ్లెక్సీలు వెలిశాయి. బతుకమ్మ, దసరా, దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ వాడవాడలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. మొత్తంగా ఏదో విధంగా జనంలో ఉంటూ, వారి దృష్టిని ఆకర్షించే ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు.

## ఎన్నికల్లో పోటీ చేసేందుకు దివ్యాంగులకు అవకాశం కల్పించండి

### టీడీజేఏసీ కన్వీనర్ పసుపులేటి వెంకట చలమయ్య వెల్లడి

నేలకొండపల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు దివ్యాంగులకు అవకాశం కల్పించాలని టీడీజేఏసీ కన్వీనర్ పసుపులేటి వెంకట చలమయ్య వివిధ రాజకీయ పార్టీల నాయకులను అభ్యర్థించారు. ఈ మేరకు ఆదివారం నేలకొండపల్లి నందు బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజేపి, టిడిపి పార్టీల మండల కమిటీ అధ్యక్షులు, ఆయా పార్టీల ముఖ్య నాయకులను ఆయన కలిసి వినతి పత్రం అందజేశారు. నాచేపల్లి గ్రామ సర్పంచ్ పదవికి టీడీజేఏసీ తరఫున అభ్యర్థిగా దివ్యాంగురాలు ధరావత్ సుజాతను ఎన్నికల బరిలో నిలిపే ందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా టీడీజేఏసీ కన్వీనర్ పసుపులేటి వెంకట చలమయ్య మాట్లాడుతూ దివ్యాంగులలో రాజకీయ చైతన్యం కల్పించేందుకే తాము స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గడిపూడి భాస్కరరావు, బాకీ రామకృష్ణ, డేగల వేణు, పగడాల నాగేశ్వరరావు, కోంద్రు గురవయ్య, ఇస్లావత్ రామారావు, రమణాచారి, నాగలక్ష్మి ్ర, చందరరావు, ఎడవల్లి





## మోసానికి ప్రతిరూపం కాంగ్రెస్

### మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి

పరకాల అక్టోబర్ 5 (ప్రభాత వార్త)

మోసానికి ప్రతిరూపం కాంగ్రెస్ అని మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి ఒక ప్రకటనలో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి ఎప్పుడు విముక్తి లభిస్తుందోనని ప్రజలు ఎదురు చూస్తున్నారని, కాంగ్రెస్ మళ్లీ గెలిచే పరిస్థితి లేదని తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలతో ప్రజలకు ఇప్పటివరకు ఎంత మొత్తం బాకీ ఉన్నదో, హామీల వైఫల్యంతో మహిళలకు రూ.2500 హామీ కింద ఒక్కొక్కరికి రూ.55 వేలు, వృద్ధులకు పెన్షన్ నెలకు రూ.4 వేల హామీ కింద ఒక్కొక్కరికి రూ.44 వేలు, వికలాంగులకు పెన్షన్ రూ.6 వేల హామీ కింద ఒక్కొక్కరికి రూ.44 వేలు, షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి ్ర కింద ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం, నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు, విద్యార్థినులకు స్కూటీ, విద్యా భరోసా కార్డ్ కింద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5 లక్షలు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడినట్లు బండి సారంగపాణి ఆరోపించారు



## భారతీయ జనతా పార్టీ తరుపున కేసముద్రం మండలం జేడ్పిటిసి అభ్యర్థిత్వానికి వాంకుడోత్ భూమిక దరఖాస్తు.....

కేసముద్రం అక్టోబర్ 5 ప్రభాతవార్త ....

కేసముద్రం మండలం ఎస్టి మహిళ రిజర్వేడ్ జేడ్పిటిసి స్థానానికి భారతీయ జనతా పార్టీ తరుపున అవకాశం ఇవ్వాలని కేసముద్రం మండలం, మర్రి తండా గ్రామపంచాయితీకి చెందిన ఉన్నత విద్యా వంతురాలు వాంకుడోత్ భూమిక నరేష్ ఆదివారం మానుకోట జిల్లా కార్యాలయంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు , మాజీ ఎంపి అజ్మీర సీతారం నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు, కేసముద్రం మండల స్థానిక సంస్థల ఎన్నికల ప్రభారి మేరెడ్డి సురేందర్ లకు దరఖాస్తు చేసుకున్నట్లు భారతీయ జనతా పార్టీ కేసముద్రం మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అదేవిదముగా కేసముద్రం మండల పరిధిలోని వివిధ ఎంపీటీసీ స్థానాలకు దాదపు పదిహేనుమందికి పైగా ఆశావహులు తమకు అవకాశం కల్పించాలని పెద్దఎత్తున కార్యకర్తలతో కలిసి వచ్చి పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారని ఆయన తెలియజేశారు. కేసముద్రం మండలంలోని జేడ్పిటిసి మరియు అత్యధిక ఎంపిటిసి స్థానాలను గెలిచి ఎంపిపి పీఠాన్ని కైవసం చూసుకుంటామనె ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పొదిల నరసింహ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి బోగోజు నాగేశ్వరచారి, గాంతి వెంకట్ రెడ్డి మల్యాల రాములు , వాంకుడోత్ నరేష్ , నూనావాత్ వెంకన్న, మంద యుగెంధర్ , భుక్య బాలాజీ ,భూక్య కోటి , సీతారం పాల్గొన్నారు.



## ఎన్నికల్లో పోటీ చేసేందుకు దివ్యాంగులకు అవకాశం కల్పించండి

### టీడీజేపీసీ కన్వీనర్ పసుపులేటి వెంకట చలమయ్య వెల్లడి

*నేలకొండపల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త:*

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు దివ్యాంగులకు అవకాశం కల్పించాలని టీడీజేపీసీ కన్వీనర్ పసుపులేటి వెంకట చలమయ్య వివిధ రాజకీయ పార్టీల నాయకులను అభ్యర్థించారు. ఈ మేరకు ఆదివారం నేలకొండపల్లి నందు బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, టిడిపి పార్టీల మండల కమిటీ అధ్యక్షులు, ఆయా పార్టీల ముఖ్య నాయకులను ఆయన కలిసి వినతి పత్రం అందజేశారు. నాచేపల్లి గ్రామ సర్పంచ్ పదవికి టీడీజేపీసీ తరఫున అభ్యర్థిగా దివ్యాంగురాలు ధరావత్ సుజాతను ఎన్నికల బరిలో నిలిపే ందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా టీడీజేపీసీ కన్వీనర్ పసుపులేటి వెంకట చలమయ్య మాట్లాడుతూ దివ్యాంగులలో రాజకీయ చైతన్యం కల్పించేందుకే తాము స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గడిపూడి భాస్కరరావు, బాకీ రామకృష్ణ, డేగల వేణు, పగడాల నాగేశ్వరరావు, కోంద్రు గురవయ్య, ఇస్లావత్ రామారావు, రమణాచారి, నాగలక్ష్మి ్మ, చందరరావు, ఎడవల్లి శ్రీను, కారంగుల తిరుప తమ్మ, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

*నేలకొండపల్లి అక్టోబర్ 5 ప్రభాతవార్త:*

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య పిలుపు నిచ్చారు. ఆదివారం నేలకొండపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నేలకొండపల్లి గ్రామ పంచాయతీకి కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచ్ పదవికి పోటీ చేయదలచిన వారి పేర్లను తీసుకున్నారు. అలాగే, నేలకొండపల్లి గ్రామ పంచాయతీ లోని మూడు ఎంపీటీసీ పదవులకు కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేయదలచుకున్న అభ్యర్థుల పేర్లను తీసుకున్నారు. నేలకొండపల్లి బీసీ మహిళ సర్పంచ్ పదవికి ఆరుగురు మహిళలు పోటీ చేస్తామని పేర్లు ఇచ్చారు. అలాగే, నేలకొండపల్లి ఒకటి, రెండు బీసీ ఎంపీటీసీ స్థానాలకు ఆరుగురు పేర్లు ఇచ్చారు. అంతేకాక, మూడవ ఎంపీటీసీ జనరల్ స్థానంకు మూడు పేర్లు, నేలకొండపల్లి మండల జడ్పీటిసి బీసీ స్థానానికి మూడు పేర్లు ఇచ్చారు. ఈ పేర్లను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి పంపనున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయపూడి నవీన్, వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, మైసా శంకర్, లక్కం ఏడుకొండలు, రాజపుత్ర శ్రీనివాససింగ్ ,గుండా బ్రహ్మాం, జెర్రిపోతుల సత్యనారాయణ, జెర్రిపోతుల అంజని, కడియాల నరేష్, గూడవల్లి రాంబ్రహ్మాం, మానుకొండ దుర్గారావు, చెరుకూరి వీరభద్రం, కైలాసపు వెంకటేశ్వర్లు, మోర మల్లయ్య, నేలకొండపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ కనమర్లపూడి రమేష్, శ్రీభీమేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ అయితునబోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




# ఏండ్లు గడుస్తున్నా నిర్మాణం పూర్తి ఎప్పుడు ?

## సుందరగిరిలో తాండవం ఆడుతున్న నిరక్ష్యం

*చిగురుమామిడి, ప్రభాత వార్త :*

చిగురుమామిడిమండలం లోని సుందరగిరి గ్రామం లో గత కొన్నేండ్లు గా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (హెల్త్ సబ్ సెంటర్) నిర్మాణం కొనసాగుతూ ఉన్నది. కాంట్రాక్టర్ నిరక్ష ్యంల్ల గా నిర్మాణం పూర్తి కావడం లేదని తెలుస్తోంది. కనీసం నిరక్ష ్యంల్ల కారణం కూడా అడిగే వారు గ్రామం లో లేకపోవడం బాధాకారం. హెల్త్ సబ్ సెంటర్ స్వంత భవనం లేకపోవడం వెరసి గ్రామాల్లో ఇండ్లను అద్దె తీసుకొని ఆరోగ్య కేంద్రాన్ని నడుపుతున్నామని ఏ ఎన్ ఎం అంటున్నారు. కనీసం ఇప్పటికైనా అధికారులు ఇన్ని ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణం వెంటనే పూర్తి చెయ్యాలని సుందరగిరి గ్రామస్థులు కోరుతున్నారు. ఒకవేళ నిర్మాణం మరింతగా జాప్యం జరిగితే, సకాలంలో నిర్మాణం పూర్తి చేయకపోతే కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు ప్రభాత వార్త ద్వారా గ్రామస్థులు తెలుపుతున్నారు. గ్రామ స్పెషల్ ఆఫీసర్ ప్రత్యేక దృష్టి సారించి హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ జాప్యానికి గల కారణాలు తెలిసికొని మరొక కొత్త కాంట్రాక్టర్ కు అయినా పనులు అప్పగించాలని గ్రామస్థులు కోరుతున్నారు .గ్రామపం చాయతీ నూతన భవన నిర్మాణం కూడా నీలి నీడలు కమ్ముకున్నాయి. సంవత్సరాల నుండి నిర్మాణం స్లాబ్ వరకు మాత్రమే పూర్తి చేశారు. నిర్మాణ ప్రారంభం నుండి ఇప్పటి వరకు ఇద్దరు సర్పంచ్ లు మారారు కానీ భవన నిర్మాణం మాత్రం పూర్తి కాకపోగా గ్రామస్థులను వెక్కిరిస్తున్న దృశ్యం పలువురిని ప్రశ్నిస్తున్నది ఇంకెప్పుడు నిర్మాణం పూర్తి అని.



## డిజిపిని కలిసిన వెలిచాల రాజేందర్ రావు

*కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి,ఇంటలిజెన్స్ అడిషనల్ డీజీ విజయ్ కుమార్ లను హైదరాబాద్ లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు మర్యాద పూర్వకంగా కలిసినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కొత్తగా బాధ్యతలు స్వీకరించిన డిజిపి,ఇంటిలిజెన్స్ అడిషనల్ డీజీలకు,రాజేందర్ రావు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా డిజిపితో పలు అంశాలపై చర్చించినట్లు పేర్కొన్నారు.. పోలీస్ శాఖలో చేపట్టిన విప్లవాత్మక కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తున్నా యని తెలిపారు. రాబోయే రోజుల్లో నూతన డీజీపీ సారథ్యంలో పోలీస్ శాఖ అత్యుత్తమైన సేవలందిస్తూ మరింతగా ప్రజల అభిమానాన్ని చురగొనాలని ఆకాంక్షి ంచారు. శాంతిభద్రతల పరిరక్షణలో అహర్నిశలు కృషి చేస్తున్న పోలీస్ శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు ఆ ప్రకటనలో తెలియజేశారు...






## మండల పరిధిలో మొదలైన అభ్యర్థుల వేట..

*తిరుమలాయపాలెం, అక్టోబర్ 05(ప్రభాత వార్త)*

స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో జడ్పీటీసీ అభ్యర్థిలతో పాటు ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యు లకు రిజర్వేషన్లు ఖరారు చేశారు చెయ్యగా, పోటీలో ఉంచేందుకు కొన్ని పార్టీల నాయకులు అభ్యర్థుల వేట మొదలు పెట్టాగా, అధికార కాంగ్రెస్ పార్టీలో ఉన్న కొందరు యువ నాయకులు మాత్రం పార్టీ కోసం కష్టపడ్డ నాయకులనే జడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులుగా ఎంపిక చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మండలంలోని జెడ్పిటిసి అభ్యర్థిగా నాకే అవకాశం ఇవ్వాలి.!యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుగులోత్ మోహన్. తిరుమలాయపాలెం మండల పరిధిలోని జడ్పీటీసీ రిజర్వేషన్ ఎస్టీ కావడంతో, అభ్యర్థిగా అవకాశం దక్కించుకునేందుకు పాలేరు యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుగులోత్ మోహన్ ముందుకొచ్చారు.మొదట నుండి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కష్ట కాలంలో కార్యకర్తలకు అండగా ఉంటూ, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నానని తెలిపారు. ప్రతి కార్యకర్తలను కలుపుకుపోతూ పార్టీ ఎదుగుదలకు పని చేశానని, పార్టీ అధికారం లేనప్పుడు అనేక అవమానాలు భరిస్తూ... గత బిఆర్ఎస్ పార్టీ బెదిరింపులకు భయపడకుండా పార్టీ కోసం పని చేశానని, అవకాశం ఇస్తే జడ్పిటిసి అభ్యర్థిగా నిలబడి గెలిపించి చూపిస్తానని తెలిపారు. పార్టీ కోసం పనిచేసిన అభ్యర్థులను కాదని పదవుల కోసం పార్టీ మారిన నాయకులకు అవకాశం ఇవ్వద్దని మోహన్ డిమాండ్ చేశారు.

## ఏఐకేఎస్ మహాసభలను జయప్రదం చేయండి

### తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు రమణారెడ్డి, గంగాధర్ పిలుపు

*కూసుమంచి, అక్టోబర్ 5 (ప్రభాతవార్త) :*

తెలంగాణ రైతు సంఘం పాలేరు డివిజన్ మహాసభలు సోమవారం జరగనున్నాయని, ఆ సభలను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు యడవల్లి రమణారెడ్డి, బిక్కసాని గంగాధర్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవనంలో జరిగిన రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ... నేడు మండలకేంద్రంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగే తెలంగాణ రైతు సంఘం పాలేరు డివిజన్ మహాసభలకు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే రైతుల పక్షాన ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు నిర్మించిన చరిత్ర తెలంగాణ రైతు సంఘానికి ఉందని తెలియజేశారు. అలాగే కార్పొరేట్ కోరల్లో చిక్కుకున్న వ్యవసాయ రంగాన్ని రక్షి ంచుకోవాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ.. పాలేరు డివిజన్లో అనేక పోరాటాలు, ఉద్యమాలు, నిర్వహించిన చరిత్ర మన సంఘానికి ఉందని తెలిపారు. అలాగే భవిష్యత్తులో రైతాంగ ఉద్యమాలకు బలోపేతం చేయాలని కోరారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్, అతిథులు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, రైతుసంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, రైతు సంఘం జిల్లా నాయకులు మల్లెల సన్మాతరావు, నాలుగు మండలాల రైతు సంఘం నాయకులు హాజరవుతారని తెలియజేశారు. కావున రాజకీయాలకు రాజకీయాలకతీతంగా రైతు సోదరులు పాల్గొని ఈ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ సేవాదళ్ మండల అధ్యక్షులుగా రామకృష్ణ

*వీణవంక, ప్రభాత వార్త:*

హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రణవ్ బాబు సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ సేవాదళ్ హుజురాబాద్ నియోజకవర్గం కార్యవర్గాలను నియమించినట్లు కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు పత్తి మధుబాబు, హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు నరేడ్ల వినోద్ రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వీణవంక కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల అధ్యక్షులుగా ఆవాల రామకృష్ణ నియమితులయ్యారు. కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దల జితేందర్ ఉత్తర్వుల మేరకు వారి చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు.


# ఎన్నిక లబ్ధికోసమే బీజేపీ బొనాంజా

**సి.పి.ఐ నారాయణ**

**జి.ఎస్.టి.పేరుతో 15 లక్షల కోట్ల దోపిడి**

**డిజిటల్ మాయాజాలం పెరుగుతోంది-**

**ప్రజల్లో ప్రజాస్వామిక భావజాలం బలంగా ఉంది**




ప్రభాతవార్త, ఖమ్మం, అక్టోబర్ 5:
దేశంలో రాబోయే రాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో ప్రజల లబ్ధికోసమే బీజేపీ ఎన్నికల బొనాంజా" ప్రకటనలు ఇస్తోందని సి.పి.ఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ కె. నారాయణ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఖమ్మం సరిగమ ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగిన సి.పి.ఐ రాష్ట్ర సమితి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ!!బీహార్ సహా పలు రాష్ట్రాల్లో వేల కోట్ల రూపాయలను డంప్ చేసి బీజేపీ ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తోంది. జి.ఎస్.టి. పేరుతో 9 ఏళ్లలో 15 లక్షల కోట్ల రూపాయలు ప్రజల జేబుల నుంచి దోచుకుపోయారు," అన్నారు. డిజిటల్ దోపిడి పెరుగుతుందని, ఎ.ఐ మాయాజాలం పేరుతో కొత్త దోపిడి వ్యవస్థ రూపొందుతోందని ఆయన హెచ్చరించారు. నిర్మలా సీతారామన్ పేరిట పందల కోట్ల రూపాయల మోసాలు జరుగుతున్నాయి. కమ్యూనిస్టులు సాంకేతిక దోపిడిపై ప్రజల్లో అవగాహన కల్పించాలి," అని నారాయణ పిలుపునిచ్చారు. ఆర్.ఎస్.ఎస్. దోపిడి వ్యవస్థను బలపరుస్తుంటే, కమ్యూనిస్టులు దానిని నిర్మూలించడానికి పోరాడుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజల్లో ప్రజాస్వామిక భావజాలం బలంగా ఉంది... మార్పు తప్పదు అది కమ్యూనిస్టుల ద్వారానే సాధ్యమవుతుంది," అన్నారు. గెలుపే లక్ష్యంగా కార్యాచరణ: కూనంనేని సాంబశివరావు స్థానిక సంస్థల ఎన్నికలకు సి.పి.ఐ వ్యూహరచరాష్ట్ర సమితి సమావేశంలో సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించామని తెలిపారు. కాంగ్రెస్ హామీలపై ప్రజల్లో చర్చ మొదలైంది, బీఆర్ఎస్ లో అంతర్గత వివాదాలు, కాళేశ్వరం ఇష్యూలు చర్చనీయాంశమయ్యాయి. బీజేపీ బీసీ రిజర్వేషన్ల విషయంలో ద్వంద విధానాన్ని అవలంబిస్తోంది," అని విమర్శించారు. శతసంవత్సరాల సంబరాలను చారిత్రాత్మకంగా నిర్వహించేందుకు వేలాది క్యాడర్ను సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. పల్లా వెంకటరెడ్డికి ఘన సన్మానంసి.పి.ఐ జాతీయ కార్యదర్శిగా ఎన్నికై ఖమ్మం వచ్చిన పల్లా వెంకటరెడ్డి చండీగఢ్లో ఇటీవల జరిగిన జాతీయ మహా సభల్లో సి.పి.ఐ జాతీయ కార్యదర్శిగా ఎన్నికైన పల్లా వెంకటరెడ్డిని ఖమ్మం జిల్లా సమితి ఘనంగా సన్మానించింది. ఈ కార్య క్రమంలో రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, చాడా వెంకటరెడ్డి, అజీజ్ పాషా, నెల్లకంటి సత్యం, జిల్లా కార్యదర్శి దండి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ఫెడ్ అవినీతిపై విచారణ జరిపించాలి

**ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమం ఉధృతం**

**ఆఫ్టైప్ మొక్కల సంక్షోభానికి బాధ్యులెవరు**

**రాష్ట్ర సదస్సులో రైతు నేత జూలకంటి రంగారెడ్డి**



ప్రభాతవార్త/ఖమ్మం
తెలంగాణా ఆయిల్ఫెడ్లో విచ్చలవిడిగా పేట్రేగిపోతున్న అక్రమాలపై తక్షణం ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని రైతుసంఘాల ప్రముఖులు, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి ని డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణా ఆయిల్ఫెడ్ గ్రోయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తుంబూరు ఉమామహేశ్వరరెడ్డి అధ్యక్షతన ఖమ్మంలో జరిగిన స్టేట్లెవెల్ ఆయిల్పాం రైతు సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం ఈ సాగుకోసం అనేక ప్రణాళికలూ, ఆర్థిక చేయూత అందిస్తున్నా ఫెడరేషన్ నియంతృత్వ పోకడలమూలంగా రైతాంగం ఆయిల్పాం పట్ల విముఖత చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బహుళజాతి సంస్థలకు తలొగ్గిన ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని దెబ్బతీస్తున్నదని దుయ్యబట్టారు. తెలంగాణా వ్యాప్తంగా సరఫరా చేయబడిన విదేశీ విత్తనాల్లో జన్యులోపాలుండి, వేలాది రైతులు తమ తోటల్లో దిగుబడులు లేక అల్లాడిపోతున్నా సర్కార్కి చీమైనా కుట్టినట్లు లేదని ఆరోపించారు. ఐదారేళ్లపాటు అష్టకష్టాలు పడి పామాయిల్ తోటలు పెంచుకోగా చివరికి గెలలు రాకపోవడంతో తీవ్ర నష్టానికి గురయ్యారని, సంఘ నాయకులు ఉమామహేశ్వరరెడ్డి, కె పుల్లయ్య, ల నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా దీనిపై స్పష్టమైన సమాచారాన్ని సమాఖ్యకి సమర్పించినా, వందలాది ఎకరాల్లో ఆరేళ్ళు దాటిన తోటల్ని నిలువునా పెకిలించి వేస్తున్నా అధికారులు వినోదం చూస్తున్నారని ఎద్దేవా చేశారు. అదేవిధంగా అశ్వారావుపేట, అప్పారావుపేట ప్రాసెసింగ్ యూనిట్ల సామర్ధ్యాన్ని పెంచకపోవడం వెనుక ఏం జరిగిందో యంత్రాంగం బయటికొచ్చి రైతుకు సంజాయిషీ ఇవ్వాలన్నారు. తెలంగాణా ఆయిల్ఫెడ్ నిర్వాకంపై సమగ్ర నివేదిక ఇప్పటికే సిద్ధమైందని, వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఈ సమస్యలపై జాతీయ స్థాయి చర్చకు పెడతామని రంగారెడ్డి వెల్లడించారు. సంఘ ప్రముఖులు మహేశ్వరరెడ్డి, బొంతు రాంబాబు, కె పుల్లయ్య, కారం శ్రీరాములు మాట్లాడుతూ నపుంసక మొక్కల వల్ల రూ.కోట్లల్లో నష్టం సంభవించిందని, రాష్ట్రంలో మూడు చోట్ల ప్రభుత్వ ప్రాసెసింగ్ యూనిట్లు ఉంటే, ఏకంగా 13 ప్రాంతాలను ప్రైవేటైజేషన్ చేసి పారేశారని ఆందోళన వ్యక్తం చేశారు. తద్వారా ప్రైవేటు పెట్టుబడిదారుల గుత్తాధిపత్యంలో నగటు రైతు నలిగిపోవాల్సిన భయంకర పరిస్థితులు ఎంతో దూరంలో లేవన్నారు. ఆఫ్టైప్ వ్యవహారంమీద తాము ఇదివరలో కేంద్ర మంత్రులను కలిసి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో, శాస్త్రీయ అధ్యయనం జరిగిందని, కానీ ఆ వివరాలను ఫెడరేషన్ గోప్యంగా ఉంచడం అన్యాయమని తక్షణం బయటపెట్టాలన్నారు. వీటితోపాటు అనేక తత్తిమా అవకతవకలపై తాము ఒక నివేదికను సిద్ధంచేశామని, వీటన్నింటిమీదా ఏనాటికైనా సమగ్ర విచారణ జరిగేలా తమ పోరాటం సాగుతుందని, ఇదంతా కేవలం పామాయిల్ రైతు శ్రేయస్సు కోసమే తప్ప, ఇందులో మరో ఆలోచనలు ఉండవని, అందువల్ల రైతాంగమంతా పార్టీలకతీతంగా సమస్యల పరిష్కారానికి కదలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో రైతు ప్రముఖులు రావు జోగిబాబు, చెలికాని వెంకటరావు, చెలికాని సూరిబాబు, దొడ్డ చక్రధరరెడ్డి, వనపర్తి జిల్లా నుంచి బుచ్చన్న, నల్గొండ నుంచి గురవారెడ్డి, సూర్యాపేట నుంచి సంగీతారెడ్డి, చింతనిప్పు చలపతిరావు, ధనమ్మ, పాషా, సత్యనారాయణరెడ్డి, లతో పాటు పెద్దసంఖ్యలో రాష్ట్రవ్యాప్త రైతాంగం హాజరయింది.




# ఆధార్ సేవలకు కొత్త చార్జీలు

**ప్రతి కేంద్రంలో ఛార్జీల వివరాలు స్పష్టంగా ప్రదర్శించాలి**

**వివరించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

కొత్తగూడెం, అక్టోబర్ 5 ప్రభాతవార్త:
భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ఆధార్ సేవలపై సవరించిన కొత్త రుసుములు 2025 అక్టోబర్ 1వ తేదీ నుండి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయని, ప్రజలకు ఈ మార్పులపై పూర్తి అవగాహన కల్పించే విధంగా అన్ని ఆధార్ సేవా కేంద్రాల్లో కొత్త రుసుముల వివరాలను స్పష్టంగా ప్రదర్శించాలనీ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదివారం ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... బయోమెట్రిక్ అప్డేట్ (ఫింగర్ప్రింట్, ఐరిస్, ఫోటో) కోసం రేట్లు ఇలా ఉన్నాయి: 57 ఏళ్ళ పిల్లలకు ఒకసారి అప్డేట్ చేయడం ఫ్రీ, 1517 ఏళ్ళ పిల్లల కోసం ఒకసారి ఫ్రీ అని, మిగతా సందర్భాల్లో రూ.125 వసూలు అవుతుంది. డెమోగ్రాఫిక్ అప్డేట్ అంటే పేరు, లింగం, జన్మతేదీ, చిరునామా, మొబైల్, ఇమెయిల్ వంటి వివరాలను మార్చడం, బయోమెట్రిక్ అప్డేట్ తో పాటు చేస్తే ఫ్రీ, వేరుగా చేస్తే రూ. 75 వసూలు చేయాలనీ, డాక్యుమెంట్ అప్డేట్ అంటే ఐ డీ, చిరునామా డాక్యుమెంట్స్ సమర్పించడం. మై ఆధార్ పోర్టల్ ద్వారా చేస్తే ఫ్రీ అని, ఎన్రోల్మెంట్ సెంటర్ ద్వారా చేస్తే రూ. 75 వసూలు చేయాలనీ చెప్పారు. హోమ్ ఎన్రోల్మెంట్ సర్వీస్ కోసం ఫీజు రూ. 700 ఉంటుందని, ఒకే చిరునామాకు బహుళ మంది తీసుకుంటే మొదటి వ్యక్తికి రూ. 700, మిగతా వ్యక్తులకి రూ. 350 చార్జ్ అవుతుందని, ఆధార్ డౌన్లోడ్ చేసి ముద్రించుకోవడానికి రూ.40 చెల్లించవలసి ఉంటుంది అని అన్నారు. జిల్లా ప్రజలు ఆధార్ సంబంధిత సేవల కోసం కేవలం అధికారిక ఆధార్ సేవా కేంద్రాలు లేదా గుర్తింపు పొందిన సెంటర్లను మాత్రమే వినియోగించాలనీ, ప్రజల్లో ఏ విధమైన అపోహలు లేకుండా సవరించిన రుసుములపై విస్తృత ప్రచారం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## ఘనంగా నృత్య ప్రదర్శన

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 5 ప్రభాతవార్త:



సాంప్రదాయ కళలు అంతరించిపోతున్న ఈ రోజులలో. దుర్గాసాయి నృత్యనికేతన్ ను కొత్తగూడెం లో స్థాపించి కొన్ని వేల మంది చిన్నారులకు శాస్త్రీయ నృత్యమైన కూచిపూడిని బోధిస్తూ, వారిని వివిధ రంగంలో స్థిరపడుటకు మార్గదర్శిగా నిలుస్తూన శ్రీమతి డాక్టర్ మధుర పంతుల సీతాలక్ష్మి గ్ర ప్రసాద్ శిష్యులు శ్రీరాముల శ్రీనిజ మరియు రాగుల మనీషా ఎన్నో సంవత్సరాలు కఠినమైన కూచిపూడి నృత్యాన్ని ఆశాంతం నేర్చుకొని, ప్రేక్షకులు మరియు పుర ప్రముఖుల ముందు నేడు రంగప్రవేశం చేశారు. ., ఈ రోజు నుంచి వారు సొంతంగా కార్యక్రమాలు, ప్రోగ్రామ్స్ చేసుకోవడం కానీ ఇంకా డాన్స్ స్కూల్స్ పెట్టి పిల్లలకి నేర్పించడం కానీ చేసుకొనుటకు అర్హత సాధించారు దాదాపు రెండు గంటలు ప్రేక్షకులకు కనులవిందు చేసారు. ఈ కార్యక్రమం కి ముఖ్యం అతిదులుగా సినీ నటి అరుణ భిక్షు, శ్రీహరి రామ మూర్తి విశాఖపట్నం. కొత్తగూడెం క్లబ్ సెక్రటరీ పూర్ణ చంద్రరావు పాల్గొన్నారు

# పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రుల చేతుల్లోనే...!

## తల్లిదండ్రులే పిల్లలకు మార్గదర్శకులు..
## ఉన్నతంగా తీర్చిదిద్దుదాం
## ..పిల్లల అభిప్రాయాలకు విలువనివ్వడం..

*తల్లిదండ్రుల బాధ్యత. తల్లిదండ్రుల నడవడిక.. పిల్లలపై ప్రభావము. చిన్న వయసులో పిల్లల మెదడు చురుకుగా పనిచేస్తుంది. ఆ దశలో విషయ గ్రహణ శక్తి వారిలో అపారంగా ఉంటుంది. ఎదుటి వ్యక్తులను చూసి అనుకరణతో పాటు ఇ తర అంశాలు వారిని ప్రభావితం చేస్తాయి. చిన్నారులపై పెద్దల ప్రభావము స్పష్టంగా కనిపిస్తుంది. తల్లిదండ్రుల నడవడిక కీలకమని వైద్య నిపుణులు చెబుతున్నారు. పా ఠశాల స్థాయి విద్యార్థులతో తల్లిదండ్రులు ఎలా వ్యవహరించాలనే అంశంపై ప్రత్యేక కథనం..*

***ఏన్కూరు, అక్టోబర్ 05, ప్రభాత వార్త:***

ప్రస్తుత పోటీ ప్రపంచంలో పిల్లలు తీవ్రమైన ఒత్తిడికి ఆందోళనల కి గురై ఆత్మవిశ్వాస లోపానికి గురవుతున్నారు. ఇలాంటి పోటీ.. మరియు ప్రమాదకరమైన ప్రపంచంలో ముసలడానికి పిల్లలలో ఆత్మ విశ్వాసాన్ని పెంచే బాధ్యత తల్లిదండ్రుల మీద ఉంది. చదువు సంధ్యలలో పిల్లలకు సహకరిస్తూనే ఆటపాటలతో కూడా పిల్లల్ని పాల్గొనే లా ప్రోత్సహించాలి. వాటిలోని గెలుపు సాధించేందుకు తగిన ఆత్మవిశ్వాసాన్ని పిల్ల లలో పెంచాలి. తమ మీద తమకి నమ్మకం.. ఆందోళనలని



అధికమించడం వంటివి తెలుసుకుంటే పిల్లలు తమ భవితను చక్కగా తీర్చిదిద్దుకోగలరు. జీవితం పట్ల వారి లో ఉండే భయాలు.. అపనమ్మకాలు వంటివి తొలగిపోవడం ద్వారా లక్ష్యాన్ని చేరుకో ని బంగారు భవిష్యత్తుని రూపుదిద్దుకోగలరు. ఇవన్నీ తల్లిదండ్రుల సహకారం వల్లే సాధ్యపడతాయి. పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రుల చేతుల్లోనే ఉంది. వారే



దశ.. దిశ ని ర్దేశకులు.. అమ్మానాన్నల నడవడికలు.. పిల్లల్లో పాతుకు పోతాయి. చెప్పే మాటలు.. చేసే పనులు.. ఇచ్చే సలహాలు.. వారికి మార్గదర్శకాలు అవుతాయి. బడి సంగతులు తెలుసుకోండి.. బడి నుండి రాగానే పిల్లలకు గ్లాస్ మంచినీరు తాగించాలి. ఉదయం పాఠశాలకు వెళ్లిన వారు నీళ్లు సరిగా తాగారో.. లేదో తెలియదు. శరీరం డిహైడ్రేషన్ కు గురికాకుండా ఉండాలంటే నీరు బాగా తాగాలి. ఇది వారికి అలవాటుగా చేయాలి. ఆరోజు బడిలో ఎలా గడిపారో తెలుసుకోవాలి. అక్కడ జరిగిన ఏ విషయాన్ని వా రు దాచకుండా చెప్పడం ఇప్పటినుంచే అలవాటు చేయాలి. చిన్న బుచ్చ కండి.. పిల్లలు చదువుల్లో.. ఆటల్లో రాణించకపోతే చిన్న బుచ్చకూడదు. బాగా చదవాలని ప్రోత్సహించాలి. పిల్లలపై ఉపాధ్యాయుడు ఏదైనా చెపితే.. ఆవేశంతో వారి ముందే నిందిస్తే ఇబ్బంది పడతారు. అలా చేస్తే పిల్లల మానసిక ధైర్యం కోల్పోతారు. ఉపాధ్యా యులకు పిల్లలపై చులకన భావం ఏర్పడుతుంది. అదే భావనతో తరచూ తక్కువ చే సి చూస్తే ప్రమాదం ఉంది. పిల్లలు చేసే పొరపాట్లను గుర్తించి.. దానివల్ల మనకు కలిగే అవసరాలను తెలియజేయాలి. సరిదిద్దుకునేందుకు అవకాశం ఇవ్వాలి.

పిల్లలు మాట్లాడాలి.. పెద్దలు వినాలి. నేటి సమాజంలో తల్లిదండ్రులు ఇద్దరు ఉద్యోగాలు చేసేవారి ఉన్నారు. పని ఒత్తిడిలో వారు పిల్లలతో తగిన సమయాన్ని కేటాయించలేక పోతున్నారు. ఇది ఎంతో ఆందోళ న కలిగించే విషయం. తమ తల్లిదండ్రులు పట్టించుకోవడం లేదనే భావన వారికి కలు గుతుంది. వారిలో సహజంగా ఉండే చురుకు దనం తగ్గుతుంది. తోటి పిల్లలతో కలవ కుండా ఉంటారు. మానసికోల్లాసాన్ని కోలుపోతారు. తల్లిదండ్రుల్లో ఒకరైనా రోజు వా రితో పది నిమిషాలు తప్పనిసరిగా మాట్లాడాలి. ఆ సమయంలోనూ పిల్లలకే ఎక్కువ మాట్లాడే అవకాశం ఇవ్వాలి. అప్పుడే వారి మనసులోని విషయాన్ని తెలుసుకోవ చ్చు.

ఈ అలవాటు పిల్లల్లో పునశ్చరణ సామర్థ్యాన్ని పెంపొందిస్తుంది. మీ పిల్లల మ న్నచి ప్రవర్తన పట్ల మీ సంతృప్తిని వారికి తెలియజేయండి. మీ పిల్లలు యొక్క సామ ర్థ్యాలని.. ప్రతి పని మెచ్చుకునే కంటే వారు ఆ ప్రతిభని సామర్థ్యాన్ని సంపాదించు కునేందుకు పడిన కష్టాన్ని గుర్తించి పొగడండి. నీవు చదువుకొని మంచి మార్కులు సంపాదించుకోవడానికి చేసే ప్రయత్నం వల్ల నేను చాలా గర్వంగా ఫీల్ అవుతున్నా ను అని చెప్పండి. పిల్లల ప్రయత్నాలని ప్రోత్సహించడం ద్వారా ఆత్మవిశ్వాసాన్ని వా రిలో కలగజేయండి. దుస్తులు పాడవడం మంచిదే.. పిల్లల్లో సహజంగానే ఆటలు ఆడే గుణం ఎక్కువగా ఉంటుంది. ఈ క్రమంలో వారు వేసుకునే దుస్తులు పాడవడం.. మరకలు అంటడం జరుగుతుంది. అలాంటి అప్పు డు పాఠశాల నుండి రాగానే దుస్తులకు అంటిన మరకలని చూసి అరవడం.. కేకలు వేయడం చేయరాదు.

అలా ప్రవర్తిస్తే వారి మనసుల్లో ఆటలాడుకోవడం తప్పేమో.. అనే భావన కలుగుతుంది. ఇది చాలా ప్రమాదకరం. ఆటలతో పిల్లలు మానసిక ఉ ల్లాసాన్ని పొందుతారు. ఫలితంగా చదువుపై ఏకాగ్రత పెరిగేందుకు ఇది దోహదం చే స్తుంది. సాధన చేసేలా ప్రోత్సహించాలి.. పాఠశాలకు వెళ్లే సమయంలో అంతకు ముందు పిల్లలు కొంత సాధన చేసేలా చె య్యాలి. అద్దం ముందు నిలబడిన తర్వాత టై పెట్టుకొని.. నేను గొప్ప వ్యక్తిని అవు తాను అనే భావనతో నిత్యం సాధన చేయించాలి. అలా చేయడం ద్వారా గొప్ప ప నులు చేసే ఆసక్తి వారిలో పెంపొందించిన వారవుతారు. పిల్లల అభిప్రాయాలు తెలుసుకోవాలి.. ఏదైనా నిర్ణయం తీసుకునే సమయంలో పిల్లలు అభిప్రాయాలు తెలుసుకోవాలి. వా రు చెప్పే విషయాన్ని పూర్తిగా విన్న తర్వాత సరియైనది అయితే అమలు చేయాలి. అలా చేయని పక్షంలో.. కారణం ఏది చెప్పకుండా సొంత నిర్ణయాలు తీసుకోరాదు. పి ల్లలు అభిప్రాయాలు తీసుకుంటే ఏదైనా సమస్య పరిష్కరించాల్సి న వచ్చినప్పుడు



వారిలో ఆలోచన శక్తి పెంపొందించిన వారవుతారు. చింతను తగ్గించండి. మీ పిల్లలు చెప్పే సమస్యలు వినండి. వారు చెప్పే సమస్యలన్నీ చిన్న సమస్యలుగా కొట్టి పారే యకండి. తల్లిదండ్రులు తమ సమస్యలు వింటున్నారు అనే భావన వారికి కలగజే యండి. మీకు వారి సమస్యలన్నీ చెప్పుకునే స్వేచ్ఛ వైపు ప్రోత్సహించండి.

# పేరుకే కిరాణం.. అమ్మేది మద్యం..!

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

తాగేందుకు బుక్కెడు నీరులేని పల్లెలు ఉన్నాయి.... కానీ, మందు దొరకని పల్లెలు మాత్రం కనిపించడంలేదు..... పల్లెల్లో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతోంది. దీంతో పల్లెలు, మారుమూల గ్రామాలు మత్తులో జోగుతున్నాయి..... గ్రామాలు, తండాల్లో పుట్టగొడుగుల్లా బెల్ట్ దుకాణాలు వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అనేకమంది బెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. అప్పులుచేసి తాగడంతో కుటుంబాలు వీధి పాల వుతున్నాయి. జిల్లాకేంద్రంతో పాటు మండలకేంద్రంతో సహా గ్రామాల్లో బహిరంగంగానే బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. అనుమతి పొందిన వైన్‌షాపుల నుంచే వందలసంఖ్యలో మద్యం బాటిల్లు బెల్టు దుకాణాలకు తరలిస్తున్నట్లు నిఘావర్గాలు పేర్కొంటున్నాయి. సంబంధిత ఎక్సైజ్‌శాఖ అనుసంధానంలో, బెల్టు దుకాణాల నిర్వహణకు ప్రోత్సాహం ఉందని విమర్శలు వెలువెత్తుతున్నాయి. గ్రామాలు, తండాల్లో బెల్ట్‌షాపులు కొనసాగుతూ ప్రజలు మత్తులో చిత్తవుతున్నా.. నిరోధించాల్సి న సంబంధిత శాఖఅధికారులు చోద్యం చూస్తున్నారు. ఓవైపు గుడుంబా మానేసిన వారికి ప్రభుత్వం స్వయంఉపాధి మార్గాలతో జీవన ఉపాధి కల్పిస్తుంటే మరోవైపు బెల్ట్‌షాపులు పల్లెప్రజలను మత్తులో ముంచెత్తుతున్నాయి. కానీ ఆబ్కారీశాఖ అధికారులు మాత్రం కన్నెత్తి కూడా చూడటంలేదనే ఆరోపణలు ఉన్నాయి.

**- వైన్ షాపులకు అనుబంధంగా...:**

మద్యం విక్రయాలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుండటంతో వైన్‌షాపుల నిర్వాహకులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఒక్కో వైన్‌షాపు పరిధిలో కనీసం 30చొప్పున బెల్టు షాపులు అనుబంధంగా పని చేస్తున్నాయని సమాచారం. తమ టార్గెట్లు చేరుకునేందుకు బెల్టు షాపులను ఏర్పాటు చేయిస్తూ, అక్రమంగా మద్యం అమ్మకాలు సాగించేలా వైన్షాపుల నిర్వాహకులే ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వైన్ షాపుల నుంచి ఎమ్మార్పీ ధరలకు కొనుగోలు చేస్తున్న బెల్టు షాపుల నిర్వాహకులు.. ఒక్కో క్వార్టర్ బాటిల్‌పై రూ.20 అదనంగా వసూలు చేస్తూ అమ్మకాలు సాగిస్తున్నారని, పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా ఎక్కడ చూసినా బెల్టు షాపులు దర్శన మిస్తున్నాయి. బెల్టు షాపుల్లో సిట్టింగ్ ఏర్పాట్లు చేస్తున్నా.. పట్టించుకునేవారు లేరు. ఆహార పదార్థాలు తయారు చేస్తూ మందుబాబులకు అందజే స్తున్నారు. బెల్టుషాపుల మధ్య పోటీ పెరగడంతో కస్టమర్లను ఆకర్షించేందుకు ఇళ్లలోనే ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. బార్ అండ్ రెస్టారెంట్ల మాదిరిగా బెల్టు షాపుల్లో చికెన్, మటన్, గుడ్లు, ఆమ్లెట్, తదితర ఆహార పదార్థాలను వండి అందజేస్తున్నారు.

**-పేరుకే కిరాణా దుకాణం.. లోపల మద్యంవ్యాపారం...:**

అనేకమంది పేరుకే కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారని సమాచారం. సొంత ఇళ్లలో పెద్ద ఫ్రిజ్‌లో పెట్టుకొని మరీ విక్రయిస్తున్నారని, వైన్‌షాప్‌ల యజమానులు ఆటోల ద్వారా మద్యాన్ని ఊరూరా సరఫరా చేస్తున్నారు. తమకు కేటాయించిన గ్రామాలకు నిత్యం ఆటోలు అలాగే బైకుల ద్వారా పేరు మోసిన బ్రాండ్లను పంపించి సొమ్ము చేసుకుంటున్నారని, అన్ని మండలకేంద్రాలతో పాటు గ్రామాల్లో కొనసాగుతున్న బెల్టుషాపుల యజమానుల దగ్గర నుంచి ఎక్సైజ్ అధికారులు, డబ్బుల వసూలుకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నిబంధనల ప్రకారం ఎక్కడ కూడా బెల్టుషాపును నిర్వహించకూడదు. అయితే ఎక్సైజ్ అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నా, కిందిస్థాయి సిబ్బంది మాత్రం నెలనెలా మామూ ళ్లు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఎక్సైజ్ అధికారులు కాకుండా గతంలో జిల్లాలో పోలీస్‌శాఖ ప్రతీగ్రామంలో ఎన్నిబెల్టు షాపులు ఉన్నాయో గుర్తించిందని, అయితే మండలాల్లో అధికారులు కూడా నెలవారీగా మామూళ్ళు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు బహిరంగంగానే వ్యక్తం అవుతున్నాయి. స్వాతంత్ర్య, గణతంత్ర, గాంధీ జయంతి తదితర సెలవు రోజుల్లో ముందురోజే బెల్ట్ షాపుల నిర్వాహకులు ఆటోలలో లక్షల విలువ చేసే మద్యం స్టాక్ తీసుకునివచ్చి సెలవు దినాల్లో ఎలాంటి భక్తి, భయం లేకుండా మద్యం విక్రయాలను సాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇదంతా సాగుతున్నా సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపట్ల మండల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. విచ్చలవిడిగా బెల్టుషాపుల్లో మద్యం విక్రయాలు కొనసాగుతున్నా అబ్కారీశాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవ హరిస్తున్నారు. అడ్డూ అదుపు లేకుండా అక్రమంగా మద్యం విక్రయాలు జరుగు తున్నా పట్టించు కోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.